Postel No. MBN/08/2016-2018





పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల రోగాలకు సమూలంగా వైద్యం చేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాశ్రమాలయము
నారాయణపేట రోడ్డు,ఊట్కూర్‌మండలం మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తా తరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :23 సంచిక :104 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు శుక్రవారం 01 ఆగస్టు 2025 పేజీలు :12 వెల రూ5 /-


## సుంకాలు గమనిస్తున్నాం.. : భారత్....



**ఇంటర్నెట్ డెస్క్, జులై 31:** అమెరికా సుంకాలపై భారత్ స్పందించింది. అమెరికా విధించిన సుంకాల ప్రభావం ఏ మేరకు ఉంటుందనేదానిపై అధ్యయనం చేస్తున్నట్లు తెలిపింది. ఈ వ్యవహారంలో జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. రైతులు, వ్యాపారవేత్తలతోపాటు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్రం చెప్పుకొచ్చింది.కొద్దిసేపటికే పాకిస్థాన్‌తో..భారత్‌పై సుంకాలు విధించిన కాసేపటికే డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్‌కు శత్రుదేశామైన పాకిస్థాన్‌తో వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ట్రంప్ ప్రకటించారు. పాక్‌లో భారీ చమురు నిల్వల అభివృద్ధికి ఒప్పందం కుదిరినట్టు ప్రకటనలో చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో పాకిస్థాన్ నుంచి కూడా భారత దేశం చమురును కొనుకునే అవకాశం ఉంటుందని ట్రంప్ అభిప్రాయం వ్యక్తం చేశారు. భారత్‌పై మరోసారి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వక్రబుద్ధి ప్రదర్శించారు. భారత్‌పై 25 శాతం సుంకాలు విధిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసిన ట్రంప్ భారత్‌పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. రష్యా నుంచి భారత్ భారీగా ఆయుధాలు కొనుగోలు చేసిందని ఆరోపించారు. ఇరాన్ చమురు ఉత్పత్తులను భారత కంపెనీలు మార్కెటింగ్ చేస్తున్నాయని తెలిపారు. రష్యాతో భారత్ ఏ వ్యాపారం చేసుకున్నా తమకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌పై దాడులు ఆపాలని రష్యాకు అన్ని దేశాలు చెబుతుంటే.. యుద్ధ సమయంలో కూడా భారత్, చైనా మాత్రం రష్యా నుంచి చమురు కొంటున్నాయని విమర్శించారు. భారత్‌పై ప్రకటించిన 25 శాతం సుంకాలు రేపటి(ఆగస్టు 1) నుంచి అమల్లోకి రానున్నాయి అని ట్రూత్ సోషల్ వేదికగా డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

## మంచి విద్యనందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి



**నల్గొండ:**నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో 40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, అందువల్ల విద్యార్థులు బాగా చదువుకోవాలని అన్నారు. ప్రస్తుతం మహిళా ప్రాంగణంలో నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాలలో రెండు రోజుల్లో తాగునీటి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ,నెల రోజుల్లో ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో బాత్రూంలు, ఇతర సౌకర్యాలన్నీ కల్పిస్తామని తెలిపారు. కేరళలో 99.9% అక్షరాస్యత ఉండగా, మన రాష్ట్రంలో 60 శాతం ఉందని , విద్య, నైపుణ్యాలు పెంపొందింపజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీతో పాటు, అన్ని రకాల విద్యా సదుపాయాలు కల్పిస్తున్నదని అన్నారు. నర్సింగ్ విద్యార్థులు చదువు పైన దృష్టి సారించాలని, సెల్ ఫోన్ జోలికి వెళ్ళవద్దని, ప్రజలకు మంచి సేవలు అందించాలని, సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ నెల 4 న ప్రభుత్వ వైద్య కళాశాల పక్కనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కళాశాల పనులకు భూమి పూజ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని, ముఖ్యంగా 20 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మించనున్నదని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో 100 కోట్ల రూపాయలతో భవనాలు నిర్మించామని, ఫ్యాకల్టీ, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎల్ఎల్ఎం, ఎం ఫార్మసీ, కోర్సులు,భవనాలు మంజూరు చేశారని ,2026–27 సంవత్సరంలో అడ్మిషన్లు సైతం ప్రారంభం కానున్నాయని, లా, ఫార్మసీకి మంచి డిమాండ్ ఉందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో విద్యాభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదని అంతేకాక గత ప్రభుత్వం తొమ్మిది వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు పెట్టినప్పటికీ గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెల 6000 కోట్ల వడ్డీ చెల్లిస్తున్నప్పటికీ మంచి విద్యను అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టికి కేంద్రీకరించినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నర్సింగ్ కోర్స్ చాలా ఉత్తమమైనదని, వైద్యరంగంలో నర్సింగ్ అనేది మొదటి అదుగు అని అన్నారు. రోగులు ముందుగా స్టాఫ్ నర్స్ ని సంప్రదిస్తారని, డాక్టర్ కన్నా స్టాఫ్ నర్స్ ముఖ్యమని, రోగి ప్రాణాలు కాపాడటంలో స్టాఫ్ నర్స్ పాత్ర ఎంతో ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో మెడికల్ టూరిజం లో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, అందువల్ల నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకోవాలని ,ప్రస్తుతం నిర్మించనున్న నర్సింగ్ కళాశాల భవనంలో స్టాఫ్ క్వార్టర్స్ ను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి తదితరులు ఉన్నారు.

## కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ రెడీ....



**హైదరాబాద్, జూలై 31:**ళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ప్రాజెక్టులో భారీ అక్రమాలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఈ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంపై లోతుగా విచారణ చేపట్టింది. ఈ విచారణలో భాగంగా మొత్తం 115 మందిని విచారించి వారి వాంగ్మూలాలను నమోదు చేసింది. తుది నివేదికను సీల్డ్ కవర్‌లో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై తన నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తెలంగాణ ప్రభుత్వానికి సమర్పించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్ అయిన జస్టిస్ ఘోష్ ఈ నివేదికను జల వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందించారు. 2023లో మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు తలెత్తిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కాంట్రాక్టుల కోసం ఈ ప్రాజెక్టును కట్టిందని.. నాణ్యతను గాలికొదిలేసి అడ్డగోలుగా ప్రాజెక్టులను నిర్మించారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపించింది. ఆ తర్వాత విజిలెన్స్, నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (%చీణూా%)ల ప్రాథమిక నివేదికల్లోనూ కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌లో లోపాలు ఉన్నట్లు గుర్తించారు.ఈ నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, అవకతకవకలపై న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన తర్వాత 2024 మార్చిలో జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఈ కమిషన్ ఏర్పాటైంది. కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను క్షుణ్ణంగా పరిశీలించింది. 115 మందిని విచారించి సాక్ష్యాలను నమోదు చేసింది. విజిలెన్స్, %చీణూా% నివేదికలను కూడా విశ్లేషించింది. ఈ వ్యవహారంలో అప్పటి నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, ముఖ్యమంత్రి కేసీఆర్ సహా.. నీటి పారుదలశాఖలో కీలకంగా వ్యవహరించిన పలువురు ఉన్నతాధికారులను విచారించి నివేదక తయారు చేశారు.మొదట జూన్ నెలాఖరులోగా నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ, కమిషన్ కార్యకలాపాలు మేలో ప్రారంభమయ్యాయి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పరిశీలన, 115 మంది సాక్షుల విచారణ, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, %చీణూా% నివేదికల పరిశీలన వంటి వివిధ కారణాల వల్ల గడువును పొడిగిస్తూ వచ్చిన ప్రభుత్వం ఇవాళ నివేదికను స్వీకరించింది. దీనిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు అందించనున్నారు.నివేదిక సమర్పణతో, ప్రభుత్వం దాని సిఫార్సులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. నివేదికలో నిర్మాణ లోపాలు, బాధ్యులపై సిఫార్సులు ,సాంకేతిక సమస్యల పరిష్కార మార్గాలు ఉండవచ్చని భావిస్తున్నారు . కాళేశ్వరం అంశం తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారింది. ఈ విషయంలో మాజీ సీఎం కేసీఆర్ మీద నేరుగా ఆరోపణలను కాంగ్రెస్ నేతలు చేస్తున్నారు. కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని మొత్తాన్ని కక్కిస్తామని.. ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ కూడా ప్రకటించారు. ఇప్పుడు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. మొదట కేబినెట్లో ఆమోదించి.. ఆ తర్వాత .. కేసులు నమోదు చేయడం , దర్యాప్తు సంస్థల ద్వారా విచారణ ప్రారంభించే అవకాశాలుఉన్నాయని అంచనా వేస్తున్నాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణతో అందులో ఏ విషయాలు ఉంటాయన్న దానిపై రాజకీయవర్గాల్లో ఊహాగానాలు ప్రారంభమయ్యాయి. రాజకీయంగా సున్నితమైనది కావడంతో.. అంతటా ఆసక్తి వ్యక్తమవుతోంది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చేపట్టే చర్యలు, బాధ్యులపై ఎలాంటి చర్యలు ఉంటాయనే విషయంపై ప్రస్తుతం తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

## మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి

### పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై పిటిషన్:సుప్రీంకోర్టు తీర్పు



**న్యూఢిల్లీ:**తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్పై సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. దీనిపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సీజే బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. తెలంగాణలో 10 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ తరపున గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్ని బీఆర్ఎస్ కోరింది. తరువాత, ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై ఈ ఏడాది జనవరిలో సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు అయిన విషయం తెలిసిందే. సదరు పిటిషన్లపై విచారణ జరిపి ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది సర్వోన్నత న్యాయస్థానం. తాజాగా గురువారం నాడు తీర్పు ఇచ్చింది. ధర్మాసనంలో సీజేఐతోపాటు జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ వున్నారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద, జి జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్, బీజేపీ శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేసారు. ఈ ఏడాది జనవరి 15న పిటిషన్లు దాఖలు కాగా, సుప్రీంకోర్టులో తొమ్మిది సార్లు విచారణకు వచ్చాయి.కేసుపై ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లను పెండింగ్లో ఉంచడం సరికాదని పేర్కొంది. విచారణను పొడిగించడానికి ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తే, స్పీకర్ ప్రతికూల నిర్ణయం తీసుకోవచ్చరు. అలాగే, పార్టీ ఫిరాయింపులపై పార్లమెంట్లో చట్టం చేయాలని అభిప్రాయపడింది. తాము స్వయంగా వేటు వెయ్యలేమన్న సుప్రీంకోర్టు.. దీనిపై మూడు నెలల్లో స్పీకరే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది..

## రామచంద్రరావు తన మార్క్ చూపిస్తారా?



**హైదరాబాద్, జూలై 31:**తెలంగాణ బీజేపీలో సంప్రదాయంగా కొనసాగుతున్న పాత నేతల పెత్తనం పోగొట్టి ప్రక్షాళన చేయడం సాధ్యమేనా..? ఇప్పటికైనా పార్టీలో చేరుతున్న ముఖ్య నేతలతో కొత్త కమిటీలు వేస్తారా..? లేక ప్రస్తుతమున్న కమిటీలనే కొనసాగిస్తారా..? కనీసం కమిటీల్లోనైనా కొత్త నేతలకు అవకాశం ఇస్తారా..? లేక కొత్త నేతలు పనికి రారని పాత వారితోనే బండి నడిపిస్తారా? అసలు టీ బీజేపీలో నూతన అధ్యక్షుడు రామచంద్రరావు మార్క్ ఎలా ఉండబోతుంది..? తెలంగాణ బీజేపీ ప్రక్షాళన దిశగా అడుగులు. తెలంగాణ బీజేపీలో ప్రక్షాళన దిశగా అడుగులు పడుతున్నాయంటున్నారు. ప్రస్తుతమున్న కార్యవర్గంలో కీలక మార్పులు చోటు చేసుకోబోతున్నాయన్న టాక్ వినిపిస్తోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచంద్రరావు పగ్గాలు చేపట్టిన నేపథ్యంలో అతి త్వరలో నూతన కార్యవర్గం ఏర్పాటు కాబోతుందన్న ప్రచారం ఊపందుకుంటోంది. అందుకు రాష్ట్ర బీజేపీ పెద్దలు పెద్దఎత్తున కసరత్తు చేస్తున్నారంట. ఆ క్రమంలో కొత్త కార్యవర్గం కూర్పు ఎలా ఉండబోతుందా అన ఆ పార్టీ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. స్టేట్ చీఫ్‌ని ప్రసన్నం చేసుకునే పనిలో ఆశావహులు. కొత్త కమిటీల ఏర్పాటు అంశం తెరపైకి రావడంతో ఆశావహులు స్టేట్ చీఫ్ ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. జిల్లా, రాష్ట్ర కమిటీలో స్థానం కోసం ఆశావహులు క్రమంగా పెరుగుతుండటంతో తమకు అవకాశం వస్తుందో..? లేదోననే ఉత్కంఠ నేతల్లో మొదలైంది. కనీసం కమిటీల్లో అయినా కొత్త నేతలకు అవకాశం కల్పిస్తారా..? లేక మొండిచేయి చూపుతారా..? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆ పార్టీకి విధేయుడిగా ఉన్న రామచంద్రరావుకు అధిష్టాన పెద్దలు పట్టం కట్టారు. మరి నూతనంగా ఏర్పాటు కాబోతున్న కమిటీల్లో ఎవరికి అవకాశం కల్పిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.. కమిటీల్లో తమ మార్క్ చూపించుకున్న కిషన్, సంజయ్. అధ్యక్షుడిగా బండి సంజయ్ తప్పించిన అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పార్టీ పగ్గాలు అప్పగించారు. కిషన్ రెడ్డి వచ్చాక కమిటీలో పలు మార్పులు జరిగాయి. బండి సంజయ్ ముద్రపడిన పలువురిని తప్పించి కిషన్ రెడ్డి తన టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నారనే ప్రచారం జోరుగా జరిగింది. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కమిటీల్లో తమ మార్క్ చూపించారని గతంలో చెప్పుకున్నారు. మరి ఈ కొత్త కార్యవర్గం అంశంలో రామచంద్రరావు తన మార్క్ చూపిస్తారా? లేదా..? అనేది సస్పెన్స్ గా మారింది. అయితే స్టేట్ చీఫ్‌గా పార్టీలోని పాత నేతకు అవకాశం ఇవ్వడంతో ఇప్పటికే రచ్చ పీక్ స్టేజీకి చేరుకుంది.

## సంపాదకీయం

# అరకోటి మంది ఓటర్లెక్కడ?

బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా నవీకరణ సుప్రీంకోర్టులో విచారణ దశలోనే వున్నా, పార్లమెంటులో అలజడి రేగుతున్నాఆ ప్రక్రియ తన దోవన తాను ముందుకెళు తున్నది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ గురువారం ఆ వ్యవహారం గురించి వెల్లడించిన వివరాల ప్రకారం, లక్షమందికి పైగా ఓటర్ల ఆచూకీ లేదు. 21.6 లక్షల మంది మరణించారు. మరో 31.5 లక్షల మంది శాశ్వతంగా వేరే చోటుకు వలసపోయారు. పోలింగ్ కేంద్రం స్థాయి అధికారులు (బీఎల్ఓలు) అడుగుతున్నా, మరో ఏడు లక్షల మంది ఇంతవరకూ తమ పత్రాలు దాఖలు చేయలేదు. తాము ఫలానా చోట ఉంటు న్నామని రుజువులు చూపక పోయినా, బతికే ఉన్నామని చెప్పకపోయినా లేదా తగిన పత్రాలుఅందజేయక పోయినా ఈ 61 లక్షల మంది ఓటర్లు జాబితా నుంచి శాశ్వతంగా కనుమరుగవుతారు. రాష్ట్ర ఓటర్లలో వీరు 7.7 శాతం. శు క్రవారం సాయంత్రంతో వీరందరికీ గడువు ముగిసిపోయింది. సవరించిన ఓటర్ల జాబితా ఆగస్టు 1న విడుదలవుతుంది. అయితే సెప్టెంబర్ 1లోగా ఎవరైనా జాబితాలో తమ పేరు లేదని ఫిర్యాదు చేస్తే పరిశీలించి, తగిన పత్రాలున్న పక్షంలో వారిని చేర్చి తుది జాబితా విడుదల చేస్తారు. నకిలీ లేదా విదేశీయులుగా గుర్తించిన వారిని తొలగించటం కోసం ప్రారంభించిన ఈ ప్రక్రియ దేశ చరిత్రలోనే మొట్టమొదటిది. 'పరిశుద్ధమైన' ఓటర్ల జాబితా రూప కల్పనే తమ లక్ష్యమని జ్ఞానేశ్ చెబుతున్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ స్వచ్ఛతా కార్యక్రమాన్ని స్వాగతించాల్సిందే. ఎందుకంటే ప్రజాస్వామ్య వ్యవస్థ సక్రమంగా నడవాలంటే మెజారిటీ ఆమోదం పొందిన ప్రభుత్వాలు ఏర్పడాలి. ప్రజల ఆదరణ ఉన్నవారే పాలకులు కావాలి. నకిలీ ఓటర్లు లేదా ఈ దేశ పౌరులు కానివారు ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే స్థితి ఉంటే ఆ ఎన్నికలే ప్రహసన ప్రాయమవుతాయి. ఎన్నికలు సజావుగా పూర్తవుతున్నాయన్న భావన వల్లే ఫలితాలు వెలువడ్డాక అధికార మార్పిడి శాంతియుతంగా పూర్తవుతోంది. గత దశాబ్దాలతో పోలిస్తే ఎన్నికల హింస గణనీయంగా తగ్గింది. ఇలాంటి కారణాల వల్లే విదేశాల ఎన్నికలకు మన ఈసీ అధికారులు పరిశీలకులుగా వెళ్తున్నారు. వారు సూచిస్తున్న మార్పులకు ఎంతో విలువ ఉంటున్నది. కానీ గత ఏడాది, రెండేళ్లుగా ఈసీ వ్యవహార శైలిపై విమర్శలూ, ఆరోపణలూ వెల్లువెత్తు తున్నాయి. వాటిపై అసలే స్పందించకపోవటం లేదా మరిన్ని సందేహాలు కలిగే రీతిలో జవాబీ యటం రాజకీయ పక్షాలకు ఆశ్చర్యం కలిగిస్తోంది. బిహార్ ఎన్నికల జాబితా సంగతే తీసుకుంటే సుప్రీంకోర్టు సూచించిన ఆధార్, రేషన్ కార్డు వగైరాలు పరిశీలనకు పనికి రావని అది ఎందుకు తిరస్కరించిందో అంతుపట్టదు. ఆధార్‌ను ప్రారంభించినప్పుడు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ కార్డే ఇకపై సర్వస్వమని, దాని ఆధారంగానే పథకాల వర్తింపు అయినా, పౌరుల గుర్తింపయినాఉంటుందన్నారు. కానీ జరుగుతున్నది అందుకు విరుద్ధం. మరి విశ్వసనీయత లేని ఆధార్‌ను అన్నిటికీ అనుసంధానం చేయటం ఎందుకు? ఇప్పటికీ ఆ కార్డు సంపాదించటానికి సాధారణ పౌరులు తలకిందులవుతున్నారు. పుట్టిన చోటే నవజాత శిశువులకు ఆధార్ అందేలా తాజాగా కేంద్రం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అటువంటి కార్డు ఓటరు గుర్తింపునకు పనికిరాదని ఈసీ ఎలా చెబుతుందో అర్థంకాని విషయం. పౌరుల్ని గుర్తించటమనే ప్రక్రియ అన్యులకు అసాధ్యమని, కేవలం తామే సమర్థులమని ఆ సంస్థ చెప్పదల్చుకుంటే దాన్నెవరూ అంగీకరించరు. ఎన్నికల విశ్వసనీయతపై సందేహాలు తలెత్తటంపై ఆంధ్రప్రదేశ్ మొదలుకొని మహారాష్ట్ర, హరియాణాల వరకూ ఎన్ని ఉదాహరణలైనా చూపొచ్చు. ఏపీ సంగతే తీసుకుంటే... అక్కడ ఓటింగ్‌కు గడువు ముగిసి కేవలం ప్రాంగణంలో ఉన్న వారితో పోలింగ్ పూర్తి చేయటానికి అర్ధరాత్రి వరకూ సమయం పట్టింది. అలా వేచివున్నవారి సంఖ్య ఏకంగా 51 లక్షలు! ఇది నమ్మేలా ఉందా? ఇక పోలింగ్ శాతంపై మొదటి, చివరి ఈసీ ప్రకటనల్లోని అంకెల మధ్య 12.5 శాతం తేడావచ్చింది. ఇది గతంలో ఎప్పుడూ ఒక శాతం మించిలేదు. ఇందువల్ల సగటున ఒక్కో అసెంబ్లీ స్థానంలో అదనంగా 28,000 ఓట్లు, లోక్‌సభ స్థానంలో 1.96 లక్షల ఓట్లు అమాంతం పెరిగి పోయాయి. తటస్థ సంస్థల లెక్కల ప్రకారం ఇది 87 అసెంబ్లీ స్థానాల గెలుపోటముల్ని తారుమారు చేసింది! వేరే రాష్ట్రాల్లోనూ ఇలాంటి ధోరణే కనబడిందని అక్కడి విపక్షాలు భగ్గుమంటున్నాయి. ఈ సందేహాలకు సక్రమమైన జవాబు చెబితే బిహార్‌లో చేపట్టిన 'సర్'పై పెద్దగా అభ్యంతరాలు వచ్చేవి కాదేమో! కానీ ఆ సంస్థ తనకు తోచినప్పుడు మాట్లాడటం తప్ప జవాబుదారీతనాన్నీ, బాధ్యతాయుత వర్తననూ కనబరచటం లేదు. సందేహాలు పటాపంచలు చేద్దామన్న పట్టుదలను ప్రదర్శించటం లేదు. ఈసీ న్యాయబద్ధంగానే వ్యవహరిస్తున్నాననుకోవచ్చు. కానీ అలా అందరూ అనుకునేలా తన వ్యవహార శైలి వుండాలి. ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థకైనా ఇది తప్పనిసరి. అందునా ప్రభుత్వాల తలరాతలను మార్చే కీలకమైన వ్యవస్థగా ఉన్న ఈసీకి ఇది మరింత ప్రాణప్రదం. దేశంలో ఉత్తరప్రదేశ్, బిహార్‌ల నుంచి వలసలు ఎక్కువుంటాయి. అలాంటిచోటఇంత తక్కువ వ్యవధిలో ఎక్కడెక్కడినుంచో పనులు మానుకుని వచ్చి ఓటర్లుగా నమోదు చేసు కోవటానికి అవసరమైన పత్రాలు సేకరించి సమర్పించటం బడుగు జీవులకు సాధ్యమేనా? అందుకే సర్వోన్నత న్యాయస్థానం సూచించిన ఇతర ప్రత్యామ్నాయాల గురించి కూడా ఈసీ పరిశీలించాలి. ఈ మాదిరి సవరణకు దేశవ్యాప్త ఆదరణ లభించాలంటే ఇది తప్పనిసరి.

# నేడు బాలగంగాధర తిలక్ వర్ధంతి

## స్వరాజ్యం నా జన్మహక్కు..దాన్ని నేను పొంది తీరుతాను అని గర్జించిన ధీరుడు బాలగంగాధర తిలక్

స్వరాజ్యం నా జన్మహక్కు..దాన్ని నేను పొంది తీరుతాను అని స్వాతంత్ర పోరాటంలో గర్జించిన ధీరుడు లోకమాన్య బాలగంగాధరతిలక్. దేశవ్యాప్తంగా సామాన్యప్రజల్ని భారతజాతీయోద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో బాలగంగాధర తిలక్ సఫలీకృతుడయ్యారు. అందుకే ఆయనను భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేగిన అశాంతికి మూలకారకుడు గా భావిస్తారు.అతను జాతీయోద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించడం తో ఆయనను భారతజాతీయోద్యమ పితగా పేర్కొంటారు.ఇతనికి లోకమాన్య అనే బిరుదు కూడా ఉంది.మహాత్మా గాంధీ అతన్ని "ఆధునిక భారతదేశపు మేకర్" అని పిలిచారు. బాలగంగాధరతిలక్ 1856 జులై 23వ తేదీన మహారాష్ట్ర లోని రత్నగిరిలో జన్మించాడు. తండ్రి గంగాధర్ రామచంద్ర తిలక్ సంస్కృత పండితుడు. తల్లి పార్వతీ బాయి ఆధ్యాత్మిక సంపన్నురాలు, బాల్యం లో తిలక్ చాలా చురుకైన విద్యార్థి. ప్రత్యేకించి గణితశాస్త్రంలో ఆయన విశేష ప్రతిభ కనబరచేవాడు. చిన్నప్పటి నుంచి అన్యాయం ఎక్కడ జరిగినా సహించని గుణమాయనది. నిజాయితీతో బాటు ముక్కుసూటితనం ఆయనకు సహజం. కళాశాలకు వెళ్ళి ఆధునిక విద్యనభ్యసించిన తొలితరం భారతీయ యువకుల్లో ఆయనొకడు. తిలక్ కు పదేళ్ళ వయసున్నప్పుడు ఆయన తండ్రికి రత్నగిరి నుంచి పుణెకు బదిలీ అయింది. ఇది తిలక్ జీవితంలో పెనుమార్పు తీసుకువచ్చింది. పుణె ఆంగ్లోవెర్నాకులర్ పాఠశాలలో చేరి కొందరు ప్రసిద్ధి చెందిన ఉపాధ్యాయుల వద్ద విద్యనభ్యసించాడు. ఐతే పూణెకు వచ్చిన కొంతకాలానికే ఆయన తన తల్లిని, పదహారేళ్ళ వయసులో తన తండ్రిని కోల్పోయాడు.మెట్రిక్యులేషన్ చదువుతున్నప్పుడే సత్యభామ అనే పదేళ్ళ అమ్మాయితో పెళ్ళయింది. మెట్రిక్ పాసయ్యాక దక్కన్ కళాశాలలో చేరాడు. 1877లో తిలక్ గణితశాస్త్రంలో ప్రథమశ్రేణిలో పట్టభద్రుడయ్యాడు. ఆ తర్వాత తనచదువును కొనసాగించి ఎల్.ఎల్.బి. పట్టా కూడా పొందాడు తిలక్. 1890లో కాంగ్రెస్ లో సభ్యుడుగా చేరాడు. కానీ త్వరలోనే తిలక్ కు కాంగ్రెస్ మితవాద రాజకీయాలపై నమ్మకం పోయింది. స్వరాజ్యం కోసం పోరాటమే సరైన మార్గమని నమ్మాడు. అప్పటివరకు కాంగ్రెస్ ప్రతి సంవత్సరం డిసెంబరు చివరివారంలో మూడు రోజులపాటు సమావేశమై



బ్రిటిష్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాలను "ప్రార్థించు, వినతి, నిరసన" చెయ్యడానికే పరిమితమైంది. తిలక్ దాని గురించి చాలా ఘాటైన విమర్శలు చేశాడు. "మీరు సంవత్సరానికొకసారి మూడు రోజులపాటు సమావేశమై కప్పల మాదిరి బెకబెకలాడడం వల్ల ప్రయోజనం లేదు." అని, "అసలు కాంగ్రెస్ సంస్థ అడుక్కునేవాళ్ళ సంఘం (బెగ్గర్స్ ఇన్స్టిట్యూషన్)" అన్నాడు. కాంగ్రెస్ సమావేశాలను 3-డే తమాషాగా అభివర్ణించాడు. "స్వరాజ్యం నా జన్మహక్కు. దాన్ని నేను పొంది తీరుతాను." అని గర్జించాడు."" 1907లో మహారాష్ట్రలోని సూరత్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ చీలిపోయింది. మితవాదులు కాంగ్రెస్ పై తమ పట్టును నిలబెట్టుకున్నారు. అతివాదులుగా పిలవబడే తిలక్ మద్దతుదారులు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చేశారు. తిరిగి 1916లో లక్నోలో జరిగిన సమావేశంలో అంతా ఒకటయారు. అదే సమావేశంలో కాంగ్రెస్ కు, ముస్లిం లీగుకు మధ్య లక్నో ఒప్పందం కుదిరింది. తిలక్ పాశ్చాత్యవిద్యావిధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిచాడు - అది భారతీయ సాంస్కృతికవారసత్వాన్ని అగౌరవపరచి భారతీయ విద్యార్థులను చిన్నబుచ్చేవిధంగా ఉందని. ప్రజలకు మంచి విద్యను అందించడం ద్వారానే వాళ్ళను మంచి పౌరులుగా మార్చవచ్చునే ఉద్దేశం బాలగంగాధరతిలక్ ది. భారతీయులకు భారతీయ సంస్కృతి గురించి, భారతదేశపు ఔన్నత్యాన్ని గురించి బోధించాలని ఆయన ఆశయం. అందుకే అగార్కర్, విష్ణుశాస్త్రి చిప్లుంకర్ లతో కలిసి దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ని స్థాపించాడు. ఆ తర్వాత తాను నడిపిన పత్రికలు మరాఠా(ఆంగ్ల పత్రిక), కేసరి(మరాఠీ పత్రిక) లలో మొద్దు నిద్రపోతున్న భారతీయులను మేల్కొల్పడానికి పదునైన భాషలో బ్రిటిష్ పాలనలోని వాస్తవ పరిస్థితుల గురించి వివరంగా రాశాడు. బాల్యవివాహాలను నిరసించి వితంతు వివాహాలను స్వాగతించాడు. జాతీయస్ఫూర్తిని రగల్చడానికి వీలున్న ఏ అవకాశాన్నీ ఆయన వదిలిపెట్టలేదు. మొట్టమొదటిసారిగా శివాజీ ఉత్సవాలను, గణపతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం ద్వారా ప్రజలను సమీకరించడం, వారిని జాతీయోద్యమం వైపు నడిపించడం తిలక్ మొదలుపెట్టాడు. పత్రికల్లో ప్రజలను రెచ్చగొట్టే రాతలు రాసినందుకు 1897లో తిలక్ కు ఒకటిన్నరేళ్ళ కారాగారశిక్ష పడింది. విడుదలయ్యాక స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించాడు. 1906లో దేశద్రోహం నేరం క్రింద ఆరేళ్ళు ప్రవాసశిక్ష విధించారు. కారాగారంలో ఉన్నప్పుడే గీతారహస్యం అనే పుస్తకం రాశాడు, చరిత్రకారుడు కూడా. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వచ్చారని అభిప్రాయం. 1916 ఏప్రిల్ లో హోంరూల్ లీగ్ను స్థాపించి దాని లక్ష్యాలను వివరిస్తూ మధ్యభారతదేశంలో గ్రామగ్రామానా తిరిగాడు. అనీబిసెంటు అదే సంవత్సరం సెప్టెంబర్లో మొదలుపెట్టి హోంరూల్ ఉద్యమాన్ని దేశవ్యాప్తం చేసింది. ఆ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో ఒక కోర్టుకేసులో లండనుకు వెళ్ళవలసి వచ్చింది. అప్పుడే, అంటే 1917 ఆగస్టులో అప్పటి సెక్రటరీ ఆఫ్ స్టేట్ మాంటేగు బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగమైన భారతదేశంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి వీలుగా అన్ని పాలనాంశాల్లో భారతీయులకు అధిక ప్రాధాన్యాన్నివ్వడమే ప్రభుత్వ విధానమని బ్రిటిష్ ప్రభుత్వం తరపున ప్రకటించాడు. బాధ్యతాయుత ప్రభుత్వమంటే ఎవరికి బాధ్యత వహించే ప్రభుత్వమో, అధిక ప్రాధాన్యమంటే ఎంత ప్రాధాన్యమో, అసలు అది ఎప్పుడిస్తారో ఏదీ స్పష్టంగా లేదు. కానీ బ్రిటిష్ ప్రభుత్వ నిజాయితీని నమ్మిన అనీబిసెంటు ఆ ప్రకటనతో ఉద్యమాన్ని ఆపేసి ప్రభుత్వానికి తన మద్దతు ప్రకటించింది. అలా ఇద్దరు నాయకులదీ చెరొకదారీ కావడంతో హోంరూల్ ఉద్యమం చల్లబడిపోయింది. కానీ ప్రజల్లో తిలక్ రగిలించిన స్ఫూర్తి మాత్రం కొనసాగింది. 1920 ఆగస్టు 1వ తేదీన బొంబాయిలో 64 ఏళ్ల వయసులో బాలగంగాధర్ తిలక్ స్వర్గస్తులయ్యారు

# ఆయుర్వేద బిజినెస్ లోకి రిలయన్స్

**ముంబై, జూలై 31:**లయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ ఇప్పుడు ఆయుర్వేదంలోకి అడుగుపెట్టారు. రిలయన్స్ రిటైల్-లింక్డ్ బ్యూటీ ప్లాట్‌ఫామ్ 'తిరా' కొత్త బ్యూటీ బ్రాండ్‌ను ప్రారంభించింది. ఈ బ్రాండ్ పేరు పురవేద. ఈ బ్రాండ్ ఆయుర్వేదం ఆధారంగా రూపొందించారు. పురవేద నాలుగు విభిన్న శ్రేణులతో ప్రారంభమైంది. కంపెనీ ఈ చర్య బాబా రాందేవ్ కంపెనీ పతంజలితో సహా అనేక ఆయుర్వేద కంపెనీలతో పోటీపడుతుంది. ఈ బ్రాండ్ ద్వారా, తిరా వినియోగదారులకు ఉత్తమ సౌందర్య ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.తిరా సహ వ్యవస్థాపకురాలు, CEO భక్తి మోడీ లాంచ్ సందర్భంగా మాట్లాడుతూ.. 'పురవేదను ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉంది. ఈ బ్రాండ్ భారతదేశ వారసత్వం, ఆవిష్కరణల మిశ్రమం. తిరాలో అందానికి అతీతంగా, స్వీయ సంరక్షణకు ప్రజలను ప్రేరేపించే బ్రాండ్‌లను ముందుకు తీసుకురావాలనుకుంటున్నాము. అని అన్నారు.పురవేద ఉత్పత్తులు సాంప్రదాయకమైనవి కానీ ఆధునిక పద్ధతిలో తయారు చేస్తారు. ఈ బ్రాండ్‌లో చర్మ సంరక్షణ , జుట్టు సంరక్షణ, శరీర సంరక్షణ ఉత్పత్తులు ఉన్నాయి. కంపెనీ మొత్తం 50 కంటే ఎక్కువ ఉత్పత్తులతో ప్రారంభమైంది. ఈ ఉత్పత్తులను నాలుగు వేర్వేరు శ్రేణులుగా విభజించారు. ఈ శ్రేణుల పేర్లు ధర, నియమం, సామ, ఉర్జా. వివిధ శ్రేణులలో వేర్వేరు పదార్థాలు ఉపయోగించారు. పురవేద ఉత్పత్తులను తిరా దుకాణాలు, తిరా వెబ్‌సైట్ నుండి కొనుగోలు చేయవచ్చు.రిలయన్స్ రిటైల్ 2023 సంవత్సరంలో తీరాను ప్రారంభించింది. తీరా భారతదేశంలోని 98% కంటే ఎక్కువ




పిన్ కోడ్‌లకు డెలివరీ చేస్తుంది. దీనికి అనేక నగరాల్లో స్టోర్‌లు కూడా ఉన్నాయి. దీని ఉత్పత్తులను స్టోర్ నుండి లేదా తీరా వెబ్‌సైట్ నుండి కొనుగోలు చేయవచ్చు.

# ట్రంప్ అన్నంతా పనిచేసేశాడు

ఫ్రెండూ ఫ్రెండూ అంటూనే భారత్‌పై 25 శాతం సుంకం బాంబ్‌ను భారత్‌పై వేసిన డోనాల్డ్ ట్రంప్ గట్టి షాక్ ఇచ్చారు. ట్రూత్ సోషల్‌లో ట్రంప్ ఈ ప్రకటన చేశారు.ఆగస్టు 1 నుంచి భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై అమెరికా 25 శాతం టారిఫ్‌ను విధిస్తుందని తెలిపారు.డోనల్ట్ ట్రంప్ ఇప్పటికే పలు దేశాలపై టారిఫ్‌లు విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, చర్చల కోసం ఈ టారిఫ్‌లను ప్రస్తుతం నిలిపివేశారు.ట్రేడ్ డీల్‌పై చర్చల కోసం ఆగస్టు 1ని తుది గడువుగా నిర్ణయించారు."భారత్‌లో ఏ దేశంలో లేని విధంగా అత్యంత కఠినమైన, అన్యాయమైన వాణిజ్య ఆంక్షలు ఉన్నాయి. అంతేకాక, భారత్ పెద్ద మొత్తంలో సైనిక ఆయుధాలను రష్యా నుంచి కొంటోంది. యుక్రెయిన్‌లో రష్యా చేస్తోన్న దాడులను ఆపాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటుంటే, చైనాతో పాటు భారత్ కూడా రష్యాకు అతిపెద్ద చమురు కొనుగోలుదారుగా ఉంది" అని ట్రూత్ సోషల్‌లో ట్రంప్ రాశారు."ఇవన్నీ అంత మంచివి కావు. వీటన్నింటికీ భారత్‌పై ఆగస్టు 1 నుంచి జరిమానాతో సహా 25 శాతం సుంకాలను విధిస్తున్నాం. ఈ అంశంపై దృష్టి సారించినందుకు ధన్యవాదాలు, మేక్ అమెరికా గ్రేట్ అగైన్" అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారుట్రేడ్ డీల్‌పై భారత్, అమెరికా మధ్య ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. కానీ, ఇంకా ఎటువంటి ఒప్పందం కుదరలేదు.ఇక ఇప్పుడు పాక్ తో చేతులు కలిపి భారత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 25% సుంకాలు భారత్ పై విధించిన అమెరికా మరోవైపు దాయాది దేశం పాకిస్తాన్‌తో దోస్తీ చేసి చమురు నిల్వలను అభివృద్ధి చేసే దిశగా డీల్ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. పైగా ఎమో ?ఎవరికి తెలుసు ఏదో ఒక రోజు పాకిస్తాన్ కూడా భారత్‌కు ఇంధనం విక్రయించవచ్చు అని అన్నారు. ఇండియా తమ మిత్ర దేశం అంటూ బిల్డప్ ఇచ్చే ట్రంప్ దాయాదితో చేతులు కలపడం పై రాజకీయ, వాణిజ్య వర్గాల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.అయితే ఆ కొద్దిసేపటి తర్వాత మోదీ నా ఫ్రెండ్ ట్రేడ్ డీల్ పై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. ఇండియా యుఎస్ ప్రకటించిన 25% ట్యారీఫ్ పెనాల్టీ పై ఇంకా చర్చలు జరుగుతున్నాయన్నారు. ఇండియా అధికంగా ట్యారిఫ్స్ విధించడం, బ్రిక్స్ మెంబర్‌గా ఉండటాన్ని సమస్యగా భావిస్తున్నాం. బ్రిక్స్ డాలర్‌కు ముప్పుగా మారింది. ఇది సహించం ట్యారిఫ్ పెనాల్టీ డీల్ పై



ఈ వారంతంలో క్లారిటీ వస్తుందని వ్యాఖ్యలు చేశారు .ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఇరుదేశాల పరస్పర ప్రయోజనాల కోసం కొన్ని నెలలుగా సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. ద్వైపాక్షిక వాణిజ్యంపై ఎలా ఉండబోతుందో అధ్యయనం చేస్తున్నట్లు పేర్కొంది. దేశ ప్రయోజనాలను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామంది. 25% భారత్ పై సుంకం విధించిన డోనాల్డ్ ట్రంప్ పాకిస్తాన్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరిందని ప్రకటించారు. దక్షిణ కొరియా నుంచి అమెరికాకు వచ్చే వస్తువులపై 15% సుంకం విధిస్తామన్నారు. ట్యారిఫ్‌పై వైట్ హౌస్ బిజీగా ఉందన్నారు. అయితే పాకిస్తాన్ తో భారీ చమురు నిల్వలు అభివృద్ధిపై రెండు దేశాలు కలిపి పని చేస్తాయని అమెరికా కొత్త ఒప్పందం పై సంతకం చేసిందన్నారు. ఇక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఒక చమురు కంపెనీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. దీనివల్ల మన దేశానికి, ఎకానమీకి తీవ్ర నష్టం. యుఎస్ బెదిరింపులకు పీఎం భయపడకూడదు. పాక్ చైనాతో పాటు యూఎస్ సైతం మనకు పెద్ద సమస్యగా మారిందన్నారు. మరో వైపుఇతర దేశాల నుంచి కొనుగోలు చేసే ఉత్పత్తులపై విధించే పన్నునే టారిఫ్ అంటారు.విదేశీ కంపెనీల పోటీ నుంచి నిర్దేశిత రంగాలను రక్షించేందుకు వివిధ దేశాలు సాధారణంగా ఈ టారిఫ్‌ను వేస్తుంటాయి.10 శాతం బేస్‌లైన్ టారిఫ్ అంటే.. ఒక వస్తువు ధర 10 డాలర్లు ఉంటే, దానిపై 1 డాలర్ పన్ను పడుతుంది. అంటే దిగుమతి చేసుకున్నందుకు మొత్తంగా అయ్యే ఖర్చు 11 డాలర్లు.అమెరికాకు విదేశీ వస్తువులను తీసుకొచ్చే కంపెనీలు ప్రభుత్వానికి ఈ పన్నులు చెల్లించాలి.కంపెనీలు ఈ మొత్తంలో కొంత భాగాన్ని లేదా అదనపు ఖర్చు మొత్తాన్ని వినియోగదారులకు బదలాయిస్తుంటాయి.అమెరికా వస్తువులను దిగుమతి చేసుకునే దేశాలు భారీగా పన్నులు విధిస్తే, అమెరికా దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై కూడా భారీగా పన్నుల వడ్డింపు ఉంటుందని అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నారు.ట్రంప్ దీన్ని 'రెసిప్రోకల్ టారిఫ్' అంటున్నారు.భారత్‌పై ట్రంప్ 25 శాతం సుంకాలను విధించారు. పెనాల్టీ కూడా వేశారు. ట్రంప్ కోసం నరేంద్ర మోదీ ప్రచారం చేశారు. 'అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్' (ఈసారి ట్రంప్ ప్రభుత్వం) అంటూ నినాదాలు కూడా చేశారు. ఆయన్ను ఒక సోదరుడిలా ఆలింగనం చేసుకున్నారు. అందుకు బదులుగా, ఇలాంటి కఠినమైన సుంకాలను ట్రంప్ భారత్‌పై వేశారు. ఇది ప్రభుత్వ విదేశాంగ విధానపు వైఫల్యం. ఒక వ్యక్తి స్నేహం వల్ల దేశమంతా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది" అని విమర్శించారు.'పరస్పర చర్చల తర్వాత ప్రెసిడెంట్ ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారని నేను అనుకోను. అమెరికా పరిపాలనా యంత్రాంగంతో మన వాణిజ్య మంత్రి నిత్యం చర్చలు జరుపుతున్నారు. ఈ అంశంపై చర్చల విషయంలో ఏదైనా అభ్యర్థన, డిమాండ్ ఉంటే పరిగణనలోకి తీసుకోవాలి. అప్పుడే భారత్ ఎలాంటి నష్టాన్ని ఎదుర్కోదు" అని బీజేపీ ఎంపీ అశోక్ చవాన్ అన్నారు. టారిఫ్‌లపై ప్రకటనకు ముందు అమెరికా ప్రతినిధుల బృందం ఆగస్టు 25న న్యూఢిల్లీలో వాణిజ్య ఒప్పందంపై ఆరో విడత చర్చలకు రానున్నట్టు అధికారికంగా ప్రకటించడం గమనార్హం. ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యను ఒత్తిడికి ఒక వ్యూహాత్మక ఎత్తుగడగా విశ్లేషకులు పరిగణిస్తున్నారు. ఇక, ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా నుంచి భారత్ చమురు పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తోంది. యుద్ధానికి ముందు 0.2% ఉండగా.. ఇప్పుడు సుమారు 35-40% వరకు పెరిగాయి. ఈ విషయంలో చైనా తర్వాత రష్యా నుంచి ఆయిల్ దిగుమతి చేసుకుంటోన్న రెండో అతిపెద్ద దేశగా భారత్ నిలిచింది. అమెరికా, పశ్చిమ దేశాలు రష్యాపై ఒత్తిడి తేవాలని యత్నిస్తున్న సమయంలో, భారత్ వ్యవహారం తప్పుడు సంకేతాలు పంపుతోందని ట్రంప్ మండిపడుతున్నారు.

# సుప్రీం తీర్పును స్వాగతించిన కేటీఆర్

## చెప్పిన నీతులను రాహుల్ ఆచరణలో చూపించాలి:కేటీఆర్

**హైదరాబాద్:**సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నది.కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని నిరూపించిన సుప్రీంకోర్టుకు ధన్యవాదాలని అన్నారు.గత ఎన్నికల సందర్భంగా పాంచ్ న్యాయం పేరుతో పార్టీ మారితే ఆటోమేటిక్గా అనర్హత వర్తించాలని చెప్పిన రాహుల్ గాంధీ సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. రాహుల్ గాంధీ చెప్పే మాటలకి, నీతులను కట్టుబడి ఉండాలని సవాలు విసిరారు. దమ్ముంటే, నిజాయితీ ఉంటే అనర్హత వేటు విషయంలో పంచ న్యాయ పేరుతో చెప్పిన నీతులను ఆచరణలో చూపించాలని రాహుల్ గాంధీకి



కేటీఆర్ సవాలు విసిరారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ స్పీకర్ పదవిని అడ్డం పెట్టుకొని భారత రాజ్యాంగాన్ని మరింత కాలం అవహేళన చేయబోరని ఆశిస్తున్నాను. పార్టీ మారిన పదిమంది ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదు . కాంగ్రెస్ పార్టీ అధికారిక కార్యక్రమాల్లో ప్రతిరోజు పాల్గొంటున్న ఈ ఫిరాయింపు ఎమ్మెల్యేల పైన వెంటనే అనర్హత విధిస్తూ నిర్ణయం తీసుకోవాలని అన్నారు.భారత రాష్ట్ర సమితి తరపున సుప్రీంకోర్టులో వాదించిన న్యాయ బృందానికి ధన్యవాదాలు . పార్టీ తరపున ఎన్నికైన 10 ఎమ్మెల్యేలు ప్రలోభాలకు లొంగి పార్టీ మారినా.... కష్టకాలంలో పార్టీ వెంట నిలిచిన లక్షల మంది కార్యకర్తలకు కేటీఆర్ ధన్యవాదాలు చెప్పారు. రానున్న మూడు నెలల కాలంలో 10 నియోజకవర్గాల్లో జరిగే ఉప ఎన్నికలకు మా పార్టీ సిద్ధం అవుతుంది . ఈ దిశగా పని చేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక

### రహమత్నగర్ డివిజన్లో కాంగ్రెస్ బూత్ కమిటీ సమావేశం

**హైదరాబాద్:**జూబ్లీ హిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల నేపథ్యంలో రహమత్నగర్ డివిజన్లో బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు నిర్వహించిన బూత్ కమిటీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి స్థానిక కార్పొరేటర్ శ్రీ సీఎన్ రెడ్డి అధ్యక్షత వహించారు. సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నేత మల్రెడ్డి రాంరెడ్డి హాజరయ్యారు.రంగారెడ్డి మాట్లాడెఉతూ బూత్ స్థాయిలో కార్యకర్తల శక్తి మరియు సమన్వయం విజయానికి పెద్ద పీట. ప్రతి ఓటరుకు మన అభిప్రాయాలను చేరవెయ్యాలంటే, బూత్ కమిటీలే నేరుగా ప్రజలతో మమేకమయ్యే వేదికలు. ఈ ఎన్నికలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బూత్ కమిటీ సభ్యులు, యువ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే, ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించాలంటే ప్రణాళిక, సమిష్టి కృషి, మరియు పట్టుదల అవసరమని స్పష్టం చేశారు. ప్రతి బూత్పై ఓటర్ల వివరాలను సమగ్రంగా పరిశీలించి, ప్రతి ఇంటిని సంప్రదించాలనే ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి, పన్యాల జైపాల్ రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, తోకటి కిరణ్, కారుకొండ శివ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జరిగే బీసీ బిల్లు ధర్నాకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

**జయశంకర్ భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహార్ మండలం కొయ్యూరు చౌరస్తాలో జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్చార్జ్ విజయగిరి సమ్మయ్య ఆధ్వర్యంలో బీసీ సంఘాల సమావేశం జరిగింది. సమావేశంలో సమ్మయ్య మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలకు అన్నీ పార్టీలు ఏకతాటిపైకి రావాలని బీసీ బిల్లుకు సహకరించాలి తెలంగాణ అసెంబ్లీలో 42 శాతం బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపారు ఢిల్లీలో జరిగే బీసీ బిల్లు ధర్నాకు బీజేపీ, బీఆర్ ఎస్ లతో పాటు అన్నీ రాజకీయ పార్టీల హాజరై మద్దతు ప్రకటించాలని డిమాండ్ చేశారు. బిసి బిల్లుకు అవసరమైన రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి ఆమోదానికి దేశ రాజధానిలో కలిసినట్టుగా బీసీ బిల్లుకు బీసీ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర తెలంగాణ మంత్రివర్యులు ఎంపీ. లు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు బీసీ కుల సంఘాలు బీసీ సంఘాలు అందరు హాజరై బీసీ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. బి సీ బిల్లుకు మద్దతు ప్రకటించని రాజకీయ పార్టీలకు స్థానిక సంస్థలో బీసీలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. మలహార్ మండలం బీసీ సంఘం నాయకులు కాటారం యాదవ సంఘం అధ్యక్షులు గడ్డం చంద్రయ్య యాద%శీ%డ్ల రామన్న కొడారి చిన్న మల్లయ్య జంగిడి సమ్మయ్య యాద%శీ%డ్ల గట్టయ్య.అడ్డురి తిరుపతి బాపు. వెంకన్న నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ కాలేజీకి భూమి పూజ చేసిన మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ:**జిల్లా కేంద్రం శివారులోని గంధంవారిగూడెంలో 40కోట్లతో నిర్మించే నర్సింగ్ కాలేజీకి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి భూమి పూజ చేసారు. మంత్రి మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నది. డాక్టర్లు ట్రీట్ మెంట్ చేస్తారు.. పేషంట్ బాగోగులు చూసుకొని, వారికి బ్రతుకుతారని ధైర్యం కల్పించేది నర్సులే. ఇక్కడ నర్సింగ్ పూర్తి చేసిన వారికి అబ్రాడ్ లో మంచి డిమాండ్ ఉంది. విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలి.. అప్పుడే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని అన్నారు.గత కేసిఆర్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. స్కూల్స్ మూసివేసింది.. ఈ జగదీష్ రెడ్డి విద్యా మంత్రిగా పనిచేసిన జిల్లాకు చేసింది ఏమి లేదు. అప్పులు మా నెత్తిమీద పెట్టిపోయారు. నెలకు 6వేల కోట్ల వడ్డీ కడుతున్నాం. మళ్ళీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో కొత్తగా లా, ఫార్మసీ కాలేజీలు రాబోతున్నాయి. 4తేదీన "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్" భూమి పూజ చేసుకోబోతున్నాం. రెసిడెన్షియల్ స్కూల్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ లా, ఫార్మసీ కాలేజీలకు అడిగిన వెంటనే మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలని అన్నారు.

## కనీస అవగాహన లేకుండా భాజపా నేతలు మాట్లాడుతున్నారు

### మంత్రి తుమ్మల



**హైదరాబాద్:**వ్యవసాయ రంగంపై కనీస అవగాహన లేకుండా భాజపా నేతలు మాట్లాడుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు రాష్ట్రానికి 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేసిందన్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్రావు వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. ఒక రాష్ట్రానికి పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. రామచంద్రరావుకు, భాజపాకి తెలంగాణ రైతాంగం పట్ల ఉన్న నిబద్ధతను ఏంటో తెలుస్తోందని ఎద్దేవా చేశారు. రైతుల విషయంలో ఎలాంటి రాజకీయాలకు తావివ్వకూడదని ఎన్నిసార్లు తాను విన్నవించినా. రామచంద్రరావు వైఖరి మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్కి సంబంధించి రాష్ట్ర రైతాంగం యూరియా కోసం క్షేత్రస్థాయిలో తిప్పలు పడుతుంటే చేయని గొప్పలు చేసినట్లుగా చెప్పుకొంటున్నారని, అది వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ మొత్తానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని గుర్తు చేశారు. ఇది తెలియకుండా 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తమ రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని భాజపా నాయకులకు హితవు పలికారు. ఇప్పటికే ఎన్నో సార్లు క్షేత్రస్థాయి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఇతర లెక్కలతో సహా కేంద్ర రసాయన ఎరువులశాఖ మంత్రి, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి, సహాయ మంత్రికి లేఖలు రాశామని.. తాజాగా రామచంద్రరావుకు కూడా లేఖ రాసినట్లు తుమ్మల పేర్కొన్నారు.

## తెలంగాణలో కొత్త రేషన్ కార్డులపై కీలక అప్డేట్



**హైదరాబాద్:**తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ వేగంగా జరుగుతోంది. అయితే కొత్త రేషన్ కార్డుల మంజూరు,పాత కార్డుల్లో సభ్యుల నమోదు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. కార్డుల డిజైన్లు ఖరారు కాకపోవడంతో వాటి స్థానంలో లబ్ధిదారులకు ప్రస్తుతానికి మంజూరు పత్రాలు ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ ఏ యు జి,10 వరకు కొనసాగుతుందని చెప్పారు. ఈ మంజూరు పత్రాలనే సంక్షేమ పథకాలకు పరిగణనలోకి తీసుకుంటామన్నారు. కొత్త కార్డుల డిజైన్ ఫైనల్ అయిన తర్వాత ప్రింట్ చేసి అర్హులకు ఇవ్వనున్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చొరవ

# ఏఐతో సర్కారీ స్కూళ్లలో పాఠాలు

**కరీంనగర్, జూలై 31:**తెలంగాణా రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా ఆందోల్, నారాయణపేట, మద్దూర్ గ్రామాలతో పాటు.. పెద్దపెల్లి జిల్లాలోని ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ వంటి గ్రామాలు ఇప్పుడు ఇంటర్నెట్ విప్లవానికి కేరాఫ్ గా నిలుస్తున్నాయి. అయితే ఇంకొన్ని అడుగులు ముందుకేసి.. పట్టణాలు, నగరాల్లోని ప్రైవేట్, కార్పోరేట్ విద్యార్థులు కూడా ఇంకా అందుకోలేని ఆర్టిఫిషియల్ పాఠాలను వింటున్నాయి. ఈ ప్రాజెక్టును ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చొరవతో.. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా అటు సంగారెడ్డి, ఇటు పెద్దపెల్లి జిల్లాల్లో తొలుత ప్రారంభించింది. హైదరాబాద్ నుంచి 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న అడవి శ్రీరాంపూర్ లో 1200 కుటుంబాలుండగా.. ఇప్పటికే 900 ఇళ్లకు టీ ఫైబర్ సేవలందుతున్నాయి. గత ఏడాది 2024, డిసెంబర్ 8వ తేదీనే మంత్రి శ్రీధర్ బాబు ఈ కార్యక్రమాన్ని వర్చువల్ గా ప్రారంభించారు.గత ఏడాది నుంచే ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ టీ ఫైబర్ ద్వారా నిరంతరం శరవేగంతో కూడిన ఇంటర్నెట్ సేవలు ప్రారంభమయ్యాయి. దీంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 నుంచి 10 తరగతి విద్యార్థులకు టీ ఫైబర్ ద్వారా పాఠాలు బోధిస్తున్నారు.



ఇందుకోసం మూడు డిజిటల్ బోర్డ్స్ తో పాటు, రెండు కంప్యూటర్ మానిటర్స్ ను ఏర్పాటు చేశారు. ఇప్పుడిక్కడ విద్య వీటి ద్వారానే డిజిటల్ మాధ్యమంలో కొనసాగుతోంది. ఇప్పుడు గూగుల్ వంటి సెర్చ్ ఇంజిన్స్ తో పాటు, పక్సిటీ ఏఐ టూల్ ను కూడా వాడుతున్నారు ఇక్కడి విద్యార్థులు. వాయిస్ మోడ్ లో తమకున్న సందేహాలు, ప్రశ్నలడిగి నివృత్తి చేసుకుంటున్నారు. వీటికి తోడు తెలంగాణా స్కూల్ యాప్ లోకి ఎంటరై పాఠాలకు సంబంధించిన ఇంటరాక్ట్ వీడియోలు చూస్తూ మూస పద్ధతులకు భిన్నంగా విప్లవాత్మక శైలిలో సాగుతోంది అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాల విద్య.గతంలో ఇంటర్నెట్ సిగ్నల్సే దొరకని కాలం నుంచి ఇప్పుడు శరవేగంగా బ్రౌజింగ్ కు ఆస్కారమేర్పడ్డ ఇంటర్నెట్ ను ఒక సానుకూల దృక్పథంతో ఇక్కడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వినియోగిస్తూ మిగిలిన ప్రపంచానికి భిన్నంగా నిలుస్తున్నారు. టీ ఫైబర్ సాయంతో హై స్పీడ్ ఇంటర్నెట్ రావడంతో ఇప్పుడీ గ్రామంలో కేబుల్ కనెక్షన్స్ కూడా తగ్గిపోయి. టీవీలు కూడా ఓటీటీలపైనే నడుస్తున్నాయి. ఇక ఇక్కడి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా ఎదిగినవారెవరైనా ఇంటికి వచ్చినప్పుడు వర్క్ ఫ్రమ్ హెూం చేసుకోవడానికీ ఇక్కడ ఏర్పాటు చేసిన హై స్పీడ్ టీ ఫైబర్ ఇంటర్నెట్ ఎంతో ఉపయోగపడుతోంది. మంత్రి శ్రీధర్ బాబు చొరవతోనే తమ గ్రామం ఇంటర్నెట్ విప్లవాన్ని చూసిందంటున్నారు స్థానికులు. ప్రస్తుతం ఆర్నెల్ల వరకూ పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఉచితంగానే టీ ఫైబర్ ద్వారా ఇంటర్నెట్ అందిస్తారు. ఆ తర్వాత బిల్లు చెల్లించే విధానాన్ని తీసుకురానున్నారు. మొత్తంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ రాజ్యమేలుతున్న కాలాన.. గ్రామాలు, పట్టణాల్లో ఇంకా రావాల్సిన మార్పులకు ఓ నిలువెత్తు సాక్ష్యంలా ఇప్పుడు అడవి శ్రీరాంపూర్ నిలుస్తోంది.

## సిగాచీ పరిశ్రమ

# అడగడుగునా నిర్లక్ష్యం

**మెదక్, జూలై 31:**సంగారెడ్డి జిల్లాలో జరిగిన సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో యాభై ఆరు మంది కార్మికులు చనిపోయారు. ఇందులో 46 మంది కార్మికులకు సంబంధించిన మృతదేహాలు, అవశేషాలు దొరకగా, మరో ఎనిమిది మందికి సంబంధించిన ఆనవాళ్లు కూడా లభించలేదు. సిగాచీ పరిశ్రమ యాజమాన్యంతో పాటు ప్రభుత్వం కూడా ఆ ఎనిమిది మంది చనిపోయి ఉంటారని ప్రకటించింది. అయితే సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారే కాకుండా ఉత్తర్ ప్రదేశ్, బీహార్, ఒడిశాకు చెందిన కార్మికులు కూడా ఉన్నారు. ప్రమాదం జరిగిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాదస్థలాన్ని సందర్శించి మృతుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని కోరారు.అందుకు సిగాచీ పరిశ్రమ యాజమాన్యం కూడా అంగీకరించి తాము కోటి రూపాయలు మృతి చెందిన వారి కుటుంబాలకు చెల్లిస్తామని, గాయపడిన వారికి ఉచితంగా తమ పరిశ్రమ తరుపున వైద్యసాయం అందిస్తామని చెప్పింది. అయితే ఇప్పటి వరకూ మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు సిగాచీ పరిశ్రమ యాజమాన్యం కోటి రూపాయల పరిహారం చెల్లించలేదు. అయితే కొందరికి మాత్రం పదిహేను లక్షల రూపాయలు మాత్రం ఇచ్చి చేతులు దులుపుకుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆచూకీ లభించని ఎనిమిది మందికి సంబంధించిన వారికి డెత్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వలేదు. ప్రమాదం జరిగి నెల రోజులవుతున్నా ఇంతవరకూ పరిహారం చెల్లించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మృతి చెందిన కార్మిక కుటుంబాలను ఇటు సిగాచీ పరిశ్రమ యాజమాన్యం పట్టించుకోవడం లేదని, అటు ప్రభుత్వం కూడా ప్రమాదం జరిగి ఇన్ని రోజులవుతుండటంతో దాని ఊసే మరిచిపోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సిగాచీ పరిశ్రమ ప్రమాదంపై ఏర్పాటయిన నిపుణుల కమిటీ ఇప్పటి వరకూ ప్రభుత్వానికి నివేదిక అందచేయలేదు. ప్రమాదానికి గల కారణం పాత మిషనరీ అని కార్మికులు చెబుతున్నప్పటికీ ఇప్పటి



వరకూ సిగాచీ పరిశ్రమ యాజమాన్యానికి సంబంధించి ఈ ఘటనలో ఎవరినీ అరెస్ట్ చేయకపోవడంపై విపక్షాలు సయితం ప్రశ్నిస్తున్నాయి. పైగా మృతి చెందిన కార్మికుల కుటుంబాలలో కొందరికి పదిహేను లక్షలు ఇచ్చి వారిచేత అగ్రిమెంట్లపై సంతకం కూడా సిగాచీ పరిశ్రమ యాజమాన్యం పెట్టించుకుందని, దీనిపై ప్రభుత్వం స్పందించాలని కార్మికుల కుటుంబాలు కోరతున్నాయి. ప్రమాదంలో గాయపడిన వారు కోలుకుంటున్నారు. మూడు నెలల పాటు పరిశ్రమను మూసివేస్తున్నట్లు సిగాచీ పరిశ్రమ యాజమాన్యం ప్రకటించింది. అయితే గాయపడిన వారికి ఇంత వరకూ వారు కుటుంబాలు ఎలా జీవనం సాగిస్తారన్న దానిపై కూడా యాజమాన్యం క్లారిటీ ఇవ్వలేదు. ప్రమాదం జరిగినప్పుడు మాత్రం హడావిడి చేసి తామే అంతా చూసుకుంటామన్న సిగాచీ పరిశ్రమ యాజమాన్యం తర్వాత మాత్రం ఏమీ పట్టించుకోవడం లేదన్నవిమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. యాజమాన్యం తప్పుకు కార్మికుల కుటుంబాలు బలవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకుని కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా..?

### రాహుల్కు హరీశ్రావు

**హైదరాబాద్ :** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ అంశాన్ని హరీశ్రావు ప్రస్తావిస్తూ.. మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా..? అని రాహుల్ గాంధీని హరీశ్రావు సూటిగా ప్రశ్నించారు. మీ తండ్రి దివంగత రాజీవ్ గాంధీ 52వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్పీకర్ను మీరు కోరుతారా..? అని ప్రశ్నించారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణి..

**జయశంకర్ భూపాలపల్లి:** జిల్లా కేంద్రం జయశంకర్ భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2, 3, 5, 9, 10,15 వార్డులైన ఆకుదారివాడ, బాంబులగడ్డ, సీఆర్ నగర్, క్రిష్ణకాలనీ, మహబూబ్ పల్లి, కుందూరుపల్లి, పుల్లూరిరామయ్యపల్లి, కాకతీయకాలనీ లకు చెందిన మొత్తం 94 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, హౌసింగ్ పీడీ లోకీలాల్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఇతర అధికారులు కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంజూరీ పత్రాలను లబ్ధిదారులకు పంపిణి చేశారు.అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.... సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన కొనసాగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పుడు అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.

# బీసి రిజర్వేషన్లు... ఓవర్ టూ ఢిల్లీ

**హైదరాబాద్, జూలై 31:**రేపటి స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభావితం చేసే బీసీ రిజర్వేషన్ పైనే అందరి దృష్టి కేంద్రీకరించబడి ఉంది. ఈ విషయంలో ఏ పార్టీ ఏవిధంగా స్పందిస్తున్నారు అనే విషయాలపై బీసీ వర్గాలు సునిశితంగా పరిశీలిస్తున్నారు. అయితే ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఏవిధంగా స్పందించాలని విషయంలో కొన్ని రాజకీయ పక్షాలు ఇంకా మల్లగుల్లపడుతున్నాయి. తెలంగాణ అసెంబ్లీ లో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్రపతి ఆమోదానికి పంపింది. అయితే ఈ విషయంలో బిల్లుకు కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బీజేపీ అనుకూలంగా లేనట్లు కనిపిస్తున్న తరుణంలో రాష్ట్రపతి ఆమోదముద్ర కు సమయం పడే అవకాశముంది. దీంతో ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేసి గవర్నర్ కు పంపి తమ చిత్తశుద్ధి చాటుకున్నారు. అయితే బీసీ రిజర్వేషన్ల కు వ్యతిరేకం కాదని ఒకవైపు ప్రకటిస్తూనే, మరోవైపు ఈబీసీ రిజర్వేషన్ల బిల్లులో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించినందుకు బీజేపీ అడ్డుతుగులున్నట్లు స్పష్టమౌతుంది. అయితే ఈ బిల్లు విషయంలో బిఆర్ఎస్ పార్టీ మాత్రం ఇంకా డైలమాలో ఉన్నట్లు కనిపిస్తోంది. ఎలాగైనా బీజేపీ ఈ బిల్లు సమర్థించదని తెలిసి కూడా కాంగ్రెస్ బిల్లు ప్రవేశపెట్టిందని, ఆ పార్టీకి రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ అధినాయకులు విమర్శలకు పరిమితమయ్యారు. అయితే కేసీఆర్ కూతురు కవితక్క మాత్రం ఈ బిల్లును స్వాగతిస్తూ, సంబరాలు చేసుకోవడంతో తన రాజకీయ పరిణతిని ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తన విధిని తాను నిర్వర్తించిందని, బిల్లు ను సమర్థిస్తూ ప్రకటన చేయడంలో తప్పేమీ లేదని ఆమె తన వైఖరి స్పష్టం చేశారు. ఏదీ ఏమైనా బీసీ లకు మద్దతుగా బిల్లు ఆమోదిస్తే దాన్ని వ్యతిరేకించడం వారి నుంచి పార్టీ దూరం కావడమేనని ఆమె భావించినట్లున్నారు. అందుకే ఎలాంటి భేషజాలు లేకుండా సమర్థించారు. ఎలాగోలా ఈ అవకాశం వచ్చినా అందిపుచ్చుకోవడం తెలుసుకున్న కవిత, ఈ విషయంలో పార్టీ తీసుకున్న స్టాండ్ కు వ్యతిరేకంగా స్పష్టమైన ప్రకటన చేస్తూ కేటీఆర్ కన్నా తనకు రాజకీయాలపై ఎక్కువ అవగాహన ఉందని మరోసారి చాటి చెప్పారు. కానీ ఈ విషయంలో బిఆర్ఎస్ మాత్రం ఏవిధంగా స్పందించాలని మీమాంసలో కొట్టుమిట్టాడుతునే ఉన్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుచూపుగా మరో అడుగు



ముందుకు వేసేందుకు సిద్ధమైంది. బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొందేందుకు కొంత సమయం పట్టినా, ఆర్డినెన్స్ కు గవర్నర్ ఆమోదముద్ర వేసేందుకు తాత్సారం చేసినా తమ పార్టీ మాత్రం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం కు అనుగుణంగా బీసీ అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చి రంగంలోకి దింపుతామని ఇదివరకే ప్రకటించడం బిఆర్ఎస్ నేతలకు మింగుడుపడడం లేదు. కనీసం బిల్లు విషయం పక్కనబెట్టి తమ పార్టీ కూడా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించేందుకు సైతం అధైర్యం చేయడం లేదు. ఈ విషయంలో పార్టీ జిల్లా, మండల స్థాయి బీసీ నాయకులు పార్టీ నేతలపై ఒత్తిడి తెస్తున్నా పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. ప్రభుత్వాన్ని కోల్పోయి, ఎంపీ స్థానాల్లో ఒక్కటి కూడా గెలుచుకోలేక, ఎంఎల్సీకి పోటీ కూడా చేయలేని పరిస్థితుల్లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మరోవైపు ట్యాపింగ్, కార్ రేస్, కాళేశ్వరం తో పాటు మరెన్నో కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్న ఈ సమయంలో కనీసం కిందిస్తాయి కేడర్ ను నిలుపుకునేందుకు అవకాశమున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో త అభ్యర్థులను గెలిపించుకునే ప్రయత్నాల్లో భాగంగా కార్యక్రమాలు రూపకల్పన చేసుకుంటున్నారు. కానీ ప్రధానమైన బీసీ నినాదం స్తానిక ఎన్నికలను ప్రభావితం చేస్తుందని, ఈ విషయంలో తాము పార్టీ పరంగా 42 శాతం లేక ఇంకా ఎక్కువగా రిజర్వేషన్ బీసీలకు ఇస్తామని ప్రకించే విషయంలో ఆ పార్టీ నేతలు సంశయిస్తున్నారు. బీసీ లను మోసం చేసేందుకు కాంగ్రెస్ బీసీ బిల్లు, ఆర్డినెన్స్ చేస్తున్నారని విమర్శలకే పరిమితమవుతున్నారు. నామినేటెడ్ పదవుల్లో కూడా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించే బీసీ నాయకులకు పెద్దపీట వేసేందుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కొన్ని నియోజకవర్గాల్లో ఓసీ స్థానాలకు కేటాయించిన నామినేటెడ్ పదవులను బీసీ లకుకేటాయించే విషయంలో ముందుచూపు ప్రదర్శించింది. రాష్ట్రంలో నిర్ణయాత్మకమైన ఓటు కలిగి ఉన్న బీసీ లకు ప్రాధాన్యత ఇచ్చే విషయంలో కాంగ్రెస్ వడివడిగా అడుగులు వేస్తున్న ఈ సమయంలో ఇంటిపోరుతో ఇబ్బందులు పడుతున్న బిఆర్ఎస్ భవితవ్యంపై ఆ పార్టీలోని నాయకులే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎవ్వరూ తగ్గేదేలే అన్నట్లున్నారు..! బిల్లు ఆమోదం కోసం ఎందాకైనా వెళ్తామంటోంది తెలంగాణ ప్రభుత్వం. రాష్ట్రపతిని కలిసి విజ్ఞప్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఆగస్ట్ 5 నుంచి 7 వరకు ఢిల్లీ వేదికగా రేవంత్ బృందం కార్యాచరణ అమలు చేయనుంది. సామ-దాన-భేద దండోపాయం ద్వారా బీసీ రిజర్వేషన్లను సాధిస్తామంటున్నారు ప్రభుత్వ పెద్దలు. మీరేంటి బీసీల కోసం పోరాడేది.. అసలు పోరాటమంటే ఏంటో చూపిస్తామంటోంది బీఆర్ఎస్. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్రపతిని కలుస్తామంటున్నారు కారుపార్టీ నేతలు. ఢిల్లీ రావాలని కేసీఆర్‌ను నేతలు కోరగా.. సరే వెళ్లి కలుద్దామని చెప్పినట్లు తెలుస్తోంది. ఆతర్వాత కూడా ఫలితం లేకపోతే.. మున్ముందు ఇంకాస్త దూకుడుగా ముందుకెళ్తామంటున్నారు నేతలు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలాడుతోందని.. దమ్ముంటే కార్పొరేషన్ చైర్మన్లు బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటు బీజేపీ నేతలు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వంపై కన్నెర్ర చేస్తున్నారు. అది %దీజ% బిల్లు కాదు.. ముస్లిం రిజర్వేషన్ బిల్లు అంటున్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముస్లింలకు కేటాయించిన 10శాతం రిజర్వేషన్లను తొలగిస్తేనే బిల్లుకు మద్దతిస్తామంటున్నారు. ఎమ్మెల్సీ కవిత సైతం బీసీ బిల్లు సాధన కోసం పోరుకు సిద్ధమయ్యారు. ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు. గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉన్న అర్డినెన్స్ అంశంపై ప్రభుత్వం సుప్రీంకోర్టు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. బీసీ బిల్లు సాధన విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారు కవిత. మొత్తంగా%౯% ఓవర్ టు ఢిల్లీ అంటున్నాయి తెలంగాణలోని పొలిటికల్ పార్టీలు. మరి పార్టీల ఒత్తిడితో కేంద్రం దిగొస్తుందా..? బిల్లుకు ఆమోదం తెలుపుతుందా..? అన్నది చూడాలి.

## కాళేశ్వరంపై నివేదికను అందజేసిన పి.సి ఘోష్..



**హైదరాబాద్, జులై :** కాళేశ్వరం ప్రాజెక్టులో చోటు చేసుకున్న అవినీతిపై విచారించిన పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. నివేదికను షీల్డ్ కవర్‌లో ప్రభుత్వానికి అందజేశారు కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్. బీఆర్‌కే భవన్‌కు వెళ్లి.. నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదికను అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలు, అవినీతిపై 15 నెలల పాటు విచారణ జరిపారు జస్టిస్ పీసీ ఘోష్. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి పూర్తి విచారణ చేశారు. కమిషన్ అందించిన నివేదికను రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి అందజేయనున్నారు రాహుల్ బొజ్జా. కమిషన్ తన నివేదికలో ఏం పేర్కొంది.. ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

## ఇక.. పూడికతీత పనుల్లో హైడ్రా..



**హైదరాబాద్ సిటీ:** నగరంలోని నాలాలు, క్యాచ్‌పిట్లు, కల్వర్టుల్లోని చెత్తను హైడ్రా బృందాలు తొలగిస్తున్నాయి. హైడ్రా డీఆర్ఎఫ్ (డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్), ఎంఈటీ (మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్స్) బృందాలు నిరంతరాయంగా నాలాల్లో చెత్తను తొలగిస్తున్నాయి. కల్వర్టులు, క్యాచ్‌పిట్లు, వరద కాలువల వద్ద లారీల కొద్దీ పూడిక బయట పడుతోంది. అల్వాల్‌లోని బృందావన్ కాలనీ కల్వర్టులో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, సిల్ట్‌ను తొలగించడంతో వరద నీరు సాఫీగా వెళ్తోంది. బుల్కాపూర్ నాలాలో దశాబ్దాలుగా పేరుకుపోయిన సిల్ట్‌తో పాటు, చెత్త తొలగించే పనులు కొనసాగుతున్నాయి. టోలిచౌకీ( ప్రాంతంలోని హకీంపేట, హఫీజ్‌బాబానగర్, సాబాజ్‌కాలనీ అయేషా మసీద్ రోడ్డు తదితర ప్రాంతాల్లో టన్నుల కొద్దీ చెత్త బయట పడుతోంది. బోరబండ( పెద్దమ్మనగర్‌లో వర్షం పడితే నీరు రహదారులను ముంచెత్తేది. సిల్ట్ తొలగించడంతో నీరు సాఫీగా పోతోంది. కూడికుంట లేక్ ఔట్ లెట్‌లో పేరుకుపోయిన చెత్తను కూడా హైడ్రా బృందాలు తొలగించాయి.

## గొర్రెల పంపిణీ కుంభకోణం..

**చోట్ల ఈడీ సోదాలు**

**నాటి మంత్రి ఓఎస్డీ కల్యాణ్ ఇంట్లో తనిఖీలు.. కీలక పత్రాలు స్వాధీనం**

**అధికారులు, బ్రోకర్ల ఇళ్లలోనూ సోదాలు**



**హైదరాబాద్,జూలై :** గొర్రెల పంపిణీ కుంభకోణంలో మనీలాండరింగ్ కోణంలో విచారణ ప్రారంభించిన ఈడీ అధికారులు బుధవారం హైదరాబాద్‌లో ఎనిమిది చోట్ల సోదాలు నిర్వహించారు. పశు సంవర్ధక శాఖ అధికారులు, వారి కార్యాలయాలు, దళారులు, గతంలో అరెస్టయిన వ్యక్తుల ఇళ్లతో పాటు నాటి మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్డీ కల్యాణ్ ఇంట్లోనూ ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల మేర కుంభకోణం జరిగిందంటూ గతంలోనే కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు అప్పట్లోనే 17మందిని అరెస్టు చేశారు. ఏసీబీ కేసు ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో నిరుడు జూన్‌లో ఈసీఐఆర్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు) నమోదు చేసిన ఈడీ అధికారులు ఇప్పటికే పలువురు అనుమానితులను పిలిపించి సుదీర్ఘంగా విచారించారు. కోట్లలో డబ్బు చేతులు మారడం, ఇతర రాష్ట్రాలకు లింకులు ఉండటంతో ఈడీ అధికారులు నిశితంగా విచారణ చేపట్టారు. బుధవారం ఈడీ అధికారులు 'తెలంగాణ స్టేట్ షీప్ అండ్ గోట్ డెవల్‌పమెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్' మాజీ డైరక్టర్ రామచంద్ర నాయక్, ఈక్రముద్దీన్, మొయినుద్దీన్ ఇళ్లల్లో సోదాలు జరిపి కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. దిల్‌సుక్‌నగర్‌లోని తలసాని మాజీ ఓఎస్డీ కల్యాణ్ ఇంట్లో సోదా లు చేపట్టిన ఈడీ అధికారులు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కుంభకోణం సూత్రధారి ఎవరు? మాజీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి పాత్ర ఏమిటి? గొర్రెల యూనిట్లను మోటార్ సైకిళ్లు, ఆటోల్లో తరలించారని బిల్లులు పెట్టినా ఏ విధంగా మంజూరు చేశారు? ఆడిటింగ్ ఎందుకు జరగలేదు? అనే విషయాలపై ఈడీ అధికారులు ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. గొర్రెల పంపిణీ పథకంలో రాష్ట్ర నిధులతో పాటు కేంద్రానికి చెందిన (ఎన్‌సీడీసీ) నిధులను కూడా వాడిన నేప?థ్యంలో ఈడీ అధికారులు పలు అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

## ఆ ఆర్జేసీ పోస్టులెక్కడ

**రాష్ట్ర విభజన తర్వాత దేవాదాయ శాఖకు నాలుగు ఆర్జేసీ పోస్టుల మంజూరు**

**భర్తీ అయింది ఒక్కటే.. పత్తా లేని మిగతా పోస్టులు**

**పదోన్నతులతో పోస్టుల భర్తీకి జేఏసీ డిమాండ్**



**హైదరాబాద్, జూలై :** దేవాదాయ శాఖలో ఏళ్లుగా పోస్టులు, స్టింగ్‌ల పంచాయితీ సాగుతోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత తెలంగాణ దేవాదాయ శాఖకు ఒక కమిషనర్, మూడు అడిషనల్ కమిషనర్(ఏడీసీ), 4 రీజినల్ జాయింట్ కమిషనర్(ఆర్జేసీ)తోపాటు డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్ స్థాయి పోస్టులు మంజూరయ్యాయి. ఈ పోస్టులు అత్యంత కీలకం. అయితే పైస్థాయిలో ఉండే పోస్టుల్లో కమిషనర్/డైరెక్టర్, ఏడీసీలు మినహా... తర్వాతి స్థానంలో ఉండే ఆర్జేసీ పోస్టులకు సంబంధించి దశాబ్దకాలంగా ఎలాంటి స్పష్టత లేకుండాపోయింది. వేములవాడ, భద్రాచలం, యాదగిరి గుట్ట ఆలయాలకు ఈవోలుగా ఆర్జేసీ స్థాయి అధికారులు ఉండాలి. నాలుగు ఆర్జేసీ పోస్టుల్లో ఒక ఆర్జేసీ(పరిపాలన) పోస్టు భర్తీ కాగా ఐదేళ్లుగా ఒక్కరే ఇన్‌చార్జి హోదాలో కొనసాగుతున్నారు. వేములవాడ, భద్రాచలం, యాదగిరి గుట్ట ఆర్జేసీ క్యాడర్ ఆలయాలు. ఇప్పటి వరకు ఈ ఆలయాలకు ఆర్జేసీ స్థాయి అధికారుల నియామకం జరగలేదు. వేములవాడకు మొన్నటి దాకా డీసీ క్యాడర్ అధికారిని ఈవోగా కొనసాగించగా... ఇటీవలే రెవెన్యూ నుంచి ఆర్డీవోను డిప్యుటేషన్‌పై తీసుకుని బాధ్యతలు అప్పగించారు. భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయానికి కూడా ఆర్డీవో.. ఈవోగా కొనసాగుతున్నారు. కాగా భద్రాచలం ఈవో మంగళవారం పదోన్నతి పొందారు. యాదగిరిగుట్టకు తొమ్మిదేళ్లు ఈవోగా పనిచేసిన గీతారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బాధ్యతల నుంచి తప్పుకున్నారు. కొత్త ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దేవాదాయ శాఖ కమిషనర్/డైరెక్టర్ గుట్ట ఈవోగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇక దేవాదాయ శాఖలోకి ఇతర విభాగాల నుంచి డిప్యుటేషన్ల రద్దు, సీనియార్టీ సమీక్షించి అర్హులందరికీ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఇటీవల జేఏసీ సమావేశంలో చర్చించింది. విషయం దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకటరావు దృష్టికి వెళ్లగా వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నెల రోజులైనా సమావేశం ఏర్పాటు చేయకపోవడం, సమస్యల పరిష్కారానికి సమీక్షలు జరపకపోవడాన్ని సిబ్బంది తప్పుబడుతున్నారు.

## అజారుద్దీన్ కే అవకాశం...

**హైదరాబాద్, జూలై 31:**హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనేది హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో ఇక్కడ బైపోల్ రాగా.. అధికార కాంగ్రెస్ నుంచి ఎవరు పోటీ చేస్తారనే విషయం ఆసక్తిగా మారింది. ఈ నేపథ్యంలో ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ పార్టీ దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ అభ్యర్థి ఎంపికపై ఓ క్లారిటీ ఇచ్చారు. స్థానిక వ్యక్తికే టికెట్ ఇస్తామని ప్రకటించారు. ఈ ఉప ఎన్నికకు కాంగ్రెస్ నుంచి పలువురి పేర్లు చర్చల్లో ఉన్నాయి. గతంలో ఇదే స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన భారత మాజీ క్రికెటర్, సీనియర్ కాంగ్రెస్ నేత మహ్మద్ అజారుద్దీన్ , దివంగత నేత పీజేఆర్ కూతురు విజయారెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన రోహిన్‌రెడ్డి, నవీన్ యాదవ్, నాంపల్లి నుంచి పోటీ చేసి ఓడిపిపోయిన ఫిరోజ్ ఖాన్ తదితరులు రేసులో ఉన్నారు. తాజాగా, కాంగ్రెస్ మైనారిటీ ప్రతినిధులు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ను కలిశారు. కేబినెట్‌లో మైనారిటీలకు ప్రాతినిధ్యం లేనందున.. కనీసం ఈ



ఉప ఎన్నిక టికెట్‌ను తమ వర్గానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో వారు అజారుద్దీన్ పేరును బలంగా బలపరిచినట్లు సమాచారం. ఈ విజ్ఞప్తిని పీసీసీ చీఫ్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లగా.. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అజారుద్దీన్ వైపే అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయమై తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌లు సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తున్నట్లు తెలిసింది. అభ్యర్థిగా అజారుద్దీన్ పేరును ఫిక్స్ అయ్యారని.. అధికారికంగా ప్రకటించటం ఒక్కటే మిగిలి ఉందని కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. కాగా, ఈ నిర్ణయంపై ఫిరోజ్ ఖాన్ అసహనం వ్యక్తం చేశారు. ఇవాళ మీడియాతో మాట్లాడిన ఆయన.. గెలిచే వారికే అవకాశం ఇవ్వాలని అన్నారు. స్థానికులకే టికెట్ ఇస్తామనటం సరికాదన్నారు. రాహుల్, ప్రియాంక ఎక్కడ్నుంచి ఎంపీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారో ఓసారి తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. కాగా, ఈ ఉప ఎన్నికను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. హైదరాబాద్‌లో కాంగ్రెస్ బలాన్ని చూపించడానికి, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇది ఒక బలమైన సంకేతంగా కాంగ్రెస్ భావిస్తుంది. ఈ ఉప ఎన్నిక ఫలితం తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించనుందని.. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ భావిస్తోంది. బీజేపీ సైతం జూబ్లీహిల్స్ బైపోల్‌లో విజయం సాధించి సత్తా చాటాలని ఉవ్విలూరుతోంది.

## వస్తానంటున్న ... రాజాసింగ్

**హైదరాబాద్, జూలై 31:**ఇటీవల బీజేపీకి రాజీనామా చేసి వార్తల్లో నిలిచిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వరుసగా స్వామీజీలను దర్శించుకుంటున్నారు. ఈ రోజు శంఖేశ్వర్ భవన్‌లో కొలువైన పూజ్య ఆచార్య శ్రీ సూరీశ్వర్జీ మహారాజ్ ను దర్శించుకున్నారు. అనంతరం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో రాష్ట్ర-సంత్ శ్రీ లలితప్రభ జీ, శ్రీ చంద్రప్రభ జీని సైతం దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. వీరి ఆశీర్వాదంతో సమాజం, దేశ సేవ చేయాలనే తన సంకల్పానికి మరింత శక్తి లభిస్తుందన్నారు. ఈ వివరాలను రాజాసింగ్ తన ట్విట్టర్ ఖాతాలో షేర్ చేశారు. అయితే.. రాజాసింగ్ వరుసగా స్వామీజీలను కలిసి ఆశీర్వాదాలు తీసుకుంటుండడం హాట్ టాపిక్ గా మారింది. బీజేపీకి రాజీనామా చేసిన తర్వాత ఆయన ఏ పార్టీలోనూ ఇంత వరకు చేరలేదు. భవిష్యత్ కార్యాచరణపై ఆయన త్వరలోనే నిర్ణయం ప్రకటిస్తారని.. ఈ నేపథ్యంలోనే స్వామీజీలను కలిసి ఆశీర్వాదాలు తీసుకుంటున్నారన్న చర్చ సాగుతోంది. 2014, 18, 23 ఎన్నికల్లో బీజేపీ నుంచి గోషామహల్ నియోజకవర్గం ఎన్నికల బరిలో దిగిన రాజాసింగ్ హ్యాట్రిక్ విజయాలు అందుకున్నారు. 2018-23 మధ్య ఆయన ఓ సారి పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. ఓ వర్గంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్న విమర్శల నేపథ్యంలో హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే.. గత అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు ఆయనను తిరిగి పార్టీలోకి తీసుకున్నారు. సస్పెన్షన్ ఎత్తివేసి మళ్లీ గోషామహల్ నుంచి పార్టీ అభ్యర్థిగా బరిలోకి దించింది బీజేపీ. ఆ ఎన్నికల్లోనూ ఆయన విజయం సాధించారు. బీజేపీ నుంచి 2023లో తెలంగాణలో గెలిచిన



ఎమ్మెల్యేలందరిలో రాజాసింగ్ మాత్రమే పార్టీలో సీనియర్. అత్యధిక సార్లు ఎమ్మెల్యేగా గెలిచింది కూడా ఆయనే. ఈ నేపథ్యంలో బీజేపీ శాసనసభా పక్ష నేత పదవి తనకు ఖాయమని రాజాసింగ్ భావించారు. కానీ పార్టీ హైకమాండ్ మాత్రం మహేశ్వరరెడ్డికి అవకాశం ఇచ్చింది. అనంతరం వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ ఎంపీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగాలని ఆశించారు. కానీ మాధవిలతను అక్కడి నుంచి పోటీకి దించింది బీజేపీ హైకమాండ్. ఈ రెండు విషయాల్లో తీవ్ర మనస్థాపానికి గురైన రాజాసింగ్.. పార్టీ పెద్దలను టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తూ వచ్చారు. ముఖ్యంగా రాష్ట్రంలో అగ్రనేతలు అని చెప్పుకునే వారే పార్టీ ఎదగకపోవడానికి కారణమని ధ్వజమెత్తారు. ఈ క్రమంలో పార్టీ అధ్యక్షుడిగా రామ్ చందర్ రావును నియమించిన రోజే ఆయన రాజీనామా చేశారు. అయితే.. పార్టీ రాష్ట్ర నేతలపై దుమ్మెత్తి పోస్తున్న రాజాసింగ్.. మోదీ, అమిత్ షాలపై మాత్రం పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. దీంతో ఆయన మళ్లీ బీజేపీలోకి ఎంట్రి ఇచ్చే అవకాశం ఉందన్న చర్చ కూడా సాగుతోంది.

## సాగునీటి కోసం రైతుల అందోళన

**నల్గొండ:**నల్లగొండ జిల్లా పరిధిలోని తిప్పర్తి మండల కేంద్రంలో.. సాగునీటి కోసం రైతులు ఆందోళన చేపట్టారు. నార్కెట్ పల్లి - అద్దంకి హైవేపై కూర్చొని నినాదాలు చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి లక్షలాది క్యూసెక్కుల నీరు కిందకు విడుదల చేస్తున్నారని.. జిల్లాలోని ఏఎంఆర్పీ ఉదయ సముద్రం ప్రాజెక్టు పరిధిలో నీటిని విడుదల చేయడం లేదంటూ.. రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బోరు బావుల కింద వరి నారు మల్లు పోసుకున్నామని.. పానగల్ లోని ఉదయ సముద్రం ప్రాజెక్టు కింద %ణ%-40 కెనాల్ సహా మిగతా కెనాల్స్ కి పూర్తిస్థాయిలో సాగునీటిని విడుదల చేయాలని ఈ సందర్భంగా రైతులు డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న రైతులకు.. %దీ=గా, జూపీ% నాయకులు మద్దతు పలికారు. పోలీసులు చేరుకుని.. రైతులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు. ఈ సందర్భంగా.. నార్కెట్ పల్లి - అద్దంకి హైవేపై కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## నీళ్లలో కొట్టుకుపోతున్న వారిని కాపాడే సాధనం

**అదిలాబాద్:**నీళ్లలో కొట్టుకుపోయే లేదా మునిగిపోతున్న వ్యక్తులను ఒడ్డుపై నుంచే కాపాడే పరికరం ఆదిలాబాద్ జిల్లాలో అందుబాటులోకి వచ్చింది. రెస్క్యూ కంట్రోల్ రిమోట్ లైఫ్ బాయ్ పేరుతో పిలిచే ఈ పరికరం ఎన్డీఆర్ఎఫ్ చేతిలో ఉంది. ఆదిలాబాద్ జిల్లా ఫైర్ సేఫ్టీ అధికారులు బుధవారం మావల చెరువులో మాక్ డ్రిల్లు నిర్వహించారు. ప్రమాదవశాత్తు ఎవరైనా నీటిలో పడితే ఈ పరికరాన్ని నీటిలోకి పంపిస్తారు. దాన్ని పట్టుకుని బాధితుడు ఒడ్డుకు చేరుతాడు..

సినిమా



# సూరికి టైమ్ ఇచ్చిన పవన్ కళ్యాణ్?




ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సినిమాల్లో రావాల్సినవి రెండే ఉన్నాయి. ఓజీ షూటింగ్ పూర్తి చేసుకుని సెప్టెంబర్ 25 రిలీజ్ కు రెడీ అవుతోంది. ఉస్తాద్ భగత్ సింగ్ చివరి దశలో ఉంది. వారం లోపే గుమ్మడికాయ కొట్టేలా ఉన్నారు. హరిహర వీరమల్లు పార్ట్ 1 ఫలితం చూశాక రెండో భాగం మీద ఆశలు సన్నగిల్లాయి. ఒకవేళ నిర్మాత ఏఎం రత్నం, దర్శకుడు జ్యోతికృష్ణలు పూనుకున్నా ఫ్యాన్సే వద్దనేలా ఉన్నారు. వీటి సంగతి పక్కనపెడితే పవన్ ఎప్పుడో కమిట్ మెంట్ ఇచ్చిన మూవీ మరొకటి ఉంది. నిర్మాత రామ్ తాళ్ళూరితో సురేందర్ రెడ్డి దర్శకత్వంలో అఫీషియల్ ప్రకటన వచ్చి ఏళ్ళు గడిచిపోయాయి. తర్వాత అప్డేట్ లేదు. తాజా సమాచారం మేరకు ఇది కూడా లైన్ లోకి వస్తోందట. అయితే సురేందర్ రెడ్డి ముందు చెప్పిన కథకు ఎక్కువ డేట్స్, భారీ బడ్జెట్ అవసరం ఉండటంతో దాన్ని పక్కనపెట్టేసి ఒక తమిళ రీమేక్ ని పవన్ సూచించినట్టు ఒక గాసిప్ ఇండస్ట్రీ వర్గాల్లో తిరుగుతోంది. రాజకీయంగా తానున్న బిజీలో ఎక్కువ స్ట్రెయిట్ ఫిలింస్ చేయలేనని, వేగంగా పూర్తయ్యే ఛాన్స్ ఉన్న రీమేకుల మీద దృష్టి పెట్టడం తప్ప వేరే ఆప్షన్ లేదని సూరికి చెప్పినట్టుగా వినికిడి. ఏజెంట్ తో దారుణమైన డిజాస్టర్ మూటగట్టుకున్న సురేందర్ రెడ్డికి ఎస్ అనడం మినహా మరో మార్గం ఉండదు. ఎందుకంటే పవన్ తో చేయడానికి వచ్చిన లైఫ్ టైం అపర్చునిటీ ఇది. ప్రస్తుతానికి ఇదంతా గాసిప్ స్టేజిలోనే ఉంది. ఇంకా నిర్ధారణగా తెలియలేదు. రామ్ తాళ్ళూరికి సినిమా అయిదారేళ్లుగా పవన్ కళ్యాణ్ పెండింగ్ లో పెడుతూ వస్తారు. కథ దర్శకుడి కాంబో కుదరక ఇలా లేట్ అవుతూ వచ్చింది.

# హిందీ సినిమా కష్టం..!



ఒకప్పుడు కోలీవుడ్ టాప్ డైరెక్టర్లలో ఒకడిగా ఉండేవాడు మురుగదాస్. తమిళంలో అయన రూపొందించిన రమణ, గజిని, కత్తి, తుపాకి సినిమాలు మామూలు హిట్లు కాదు. 'రమణ' తెలుగులోకి 'ఠాగూర్' పేరుతో రీమేక్ అయి ఇక్కడ ఇండస్ట్రీ హిట్ అయింది. 'గజిని' తెలుగులోకి అనువాదమై ఇక్కడా బ్లాక్ బస్టర్ అయింది. హిందీలో మురుగదాసే డైరెక్ట్ చేయగా.. అక్కడా భారీ విజయాన్నందుకుంది. దీంతో ఇటు తెలుగులో, అటు హిందీలోనూ అయనకు అభిమానులు ఏర్పడ్డారు. తెలుగులో తర్వాత మెగాస్టార్ చిరంజీవితో మురుగదాస్ తీసిన 'స్టాలిన్' ఓ మోస్తరు ఫలితాన్నందుకుంది. ఐతే గత కొన్నేళ్లుగా మురుగదాస్‌కు అస్సలు కలిసి రావడం లేదు. తెలుగులో 'స్పైడర్', హిందీలో 'సికందర్' దారుణమైన ఫలితాన్నందుకున్నాయి. తమిళంలో దర్బార్ కూడా సరిగా ఆడలేదు. 'సికందర్' రిజల్ట్ చూశాక మురుగదాస్ పనైపోయిందని తేల్చేశారంతా. ఐతే తమిళంలో శివకార్తికేయన్ హీరోగా రూపొందిస్తున్న 'మదరాసి'తో బౌన్స్ బ్యాక్ అవుతానని ధీమాగా ఉన్నాడు మురుగ. ఈ సందర్భంగా అయన ఒక ఇంటర్వ్యూలో తమిళేతర భాషల్లో అనుకున్నంతగా తాను సక్సెస్ రాకపోవడంపై మాట్లాడారు. తాను వేరే భాషలకు, ముఖ్యంగా హిందీకి వెళ్తే సినిమా తీయడంలో హ్యాండీక్యాప్డ్ అయిపోతానని చెప్పాడు. "నా మాతృభాషలో సినిమాలు తీయడం నాకు సులువు. ఇక్కడి వారికి ఎలాంటి కథ నచ్చుతుందో నాకు తెలుసు. సోషల్ మీడియాలో వైరల్ అయ్యే క్యాప్షన్ల మీదా నాకు అవగాహన ఉంది. ఇక్కడి యువత అభిరుచులేంటో తెలుసు. కానీ వేరే భాషలకు వెళ్తే కష్టం. తెలుగు వరకు కొంత పర్వాలేదు. కానీ హిందీ సంగతి వేరు. నేను స్క్రిప్టు ఇస్తాను. వాళ్లు దాన్ని ఇంగ్లిష్‌లోకి, తర్వాత హిందీలోకి అనువదిస్తారు.

# బాక్సాఫీస్ చూపు 'కింగ్డమ్' వైపు



భారీ అంచనాలతో కింగ్డమ్ థియేటర్లలో అడుగు పెట్టేసింది. యుఎస్ ప్రీమియర్ షోల నుంచి మంచి రిపోర్టులు రావడం శుభ పరిణామం. ఇండియాలో ఏడు గంటల నుంచి ప్రీమియర్లు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో మధ్యాన్నానికి క్లారిటీ వచ్చేస్తుంది. తక్కువ టైం ఉన్నా సరే ఎక్కువ ప్రమోషన్లు చేసుకోవడంలో టీమ్ సక్సెసయ్యింది. ముఖ్యంగా ట్రైలర్ కట్ ని డిజైన్ చేసిన తీరు అంచనాలు పెంచింది. ఏదో రెగ్యులర్ మూవీ అనిపించకుండా ఇంటెన్స్ డ్రామా క్రియేట్ చేశారన్న అభిప్రాయం ఆడియన్స్ లో కలిగింది. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా అడ్వాన్స్ బుకింగ్స్ లోనే ట్రెండ్ చూపించడం సాధ్యమయ్యింది. ప్రీమియర్లతో అర మిలియన్ దాటేసిన కింగ్డమ్ ఒకవేళ పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే మాత్రం రెండు వారాల పాటు వసూళ్లను కొల్లగొట్టేయొచ్చు. హరిహర వీరమల్లు ఫలితం తేలిపోయిన నేపథ్యంలో ఇప్పుడు అందరి కళ్ళు దీని మీదే ఉన్నాయి. థియేటర్ ఆక్యుపెన్సీలు అంతంత మాత్రంగా ఉన్న పరిస్థితిలో విజయ్ దేవరకొండ తిరిగి హౌస్ ఫుల్స్ పెడతాడనే అభిప్రాయం బయ్యర్ వర్గాల్లో బలంగా ఉంది. గత ఫ్లాపుల ప్రభావం లేకుండా విజయ్ దేవరకొండకు గౌతమ్ తిన్ననూరి, అనిరుధ్ రవిచందర్ అండగా నిలబడ్డారు. దానికి తోడు సితార ఎంటర్ టైన్మెంట్స్ మార్కెటింగ్ చాలా ప్లస్ అయ్యింది. సరిగ్గా పధ్నాలుగు రోజుల టైం కింగ్డమ్ కు ఉంది. అగస్ట్ 14 కూలీ, వార్ 2 వచ్చేనాటికి వాతావరణం మారిపోతుంది. జూనియర్ ఎన్టీఆర్, రజనీకాంత్ ల మీదకు ఫోకస్ షిఫ్ట్ అయిపోతుంది. ఎంత పాజిటివ్ టాక్ వచ్చినా సరే కింగ్డమ్ ఆలోగానే గరిష్టంగా వసూళ్లు రాబట్టేయాలి. టాక్ బాగుంటే బ్రేక్ ఈవెన్ తో లాభాలు కూడా పెద్ద కష్టమేమీ కాదు. వంద కోట్ల గ్రాస్ వస్తే ఈజీగా గట్టెక్కొచ్చు.

# రాజమౌళి టార్గెట్ పుట్టినరోజు కాదు




ఇంకో పది రోజుల్లో అగస్ట్ 9 మహేష్ బాబు పుట్టినరోజు రానుంది. అభిమానులు సహజంగానే ఎస్ఎస్ఎంబి 29 అప్డేట్ గురించి ఎదురు చూస్తారు. కానీ ఈసారి ఎలాంటి ప్రమోషనల్ కంటెంట్ ఉండదని రెండు రోజుల క్రితమే క్లారిటీ వచ్చేయడంతో అతడు రీ రిలీజ్ తోనే సర్దుకోక తప్పదు. దానికి అనుగుణంగానే ఫ్యాన్స్ ఓ రేంజ్ లో దానికి పబ్లిసిటీ ఇస్తున్నారు. చూస్తుంటే స్ట్రెయిట్ సినిమా రేంజ్ లో హడావుడి జరగడం ఖాయమే. ఖలేజా రికార్డులను టార్గెట్ గా పెట్టుకున్న వైనం సోషల్ మీడియాలో కనిపిస్తోంది. ఇదిలా ఉంచితే అసలు రాజమౌళి మహేష్ బర్త్ డేని ఎందుకు సీరియస్ గా తీసుకోలేదనే పాయింట్ కొద్దాం. నిజానికి జక్కన్న మనసులో ఇప్పట్లో ఎలాంటి అప్డేట్ ఇచ్చే ఉద్దేశంలో లేదట. ఎలాగూ 2027 రిలీజ్ కాబట్టి కావాలంటే వచ్చే సంవత్సరం మహేష్ పుట్టినరోజుకి టీజర్ వదలొచ్చనే ప్లానింగ్ లో ఉన్నారట. ఇప్పటిదాకా కనీసం పూజా కార్యక్రమాల వీడియో కూడా బయటికి రాలేదు. ఎందురయ్యా అంటే ఎస్ఎస్ఎంబి 29 కోసం పలు అంతర్జాతీయ సంస్థలు కొలాబరేషన్ కోసం ప్రయత్నిస్తున్నాయి. వాటితో డీల్స్ చేసుకుని హాలీవుడ్ కంపెనీ టైఅప్ ద్వారా ఆస్కార్ మార్గాలు మరింత సుగమం చేసుకోవాలనేది రాజమౌళి మాస్టర్ ప్లాన్. అది ఖరారు అయ్యే దాకా అఫీషియల్ గా టీమ్ నుంచి ప్రెస్ మీట్లు వగైరాలు ఉండవు. అందుకే దుర్గా ఆర్ట్స్ బ్యానర్ మీదే ఈ ప్యాన్ ఇండియా మూవీ రూపొందుతున్నా ఇప్పటిదాకా ఒక పోస్టర్ కానీ ప్రొడక్షన్ హౌస్ తరఫున ఒక ట్విట్టర్ హ్యాండిల్ కానీ మొదలుపెట్టలేదు. పార్ట్ నర్స్ అందరూ లాకయ్యాక అప్పుడు ఒక గ్రాండ్ ఈవెంట్ ద్వారా మొత్తం వివరాలు వెల్లడిస్తారు. అప్పటిదాకా ఫ్యాన్స్ కి లాంగ్ వెయిటింగ్ తప్పదు.

# సర్దార్ కష్టాలు చూస్తే జాలేస్తుంది



బాలీవుడ్ లో ఇప్పుడు మినిమమ్ గ్యారెంటీ హిట్స్ ఉన్న హీరో అజయ్ దేవగన్. బడ్జెట్, జానర్ ఎంతైనా, ఏదైనా పెట్టుబడిని సేఫ్ గా ఇవ్వగలుగుతున్నాడు. అలాంటి స్టార్ హీరో కొత్త సినిమాకు కష్టాలు రావడమంటే విచిత్రమేగా. ఆగస్ట్ 1 అంటే ఇంకో రెండు రోజుల్లో సన్నాఫ్ సర్దార్ 2 విడుదల కాబోతోంది. మొదటి భాగం మన సునీల్ మర్యాదరామన్నకు రీమేక్. ఇప్పుడీ సీక్వెల్ పూర్తిగా కొత్త కథతో రాసుకున్నారు. సర్దార్ విదేశాలకు వెళ్తే ఏమవుతుందని పాయింట్ మీద రూపొందించారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించింది. ట్రైలర్ మీద ఆశించిన స్పందన రాకపోగా ట్రోలింగ్ కు గురయ్యింది. ఇదిలా ఉండగా సన్నాఫ్ సర్దార్ 2కి దేశవ్యాప్తంగా థియేటర్ల కొరత ఎదురయ్యిందట. ఎందుకంటే అయిదు వందల కోట్ల వైపు పరుగులు పెడుతున్న సైయారా బాక్సాఫీస్ వద్ద ఇంకా స్ట్రాంగ్ గా ఉండటంతో ఎగ్జిబిటర్లు మూడో వారంలోనూ దాన్ని కొనసాగించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇంకోవైపు యానిమేషన్ మూవీ మహావతార్ నరసింహ అనూహ్యంగా పికప్ అయిపోయి భాషతో సంబంధం లేకుండా అన్ని రాష్ట్రాల్లో రికార్డు వసూళ్లు రాబడుతోంది. దీన్ని తీసేయడానికి డిస్ట్రిబ్యూటర్లు ఇష్టపడటం లేదు. దక్షిణాదిలో విజయ్ దేవరకొండ కింగ్డమ్ వల్ల మల్టీప్లెక్సుల్లోనూ అవసరమైన స్క్రీన్లు దొరకడం లేదు. ఇవన్నీ ఒక ఎత్తైతే సన్నాఫ్ సర్దార్ 2కి బజ్ లేకపోవడం గమనించిన నిర్మాతలు మొదటి రోజే టికెట్ల మీద 50 శాతం డిస్కౌంట్ ప్రకటించారు. కాకపోతే రెండు కొంటేనే ఈ ఆఫర్ వర్తిస్తుంది. సింపుల్ గా చెప్పాలంటే వన్ ప్లస్ వన్ అన్నమాట. ఇంకో ట్విస్ట్ ఏంటంటే సన్నాఫ్ సర్దార్ 2 తో పాటుగా త్రిప్తి డిమ్రి ధడక్ 2ని పెద్ద ఎత్తున రిలీజ్ చేస్తున్నారు. మూలిగే నక్క మీద తాటిపండు పడటం అంటే ఇదే. దెబ్బకు అజయ్ దేవగన్ బొమ్మకు ఇండియా వైడ్ కేవలం వెయ్యి స్క్రీన్లే దొరికాయని ముంబై టాక్. అదిరిపోయిందనే పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే తప్ప సన్నాఫ్ సర్దార్ 2 గట్టెక్కడం కష్టమని విశ్లేషకుల మాట.

# మాస్ జాతర రాకలో మార్పుంటుందా ?



మాస్ మహారాజా రవితేజ మాస్ జాతర అగస్ట్ 27 విడుదల కాబోతున్న సంగతి తెలిసిందే. ఆ మేరకు కొన్ని వారాల క్రితమే అధికారిక ప్రకటన ఇచ్చారు. నిజానికి ఇది ఏప్రిల్ లో రావాల్సిన సినిమా. పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. ఒకసారి కాంపిటీషన్, మరోసారి శ్రీలీల డేట్లు అందుబాటులో లేకపోవడం, ఇంకోసారి పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కావడం ఇలా రకరకాల అడ్డంకులు ఎదురయ్యాయి. ఇటీవలే రవితేజ తండ్రి కాలం చేయడంతో మరోసారి విరామం ఇవ్వాల్సి వచ్చింది. ఊహించని విషాదం కావడంతో మాస్ రాజా సర్దుకోవడానికి కొంత సమయం పడుతుంది. పైగా శ్రీలీల కాల్ షీట్లు లేవట. చేతిలో చూస్తేనేమో నెల రోజులు కూడా టైం లేదు. ఈలోగా ఫస్ట్ కాపీ సిద్ధం చేసి, రీ రికార్డింగ్, సెన్సార్, ప్రీ రిలీజ్ ఈవెంట్, ట్రైలర్ లాంచ్, ప్రమోషన్ వగైరా సవాలక్ష పనులన్నీ చూసుకోవాలి. ఇది తీవ్ర ఒత్తిడికి దారి తీస్తుంది. అసలే సితార బృందం కింగ్డమ్ హడావిడిలో ఉంది. ఓ వారం దాకా దాని వ్యవహారాలు కొనసాగుతాయి. అటుపై నాగవంశీ వార్ 2 తాలూకు డిస్ట్రిబ్యూషన్, థియేటర్ రిలీజ్ వ్యవహారాల మీద దృష్టిపెట్టాలి. పెద్ద మొత్తం కాబట్టి ఆషామాషీగా వేరొకరికి అప్పజెప్పలేరు. ఇంత టైట్ షెడ్యూల్ లో మాస్ జాతర మీద ఫోకస్ పెట్టడం సులభం కాదు. అందుకే ప్రెజర్ తీసుకోకూడదని అనుకుంటున్నారట. అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటన రాలేదు కానీ ఒకవేళ నిజమైతే మాత్రం దసరాకు వెళ్ళాల్సి ఉంటుంది. అయితే ఓజీ, అఖండ 2, కాంతార 2తో పండగ సీజన్ ఆల్రెడీ ప్యాక్ అయ్యి ఉంది. ఎవరైనా తప్పుకుంటే అప్పుడో స్లాట్ తీసుకోవచ్చు. కానీ అంత సులభంగా జరిగేలా కనిపించడం లేదు.



# క్రీడలు



## డబ్బులు కాదు.. ప్రజల మనోభావాలే ముఖ్యం..



క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టించిన ఇండియా-పాకిస్తాన్ మ్యాచ్ రద్దుపై వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ నిర్వాహకులు కీలక వ్యాఖ్యలు చేశారు. కోట్ల రూపాయల ఆదాయాన్ని త్యజించి, ప్రజల మనోభావాలకే పెద్ద పీట వేసినట్లు ప్రకటించారు. భారత్ జట్టు వైదొలగడంతో పాకిస్తాన్‌ను నేరుగా ఫైనల్‌కు పంపిన ఈ నిర్ణయం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. క్రికెట్ అభిమానులకు ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ అంటేనే ఒక పండగ. అలాంటిది, వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025 సెమీ-ఫైనల్ మ్యాచ్‌ను రద్దు చేశారు. భారత్ ఛాంపియన్స్ జట్టు ఆడటానికి నిరాకరించడంతో పాకిస్తాన్ ఛాంపియన్స్ నేరుగా ఫైనల్‌కు దూసుకెళ్లింది. బర్మింగ్‌హామ్‌లో గురువారం జరగాల్సిన ఇండియా ఛాంపియన్స్, పాకిస్తాన్ ఛాంపియన్స్ మధ్య సెమీ-ఫైనల్ మ్యాచ్ రద్దయింది. టీమ్ ఇండియా ఈ మ్యాచ్ ఆడబోమని తేల్చి చెప్పడంతో నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాకిస్తాన్ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. గురువారం ఉదయం, ఇండియన్ స్పాన్సర్ ఈజ్‌మైట్రిప్ సంస్థ ఈ మ్యాచ్ నుండి తప్పుకుంటున్నట్లు ప్రకటించింది. ఉగ్రవాద ఆందోళనల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని, 'ఉగ్రవాదం, క్రికెట్ కలిసి సాగలేవు' అని కంపెనీ వ్యవస్థాపకుడు స్పష్టం చేశారు. ఈ ప్రకటన తర్వాతే మ్యాచ్ రద్దు గురించి పెద్ద చర్చ మొదలైంది. డబ్ల్యూసీఎల్ నిర్వాహకులు ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఇండియా తీసుకున్న నిర్ణయాన్ని గౌరవిస్తున్నామని తెలిపారు. పాకిస్తాన్ జట్టు ఆడటానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని మ్యాచ్‌ను రద్దు చేసినట్లు పేర్కొన్నారు. క్రీడలు స్ఫూర్తినిస్తాయి, సానుకూల మార్పును తీసుకొస్తాయని మేము నమ్ముతాం. అయితే, ప్రజల మనోభావాలకు ఎల్లప్పుడూ గౌరవం ఇవ్వాలి. ఎందుకంటే, మేము చేసే ప్రతి పని మా ప్రేక్షకుల కోసమే. సెమీ ఫైనల్స్ నుండి వైదొలగాలనే ఇండియా ఛాంపియన్స్ నిర్ణయాన్ని మేము గౌరవిస్తున్నాము, అలాగే పోటీ పడటానికి పాకిస్తాన్ ఛాంపియన్స్ సంసిద్ధతను కూడా గౌరవిస్తున్నాము. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని, ఇండియా ఛాంపియన్స్, పాకిస్తాన్ ఛాంపియన్స్ మధ్య మ్యాచ్‌ను రద్దు చేశాము. ఫలితంగా, పాకిస్తాన్ ఛాంపియన్స్ ఫైనల్‌కు వెళు ..ంది" అని ఆ ప్రకటనలో వివరించారు. డబ్ల్యూసీఎల్ 2025లో పాకిస్తాన్‌తో ఆడటానికి భారత్ నిరాకరించడానికి ప్రధాన కారణం రెండు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త రాజకీయ సంబంధాలే. ముఖ్యంగా పహల్గామ్ ఘటన దీనికి దారితీసిందని తెలుస్తోంది. ఇది కొత్తేమీ కాదు. జులై 20న గ్రూప్ స్టేజ్ మ్యాచ్ సమయంలో కూడా యువరాజ్ సింగ్, శిఖర్ ధావన్, సురేష్ రైనా, హర్భజన్ సింగ్, పియూష్ చావ్లా, యూసుఫ్ పఠాన్, రాబిన్ ఉతప్ప వంటి ఆటగాళ్లు ఉన్న ఇండియా ఛాంపియన్స్ జట్టు, పాకిస్తాన్ ఛాంపియన్స్ జట్టుతో తమ గ్రూప్ మ్యాచ్ ఆడటానికి నిరాకరించింది. అప్పుడే ఈ వివాదం మొదలైంది. భారత్ టోర్నమెంట్ నుండి వైదొలగడంతో, పాకిస్తాన్ ఛాంపియన్స్ ఫైనల్‌కు చేరుకుంది. వారు ఇప్పుడు ఆస్ట్రేలియా ఛాంపియన్స్, సౌత్ ఆఫ్రికా ఛాంపియన్స్ మధ్య జరిగే రెండో సెమీ-ఫైనల్ విజేతతో తలపడతారు.

## స్టార్ బౌలర్ పై సౌతాఫ్రికా క్రికెటర్ జోస్యం



భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో చివరి మ్యాచ్ ఉత్కంఠగా మారింది. సిరీస్‌ను సమం చేయాలనే లక్ష్యంతో భారత్ బరిలోకి దిగుతుండగా, ఇంగ్లాండ్ సిరీస్‌ను గెలుచుకోవాలని చూస్తోంది. ఈ కీలక మ్యాచ్‌లో భారత పేసర్ మహ్మద్ సిరాజ్ అద్భుత ప్రదర్శన చేస్తాడని దక్షిణాఫ్రికా దిగ్గజం డెల్ స్టెయిన్ జోస్యం చెప్పాడు. భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో చివరి మ్యాచ్ ఉత్కంఠగా మారింది. సిరీస్‌ను సమం చేయాలనే లక్ష్యంతో భారత్ బరిలోకి దిగుతుండగా, ఇంగ్లాండ్ సిరీస్‌ను గెలుచుకోవాలని చూస్తోంది. ఈ కీలక మ్యాచ్‌లో భారత పేసర్ మహ్మద్ సిరాజ్ అద్భుత ప్రదర్శన చేస్తాడని దక్షిణాఫ్రికా దిగ్గజం డెల్ స్టెయిన్ జోస్యం చెప్పాడు. సిరాజ్ ఐదు వికెట్లు తీస్తాడని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. భారత క్రికెట్ జట్టుకు ఐదవ టెస్ట్ మ్యాచ్ గెలిచి సిరీస్‌ను డ్రాగా ముగించే అవకాశం ఉంది. ఒకవేళ ఈ మ్యాచ్ డ్రా అయినా, ఇంగ్లాండ్ సిరీస్‌ను గెలుచుకుంటుంది. ఈ కీలక పోరు నేడు జూలై 31 నుండి లండన్‌లోని ది ఓవల్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌ను ఉద్దేశించి దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ డెల్ స్టెయిన్ ఒక అంచనా వేశారు. భారత పేస్ బౌలర్ మహ్మద్ సిరాజ్ ఒకే ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు తీస్తాడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మహ్మద్ సిరాజ్ ఇప్పటివరకు ఆడిన 4 టెస్టుల్లో 7 ఇన్నింగ్స్‌లలో మొత్తం 14 వికెట్లు పడగొట్టాడు. బర్మింగ్‌హామ్‌లో జరిగిన రెండో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో సిరాజ్ 6 వికెట్లు తీశాడు. ఈ పర్యటనలో భారత్ గెలిచిన ఏకైక మ్యాచ్ ఇదే. ఆ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా ఆడలేదు. ఐదవ టెస్ట్‌లో కూడా బుమ్రా ఆడే అవకాశం లేదని తెలుస్తోంది. దీంతో సిరాజ్ మరోసారి భారత బౌలింగ్ విభాగానికి నాయకత్వం వహించే అవకాశం ఉంది. డెల్ స్టెయిన్ తన ట్విట్టర్ ఖాతాలో మహ్మద్ సిరాజ్ గురించి అంచనా వేస్తూ.. సిరాజ్ 5వ టెస్ట్‌లో ఫిఫర్ తీస్తాడని రాశారు. ఇది క్రికెట్ అభిమానులలో ఆసక్తిని రేకెత్తించింది. సిరాజ్ ఇటీవల పర్ఫామెన్స్ పరిశీలిస్తే.. నాల్గవ టెస్ట్ లో 30 ఓవర్లలో 4.66 ఎకానమీతో 140 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీశాడు. మూడవ టెస్ట్ లో రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 4 వికెట్లు (2o2) పడగొట్టాడు. రెండవ టెస్ట్ లో మొదటి ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో 1 వికెట్ తీశాడు. మొదటి టెస్ట్ లో 2 వికెట్లు సాధించాడు. జస్ప్రీత్ బుమ్రా ఓవల్‌లో ఆడకపోతే, యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌కు అరంగేట్రం చేసే అవకాశం లభించవచ్చు. అయితే, ఈ పర్యటన ప్రారంభం నుంచీ కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలని డిమాండ్లు వస్తున్నప్పటికీ, అతను నాలుగు మ్యాచ్‌లలో ఆడలేదు. చివరి టెస్ట్‌లో అతనికి తుది ౹౹x లో అవకాశం లభించవచ్చని భావిస్తున్నారు.

## టీమిండియా డూ ఆర్ డై మ్యాచ్?



ప్రస్తుత ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న భారత జట్టు ఐదో టెస్ట్‌కు సిద్ధమైంది. ఇప్పటికే 2-1తో వెనుకబడిన భారత్, సిరీస్‌ను సమం చేయాలంటే ఈ మ్యాచ్ గెలవడం తప్పనిసరి. లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్‌లో జరగనున్న ఈ చివరి టెస్ట్ అందరిలోనూ ఉత్కంఠ రేపుతోంది. భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్ ఇప్పుడు చివరి అంకానికి చేరుకుంది. సిరీస్‌లో ఐదవ టెస్ట్ మ్యాచ్ నేటి నుంచి లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్‌లో ప్రారంభం కానుంది. ఇప్పటికే 2-1 తేడాతో సిరీస్‌లో ఆధిక్యంలో ఉన్న ఇంగ్లాండ్, ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని చూస్తోంది. మరోవైపు, టీమిండియాకు సిరీస్‌ను 2-2తో డ్రాగా ముగించడానికి ఇదే లాస్ట్ ఛాన్స్. ఇరు జట్లు ఈ మ్యాచ్‌ను గెలవడంపై దృష్టి సారించాయి. అయితే, తుది జట్టు సెలక్షన్, ఆటగాళ్ల గాయాలు, అక్కడి వాతావరణం ఈ మ్యాచ్‌ను మరింత ఆసక్తికరంగా మార్చనున్నాయి. భారత జట్టుకు వికెట్ కీపర్ రిషబ్ పంత్ గాయం రూపంలో పెద్ద దెబ్బ తగిలింది. దీంతో ఈ మ్యాచ్‌లో భారత జట్టులో మార్పులు ఖాయం. పంత్ గాయం కారణంగా, యువ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురేల్‌కు తుది టెస్ట్‌లో అవకాశం లభించే అవకాశం ఉంది. ఇంగ్లాండ్ జట్టు కూడా తమ కెప్టెన్ బెన్ స్టోక్స్ సేవలను కోల్పోనుంది. అతను ఫిట్‌గా లేకపోవడంతో, అతని గైర్హాజరీలో ఓలీ పోప్‌కు ఇంగ్లాండ్ పగ్గాలు అప్పగించారు. మ్యాంచెస్టర్ టెస్ట్‌లో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 669 పరుగులు చేసినప్పుడు భారత బౌలింగ్ విభాగం బలహీనంగా కనిపించింది. అరంగేట్రం చేసిన అన్షుల్ కాంబోజ్ తన వేగంతో ఆకట్టుకున్నప్పటికీ, మిగిలిన బౌలర్లు ప్రభావం చూపలేకపోయారు. అయితే, బ్యాట్స్‌మెన్ మాత్రం జట్టును కష్టాల నుండి గట్టెక్కించారు. ముఖ్యంగా రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ సెంచరీలు చేసి మ్యాచ్‌ను డ్రాగా ముగించడంలో భారత్‌కు సహాయపడ్డారు. భారత్, ఇంగ్లాండ్ మధ్య ఇప్పటివరకు 140 టెస్ట్ మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో భారత్ 36 మ్యాచుల్లో గెలిచింది. ఇంగ్లాండ్ 53 మ్యాచుల్లో గెలిచింది. 51 మ్యాచులు డ్రాగా ముగిశాయి. ఇక పిచ్ విషయానికి వస్తే.. ఓవల్ పిచ్ మొదటి రోజు ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా ఉంటుంది. రెండో-మూడో రోజు బ్యాట్స్‌మెన్‌లకు అనుకూలంగా ఉంటుంది. నాలుగో-ఐదో రోజు స్పిన్నర్లకు టర్న్ లభిస్తుంది. అయితే, ఈసారి వేసవి ప్రభావం కారణంగా అన్ని పిచ్‌ల స్వభావం ఒకేలా ఉంది. ఓవల్ టెస్ట్‌కు ముందు పిచ్ క్యూరేటర్, కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య వివాదం కారణంగా ఈ పిచ్ మరింత చర్చనీయాంశంగా మారింది. మొదటి రెండు రోజులు వర్షం కురిసే అవకాశం ఉంది. ఇది పేస్ బౌలర్లకు సహాయం చేస్తుంది. టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకోవచ్చు. మూడవ, నాల్గవ రోజులలో వాతావరణం స్పష్టంగా ఉండే అవకాశం ఉంది.. అయితే చివరి రోజు మళ్లీ తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది.

## ఒలింపిక్స్ లోకి క్రికెట్.. పాకిస్తాన్‌కు షాక్?



2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ మళ్లీ చేరడం క్రీడా అభిమానులకు శుభవార్త. అయితే, ఈ మెగా టోర్నమెంట్‌లో పురుషుల, మహిళల క్రికెట్ జట్ల ఎంపిక విధానంపై అంతర్జాతీయ క్రికెట్ మండలి తీసుకున్న నిర్ణయం పాకిస్తాన్ క్రికెట్ జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉందని తెలుస్తోంది. లాస్ ఏంజెల్స్‌లో జరగనున్న 2028 ఒలింపిక్స్ క్రీడల్లో క్రికెట్ తిరిగి రాబోతోంది. అయితే, ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొనే జట్ల ఎంపికపై అంతర్జాతీయ క్రికెట్ మండలి తీసుకున్న కీలక నిర్ణయం పాకిస్తాన్, న్యూజిలాండ్ వంటి అగ్రశ్రేణి జట్లకు పెద్ద షాక్ ఇచ్చే అవకాశం ఉంది. ప్రాంతీయ అర్హత మార్గాన్ని ఎంచుకోవడంతో కొన్ని బలమైన జట్లు ఒలింపిక్స్ ఆడే అవకాశం కోల్పోనున్నాయి. 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ మళ్లీ చేరడం క్రీడా అభిమానులకు గుడ్ న్యూస్. అయితే, ఈ మెగా టోర్నమెంట్‌లో పురుషుల, మహిళల క్రికెట్ జట్ల ఎంపిక విధానంపై అంతర్జాతీయ క్రికెట్ మండలి తీసుకున్న నిర్ణయం పాకిస్తాన్ క్రికెట్ జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉందని తెలుస్తోంది. పాకిస్తాన్‌తో పాటు న్యూజిలాండ్ వంటి మరో అగ్రశ్రేణి జట్టు కూడా ఒలింపిక్స్ బెర్త్‌ను కోల్పోయే ప్రమాదం ఉంది. ఇటీవల సింగపూర్‌లో జరిగిన ఐసీసీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ కోసం అర్హత మార్గాన్ని ఖరారు చేసినట్లు ది గార్డియన్ నివేదిక వెల్లడించింది. మొత్తం ఆరు పురుషుల, ఆరు మహిళల జట్లు ఒలింపిక్స్‌లో పోటీపడతాయి. అయితే, ఐసీసీ ప్రాంతీయ అర్హత ఆధారంగా జట్లను ఎంపిక చేయాలని నిర్ణయించింది. ఈ కొత్త నిబంధన ప్రకారం, ఆసియా, ఓషియానియా, యూరప్, ఆఫ్రికా ప్రాంతాలలో టాప్ ర్యాంక్‌లో ఉన్న జట్లకు ఒలింపిక్స్‌లో నేరుగా ప్రవేశం లభిస్తుంది. ఆతిథ్య దేశం అమెరికాకు కూడా నేరుగా బెర్త్ ఇచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఐసీసీ ర్యాంకింగ్స్ ప్రకారం.. ఆసియాలో భారత్ నంబర్ 1 స్థానంలో ఉంది. ఓషియానియాలో ఆస్ట్రేలియా నంబర్ 1 స్థానంలో ఉంది. ఆఫ్రికాలో దక్షిణాఫ్రికా నంబర్ 1 స్థానంలో ఉంది. యూరప్‌లో ఇంగ్లాండ్ నంబర్ 1 స్థానంలో ఉంది. ఆతిథ్య దేశం అమెరికాకు అవకాశం ఇస్తే అది వెస్టిండీస్ మాదిరిగానే ఒక కంబైన్డ్ టీమ్‌గా పరిగణించబడే అవకాశం ఉంది. ఆరో జట్టును ఎలా ఎంపిక చేస్తారనేది ఇంకా స్పష్టం కాలేదు. ఒలింపిక్స్ ఒక ప్రపంచ ఈవెంట్ కావడంతో, అన్ని ప్రాంతాల ప్రాతినిధ్యాన్ని నిర్ధారించడానికి ప్రతి ప్రాంతం నుండి ఒక జట్టును ఎంపిక చేయాలని ఐసీసీ నిర్ణయించినట్లు నివేదిక పేర్కొంది. ప్రస్తుతం, పాకిస్తాన్ టీ20 ర్యాంకింగ్స్‌లో ఎనిమిదో స్థానంలో ఉండగా, శ్రీలంక ఏడో స్థానంలో ఉంది. ఆసియా నుండి భారత్ అగ్రస్థానంలో ఉన్నందున, ప్రాంతీయ అర్హత ప్రకారం పాకిస్తాన్‌కు ఒలింపిక్స్ అవకాశం దక్కదు. అదేవిధంగా, న్యూజిలాండ్ టీ20 ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానంలో ఉన్నప్పటికీ, ఓషియానియా ప్రాంతంలో ఆస్ట్రేలియా (టీ20 ర్యాంకింగ్స్‌లో రెండో స్థానం) ముందుండటంతో న్యూజిలాండ్‌కు కూడా నిరాశ తప్పదు. ఐసీసీ నిర్ణయం పట్ల పాకిస్తాన్, న్యూజిలాండ్ బోర్డులు తీవ్ర నిరాశ వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఈ ప్రతిపాదనకు ఐసీసీ బోర్డు ఇంకా అధికారికంగా ఆమోదం తెలపలేదు, కానీ ఈ నిర్ణయం మారే అవకాశం తక్కువగా ఉందని సమాచారం.

## లక్ష్యసేన్ ముందంజ మకావు ఓపెన్ బ్యాడ్మింటన్

మకావు ఓపెన్ సూపర్ 300 టోర్నమెంట్‌లో లక్ష్యసేన్ ముందంజ వేశాడు. ఈ ఏడాది వరుస టోర్నీల్లో నిరాశపరిచిన పారిస్ ఒలింపిక్స్ సెమీఫైనలిస్ట్ లక్ష్యసేన్.. మకావు ఓపెన్ పురుషుల సింగిల్స్‌లో శుభారంభం చేశాడు. బుధవారం జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో 21-8, 21-24తో దక్షిణ కొరియా షట్లర్ జియోన్‌పై గెలుపొందాడు. వరుస గేముల్లో, 38 నిమిషాల్లోనే గెలుపొందిన లక్ష్యసేన్ రెండో రౌండ్‌కు చేరుకున్నాడు. యువ షట్లర్ ఆయుశ్ శెట్టి 21-10, 21-11తో వరుస గేముల్లో 31 నిమిషాల్లోనే విజయం సాధించాడు. చైనీస్ తైపీ షట్లర్‌పై ఆయుశ్ శెట్టి ఆడుతూ పాడుతూ పైచేయి సాధించాడు. మరో యువ షట్లర్ తరుణ్ మానెపల్లి సైతం మెన్స్ సింగిల్స్‌లో రెండో రౌండ్‌కు చేరుకున్నాడు. సహచర భారత షట్లర్ మన్రాజ్ సింగ్‌పై 21-19, 21-13తో 39 నిమిషాల మ్యాచ్‌లో తరుణ్ పైచేయి సాధించాడు. సీనియర్ షట్లర్ హెచ్.ఎస్ ప్రణరు మళ్లీ తేలిపోయాడు. తొలి రౌండ్లో 21-18, 15-21, 16-21తో ఇండోనేషియా షట్లర్ యోహనెస్ చేతిలో మూడు గేముల మ్యాచ్‌లో ఓటమి చెందాడు. మహిళల సింగిల్స్ విభాగంలో ఉన్నతి హుడా పరాజయం పాలైంది. ఇటీవల చైనా ఓపెన్ సూపర్ సిరీస్‌లో అగ్ర షట్లర్ పి.వి సింధుపై విజయం సాధించిన ఉన్నతి హుడా.. డెన్మార్క్ షట్లర్ జాకబ్‌సేన్ చేతిలో 21-16, 19-21, 17-21తో మూడు గేముల మ్యాచ్‌లో పోరాడి ఓడింది.




# ఆరోగ్యం



## కొబ్బరి నీళ్లు తాగితే ఆ వ్యాధులన్నీ పరార్



వారానికి 3 రోజులు మాత్రమే కొబ్బరి నీళ్లు తాగడం మొదలుపెడితే మీ ఆరోగ్యంలో చాలా మార్పులు కనిపిస్తాయని మీకు తెలుసా..? అవును, కొబ్బరి నీళ్లలో ఉండే విటమిన్లు, ఖనిజాలు మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా సహాయపడతాయి. వారానికి 3 రోజులు కొబ్బరి నీళ్లు తాగితే అనేక వ్యాధులు తొలగిపోతాయి. మీ ఆరోగ్యానికి 10 ఖచ్చితమైన ప్రయోజనాలు కూడా లభిస్తాయి. మీరు ఉదయం తీసుకునే టీ, కాఫీని కొబ్బరి నీటితో భర్తీ చేస్తే ఏం జరుగుతుందో తెలుసా? నిజానికి, కొబ్బరి నీళ్లలో విటమిన్లు, ఖనిజాలు, ఎలక్ట్రోలైట్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. అందువల్ల, మీరు వారానికి 3 రోజులు మాత్రమే కొబ్బరి నీళ్ళు తాగినా, అది మీ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్ లేదా అసిడిటీ వంటి జీర్ణ సమస్యలతో బాధపడుతున్న వారికి కొబ్బరి నీళ్లు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడే సహజ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. ఇవి శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడం ద్వారా ప్రేగులను శుభ్రపరుస్తుంది. ఖరీదైన చర్మ సంరక్షణ ఉత్పత్తులను ఉపయోగించకుండా మీ చర్మం ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉండాలని మీరు కోరుకుంటున్నారా? అయితే మీ దినచర్యలో కొబ్బరి నీళ్లను చేర్చుకోండి. దీనిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి మీ చర్మం నుంచి విషాన్ని తొలగించడంలో సహాయపడతాయి. కొబ్బరి నీళ్లు చర్మాన్ని హైడ్రేట్ చేస్తాయి. ఇది నీరసాన్ని తొలగిస్తుంది. ముడతలు, ఫైన్ లైన్లను తగ్గించడంలో సహాయపడతాయి. మొటిమలు, మచ్చలను నివారిస్తుంది. చర్మానికి సహజ మెరుపును అందిస్తాయి. వృద్ధాప్యాన్ని దూరం చేసి యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. వారంలో మూడు రోజుల పాటు కొబ్బరి నీళ్లు తాగటం వల్ల రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. మూత్రపిండాలు, మూత్ర నాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. కొబ్బరి నీళ్లు ఆరోగ్యాన్ని, అందాన్ని కూడా సంరక్షించే సహజ పానీయం.

## రోజుకు రెండు అరటిపండ్లు తింటే..



అరటిపండు ప్రతిఒక్కరికీ సులభంగా దొరికే పండు. అందరూ దీనిని సాధారణమైనదిగా భావిస్తారు. దాని లక్షణాలను విస్మరిస్తారు. రోజువారీ జీవితంలోని హడావిడిలో అందరికీ అందుబాటులో ఉండి ఈజీగా తినగలిగే ఈ పసుపు పండు మీ ఆరోగ్యానికి ఎంత ఉపయోగపడుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? అవును.. రోజుకు కేవలం రెండే రెండు అరటిపండ్లు తినడం వల్ల మీ శరీరంలో అనేక అద్భుతమైన మార్పులు వస్తాయని మీకు తెలుసా..? ప్రతి రోజూ కేవలం రెండు అరటిపండ్లు తినడం వల్ల మీ శరీరంలో మీరు ఊహించని అద్భుతమైన మార్పులు వస్తాయని ఆయుర్వేదంతో పాటు వైద్యులు కూడా చెబుతున్నారు. అరటి పండును క్రమం తప్పకుండా తినడం ద్వారా మీరు శక్తితో నిండిన అనుభూతి చెందడమే కాకుండా, అనేక వ్యాధులను మీ నుండి దూరంగా ఉంచుకోగలుగుతారు. ఆలస్యం చేయకుండా, ప్రతిరోజూ 2 అరటిపండ్లు తినడం వల్ల మీ శరీరంలో సంభవించే మార్పుల గురించి తెలుసుకుందాం..ఇది మిమ్మల్ని అలవాటుగా మార్చుకునేలా చేస్తుంది. శక్తి స్థాయి పెరుగుతుంది: మీరు రోజంతా తరచుగా అలసిపోయినట్లు అనిపిస్తుందా? అరటిపండ్లు మీకు సహజ శక్తిని పెంచేవిగా పనిచేస్తాయి. ఇందులో సహజ చక్కెరలు (గ్లూకోజ్, ఫ్రక్టోజ్ మరియు సుక్రోజ్) అలాగే ఫైబర్ ఉంటాయి. ఇది శక్తిని నెమ్మదిగా విడుదల చేస్తుంది. ఇది మీకు తక్షణ శక్తిని ఇస్తుంది. వ్యాయామానికి ముందు లేదా తర్వాత రెండు అరటిపండ్లు తినడం ద్వారా, మీ శక్తి స్థాయిలో గొప్ప పెరుగుదలను మీరు అనుభవిస్తారు. మలబద్ధకం నుండి ఉపశమనం పొందుతారు: అరటిపండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ముఖ్యంగా రెసిస్టెంట్ స్టార్చ్. ఇది జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. పేగు కదలికను నియంత్రిస్తుంది. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. అటువంటి పరిస్థితిలో మీరు క్రమం తప్పకుండా మలబద్ధకంతో బాధపడుతుంటే మీ రోజువారీ ఆహారంలో రెండు అరటిపండ్లను చేర్చుకోవడం ద్వారా మీరు తేడాను చూడవచ్చు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది: అధిక రక్తపోటు నేడు ఒక సాధారణ సమస్యగా మారింది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. అరటిపండు పొటాషియం గొప్ప మూలం. పొటాషియం శరీరంలో సోడియం ప్రతికూల ప్రభావాలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. ఇది రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది. ప్రతిరోజూ రెండు అరటిపండ్లు తినడం ద్వారా మీరు మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. ఒత్తిడి తొలగిపోతుంది: మీరు తరచుగా మానసిక స్థితిలో మార్పులు చేసుకుంటుంటే లేదా ఒత్తిడికి గురైతే అరటిపండ్లు సహాయపడతాయి. అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో సెరోటోనిన్‌గా మారుతుంది. సెరోటోనిన్ మానసిక స్థితిని మెరుగుపరచడంలో, ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి దీనిని "ఆనంద హార్మోన్" అని కూడా పిలుస్తారు.

## సూపర్ ఫుడ్‌ని తెగ తినేస్తున్నారా..



ఖర్జూరాలలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌ను క్రమబద్ధీకరించడంలో సహాయపడతాయి. దీంతో పాటు, శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడి, వాపు తగ్గుతుంది. కానీ దానిని తినేటప్పుడు పొరపాటు మిమ్మల్ని ఇబ్బందుల్లో పడేస్తుంది. ఖర్జూరాలు, సహజసిద్ధమైన తీపి, పోషకాల గని. వీటిని "సూపర్ ఫుడ్" అని పిలిచినా ఆశ్చర్యం లేదు. శతాబ్దాలుగా ఎడారి ప్రాంతాల ప్రజల ప్రధాన ఆహారంగా ఉన్న ఖర్జూరాలు, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య స్పృహ ఉన్నవారికి ఇష్టమైనవిగా మారాయి. వాటిలో ఉండే పోషకాలు, ఖనిజాలు, ఫైబర్ ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. అయితే, వీటిని తినేటప్పుడు చేసే ఒక చిన్న పొరపాటు కడుపు సంబంధిత సమస్యలకు దారితీస్తుందని మీకు తెలుసా? శక్తినిచ్చేవి: ఖర్జూరాలలో సహజసిద్ధమైన చక్కెరలు – గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ పుష్కలంగా ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని అందించి, అలసటను దూరం చేస్తాయి. అందుకే వ్యాయామం ముందు లేదా తర్వాత, లేదా రోజులో ఎప్పుడైనా శక్తి తగ్గినట్లు అనిపించినప్పుడు ఖర్జూరాలు మంచి ఎంపిక. జీర్ణక్రియకు సహాయం: ఖర్జూరాలలో కరిగే, కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. కరగని ఫైబర్ మలబద్ధకాన్ని నివారించి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కరిగే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించి, ఆరోగ్యకరమైన గట్ బ్యాక్టీరియాకు తోడ్పడుతుంది. రక్తహీనత నివారణ: ఖర్జూరాలలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచి, రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా గర్భిణులకు, రక్తహీనత ఉన్నవారికి ఖర్జూరాలు చాలా మంచివి. ఎముకల ఆరోగ్యానికి: మెగ్నీషియం, మాంగనీస్, సెలీనియం, కాపర్ వంటి ఖనిజాలు ఖర్జూరాలలో ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచి, బోలు ఎముకల వ్యాధి వంటి సమస్యలను నివారించడంలో సహాయపడతాయి.గుండె ఆరోగ్యానికి: ఖర్జూరాలలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే, యాంటీఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.యాంటీఆక్సిడెంట్లు: ఖర్జూరాలలో ఫ్లేవనాయిడ్లు, కెరోటినాయిడ్లు, ఫినోలిక్ యాసిడ్స్ వంటి వివిధ రకాల యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించి, దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఖర్జూరాలు ఎంత ఆరోగ్యకరమైనవి అయినా, వాటిని తినేటప్పుడు చాలా మంది చేసే ఒక ముఖ్యమైన పొరపాటు వాటిని కడగకుండా తినడం. ఖర్జూరాలను నేరుగా ప్యాకెట్ నుంచి తీసి తినడం చాలా సాధారణం చూస్తుంటాం.

## ఇలా జీలకర్ర నీరు తాగండి.. శరీరానికి ఆరోగ్య మంత్రం వేసినట్టే..!



జీలకర్ర నీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఆయుర్వేదంలో ఇది దివ్యౌషధంగా భావిస్తారు. ముందుగా, జీలకర్ర నీటిని ఎలా తయారు చేయాలో నేర్చుకుందాం. 1-2 టేబుల్ స్పూన్ల జీలకర్రను 1 గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. ఉదయం ఆ నీటిని మరిగించి, చల్లబరచండి ఆ తరువాత వడకట్టి తాగాలి. రుచి కోసం మీరు కావాలంటే దీనికి కొద్దిగా తేనె యాడ్ చేసుకోవచ్చు. మీరు ఒక నెల పాటు ప్రతిరోజూ ఉదయం జీలకర్ర నీటిని తాగటం వల్ల మీ ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.జీలకర్ర నీటిని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. జీలకర్ర నీరు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. గ్యాస్, ఉబ్బరం, పేగు సమస్యలను తగ్గిస్తుంది. ఇది అజీర్ణం, అసిడిటీ వంటి సమస్యలను తగ్గిస్తుంది. మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. మీ పెరుగుతున్న బరువును తగ్గించడంలో కూడా జీలకర్ర నీరు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. జీలకర్ర నీరు బరువు తగ్గడంలో సహాయపడుతుంది. జీలకర్ర నీరు జీవక్రియను పెంచుతుంది. తద్వారా కొవ్వును కాల్చే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. జీలకర్ర నీటిని తరచుగా తాగడం వల్ల ఆకలిని నియంత్రించవచ్చు. జీలకర్ర నీటి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు శరీరం నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడతాయి. తరచూ జీలకర్ర నీటిని తాగటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వ్యాధుల నుండి రక్షిస్తుంది. జీలకర్ర నీరు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిది. శరీరంలోని విష వ్యర్థాలను తొలగించడం ద్వారా నిర్విషీకరణ చేస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది. జీలకర్ర నీటిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్ కణాల నుండి రక్షించి ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మ కాంతిని పెంచుతాయి. మొటిమలు, నల్ల మచ్చలను తగ్గిస్తాయి. జుట్టును బలపరుస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. శరీరం నుండి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగిస్తుంది. శరీరంలో వాపు లేదా రక్తం తక్కువగా ఉన్నవారు కూడా జీలకర్ర నీరు తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. జీలకర్ర నీరు బహిష్టు సమయంలో నొప్పి, అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. జీలకర్ర నీటిని క్రమం తప్పకుండా ఒక నెలరోజుల పాటు తాగటం వల్ల శరీరంలో మ్యాజిక్‌లాంటి ప్రయోజనాలు కనిపిస్తాయి.



# వ్యాపారం



## మగువలకు ఉపశమనం.. భారీగా తగ్గిన వెండి..?




ప్రస్తుతం వెండి ధర భారీగా తగ్గింది. అలాగే బంగారం కూడా తగ్గుముఖం పట్టింది. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు వంటి అంశాలు బంగారం ధరలపై ప్రభావం చూపుతున్నాయి. ఇక బంగారం, వెండి ధరల విషయంలో ఎప్పుడు ఎలా ఉంటాయో చెప్పడం కష్టమనే చెప్పాలి. దేశీయ మార్కెట్లు గురువారం భారీ నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాల నడుమ మన సూచీలు నష్టాల బాట పట్టాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్? ఎఫెక్ట్‌కు రెండు రోజుల లాభాలు ఆవిరవుతున్నాయి. ట్రేడింగ్?లో 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 585 పాయింట్ల నష్టంతో 80,946 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 157 పాయింట్లు క్షీణించి 24,696 వద్ద ఉంది. అలాగే అంతర్జాతీయ మార్కెట్?లో కూడా బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. ఇక వెండి ధర భారీగా తగ్గింది. కిలో సిల్వర్‌పై ఏకంగా 2000 రూపాయల వద్ద తగ్గింది. దేశీయంగా కిలో వెండి ధర రూ. 1 లక్ష 15 వేలు ఉండగా, హైదరాబాద్, కేరళ, చెన్నైలలో మాత్రం కిలో వెండి 1 లక్ష 25 వేల వద్ద ఉంది. ఇక బంగారం విషయానికొస్తే తులం బంగారంపై 450 రూపాయలు తగ్గి ప్రస్తుతం లక్ష రూపాయల వద్ద ఉంది. చాలా నగరాల్లో ఇదే ధరతో కొనసాగుతున్నాయి.

## ఇన్‌కమ్ ట్యాక్స్ నోటీసు వచ్చిందా?




సాధారణ పొదుపు ఖాతాలో మీరు ఎంత డబ్బునైనా డిపాజిట్ చేయవచ్చు. అలాగే ఎంత డబ్బునైనా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఇందులో డబ్బు డిపాజిట్ చేయడానికి లేదా విత్‌డ్రా చేయడానికి ఎటువంటి పరిమితి లేదు. చాలా సార్లు వ్యక్తులు తమ పొదుపు ఖాతా నుండి పరిమితికి మించి ఎక్కువ డబ్బును లావాదేవీలు చేయడాన్ని తప్పు చేస్తారు. ఈ పొరపాటు వల్ల అతని ఇంటికి ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసు వస్తుంది. చాలా సార్లు బ్యాంకులే ఖాతాలను బ్లాక్ చేస్తాయి. మీరు ఈ సమస్య నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవాలనుకుంటే మీరు నియమాల గురించి తెలుసుకోవాలి. మీరు మీ ఖాతా నుండి రూ.10 లక్షల కంటే ఎక్కువ లావాదేవీలు జరిపి, ఈ సమాచారాన్ని మీ ఐటీఆర్‌లో ఆదాయపు పన్ను శాఖకు ఇవ్వకపోతే మీ ఇంటికి నోటీసు అందవచ్చు. ఇదొక్కటే కాదు క్రెడిట్ కార్డ్ బిల్లు రూ.లక్ష దాటినా నోటీసు వచ్చే అవకాశం ఉంది. మీరు నగదు ద్వారా తిరిగి చెల్లించినట్లయితే. మీరు ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు రూ.30 లక్షల కంటే ఎక్కువ నగదును డిపాజిట్ చేసినా, ఆ డబ్బు మూలం గురించి అడుగుతూ డిపార్ట్‌మెంట్ మీకు నోటీసు పంపుతుంది. ఆదాయపు పన్ను మీకు రెండు విధాలుగా నోటీసు పంపవచ్చు. ఒక పద్ధతి ఆఫ్‌లైన్, మరొకటి ఆన్‌లైన్. మీరు నోటీసును స్వీకరించిన తర్వాత మీరు నోటీసు సరైనదో కాదో జాగ్రత్తగా లేదా మీరే ధృవీకరించుకోవాలి. మీకు ఏ జరిమానా విధించారో రుజువు ఇవ్వనందున, అటువంటి సమాచారం ఏదైనా దానిలో ఉంటే మీరు మరోసారి ఐటీఆర్ ఫైల్ చేసి పూర్తి వివరాలను డిపార్ట్‌మెంట్‌కు తెలియజేయవచ్చు. దీంతో ఆ శాఖ మీపై విధించిన పెనాల్టీని ఉపసంహరించుకుంటుంది. సాధారణ పొదుపు ఖాతాలో మీరు ఎంత డబ్బునైనా డిపాజిట్ చేయవచ్చు. అలాగే ఎంత డబ్బునైనా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఇందులో డబ్బు డిపాజిట్ చేయడానికి లేదా విత్‌డ్రా చేయడానికి ఎటువంటి పరిమితి లేదు. అయితే బ్యాంకు శాఖను సందర్శించడం ద్వారా నగదు డిపాజిట్ చేయడానికి, నగదు ఉపసంహరించుకోవడానికి పరిమితి ఉంది. కానీ చెక్ లేదా ఆన్‌లైన్ ద్వారా మీరు మీ సేవింగ్స్ ఖాతాలో రూ.1 నుంచి వెయ్యి, లక్ష, కోటి, బిలియన్ లేదా ఎన్ని రూపాయలైనా డిపాజిట్ చేయవచ్చు. ఖాతాదారులు రూ. 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తాన్ని బ్యాంకు నుండి విత్‌డ్రా చేస్తే బ్యాంకు కంపెనీలు ప్రతి సంవత్సరం పన్ను శాఖకు సమాధానం ఇవ్వాలి. పన్ను చట్టం ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు ఆ ఖాతాల గురించి సమాచారాన్ని అందించాలి. ఒక ఆర్థిక సంవత్సరంలో పన్ను చెల్లింపుదారుల ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఖాతాలలో రూ. 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదు డిపాజిట్ల కోసం ఈ పరిమితి మొత్తంగా పరిగణిస్తారు. అయితే, సాధారణంగా పొదుపు ఖాతాలో డిపాజిట్లకు ఎటువంటి స్థిర పరిమితి ఉండదు. అనేక సార్లు బ్యాంకులు ఖాతాను బట్టి పరిమితిని పెంచడం లేదా తగ్గించడం ఉంటుంది. మీ సేవింగ్స్ ఖాతాలో నగదు డిపాజిట్ పరిమితి రూ.50,000 దాటితే మీరు మీ పాన్ కార్డ్ వివరాలను బ్యాంకుకు ఇవ్వాల్సి ఉంటుంది. షేర్లు, మ్యూచువల్ ఫండ్‌లు, డిబెంచర్లు, ఎఫ్‌డిలు, క్రెడిట్ కార్డ్ ఖర్చులు, రియల్ ఎస్టేట్‌లో లావాదేవీలు, విదేశీ కరెన్సీ కొనుగోలు మొదలైన వాటిలో పెట్టుబడుల ప్రయోజనాల కోసం నగదు డిపాజిట్లు, ఉపసంహరణలకు సంబంధించిన లావాదేవీలకు కూడా ఈ నియమం వర్తిస్తుంది.

## ఇక ఆయుర్వేద రంగంలో ముఖేష్ అంబానీ..

పురవేద ఉత్పత్తులు సాంప్రదాయకమైనవి కానీ ఆధునిక పద్ధతిలో తయారు చేస్తారు. ఈ బ్రాండ్‌లో చర్మ సంరక్షణ , జుట్టు సంరక్షణ, శరీర సంరక్షణ ఉత్పత్తులు ఉన్నాయి. కంపెనీ మొత్తం 50 కంటే ఎక్కువ ఉత్పత్తులతో ప్రారంభమైంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ ఇప్పుడు ఆయుర్వేదంలోకి అడుగుపెట్టారు. రిలయన్స్ రిటైల్-లింక్డ్ బ్యూటీ ప్లాట్‌ఫామ్ 'తిరా' కొత్త బ్యూటీ బ్రాండ్‌ను ప్రారంభించింది. ఈ బ్రాండ్ పేరు పురవేద. ఈ బ్రాండ్ ఆయుర్వేదం ఆధారంగా రూపొందించారు. పురవేద నాలుగు విభిన్న శ్రేణులతో ప్రారంభమైంది. కంపెనీ ఈ చర్య బాబా రాందేవ్ కంపెనీ పతంజలితో సహా అనేక ఆయుర్వేద కంపెనీలతో పోటీపడుతుంది. ఈ బ్రాండ్ ద్వారా, తిరా వినియోగదారులకు ఉత్తమ సౌందర్య ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. తిరా సహ వ్యవస్థాపకురాలు, %జజూ% భక్తి మోడీ లాంచ్ సందర్భంగా మాట్లాడుతూ.. 'పురవేదను ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉంది. ఈ బ్రాండ్ భారతదేశ వారసత్వం, ఆవిష్కరణల మిశ్రమం. తిరాలో అందానికి అతీతంగా, స్వీయ సంరక్షణకు ప్రజలను ప్రేరేపించే బ్రాండ్‌లను ముందుకు తీసుకురావాలనుకుంటున్నాము. అని అన్నారు. పురవేద ఉత్పత్తులు సాంప్రదాయకమైనవి కానీ ఆధునిక పద్ధతిలో తయారు చేస్తారు. ఈ బ్రాండ్‌లో చర్మ సంరక్షణ , జుట్టు సంరక్షణ, శరీర సంరక్షణ ఉత్పత్తులు ఉన్నాయి. కంపెనీ మొత్తం 50 కంటే ఎక్కువ ఉత్పత్తులతో ప్రారంభమైంది. ఈ ఉత్పత్తులను నాలుగు వేర్వేరు శ్రేణులుగా విభజించారు. ఈ శ్రేణుల పేర్లు ధర, నియమం, సోమ, ఊర్జా. వివిధ శ్రేణులలో వేర్వేరు పదార్థాలు ఉపయోగించారు. పురవేద ఉత్పత్తులను తిరా దుకాణాలు, తిరా వెబ్‌సైట్ నుండి కొనుగోలు చేయవచ్చు.

## స్టాక్ మార్కెట్లపై ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్..




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 25% సుంకం విధించారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. దీని కారణంగా ఈరోజు మార్కెట్లో భారీ తగ్గుదల కనిపిస్తుంది. గిఫ్ట్ నిఫ్టీ ఇప్పటికే దాదాపు 200 పాయింట్ల క్షీణతను చూస్తోంది. దేశీయ స్టాక్ మార్కెట్లలో నిఫ్టీ నెలవారీ గడువు ముగిసే రోజు మార్కెట్‌కు చాలా బలహీనమైన సంకేతాలు ఉన్నాయి. ప్రారంభం కూడా బలహీనంగా ఉంది. సెన్సెక్స్ 530 పాయింట్ల బలహీనతతో ట్రేడవుతోంది. నిఫ్టీ కూడా దాదాపు 180 పాయింట్లు పడిపోయింది. బ్యాంక్ నిఫ్టీ 300 పాయింట్ల క్షీణతతో ట్రేడవుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 25% సుంకం విధించారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. దీని కారణంగా ఈరోజు మార్కెట్లో భారీ తగ్గుదల కనిపిస్తుంది. గిఫ్ట్ నిఫ్టీ ఇప్పటికే దాదాపు 200 పాయింట్ల క్షీణతను చూస్తోంది. ట్రంప్ టారిఫ్ షాక్ కారణంగా +×ఖీ నిఫ్టీ 24700 కంటే 200 పాయింట్లు దిగువకు పడిపోయింది. మైక్రోసాఫ్ట్, మెటా బలమైన ఫలితాల తర్వాత, నాస్డాక్ ఫ్యూచర్స్ 275 పాయింట్లు ఎగబాకగా, డౌ ఫ్యూచర్స్ 50 పాయింట్లు పెరిగాయి. టారిఫ్ గడువుకు ముందే భారతదేశంపై 25% అధిక టారిఫ్‌ను ట్రంప్ ప్రకటించారు. ట్రంప్ నిర్ణయంపై భారత్‌లో చర్చలు జరుగుతున్నాయి. ట్రంప్ టారిఫ్ ప్రభావాన్ని ప్రభుత్వం సమీక్షిస్తోందని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. మార్కెట్ ప్రారంభమైన వెంటనే పెట్టుబడిదారులకు పెద్ద షాక్ తగిలింది. ట్రేడింగ్ ప్రారంభమైన కేవలం క్షణాల్లోనే, %దీూజు%లో జాబితా చేయబడిన కంపెనీల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.452 లక్షల కోట్ల నుండి రూ.449 లక్షల కోట్లకు పడిపోయింది. అంటే, దాదాపు రూ.5.5 లక్షల కోట్ల విలువైన మూలధనం కొన్ని నిమిషాల్లోనే పోయింది.మార్కెట్‌లో ఈ పతనం పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను కూడా ప్రభావితం చేసింది. అలాగే ఇప్పుడు అందరి దృష్టి భారతదేశం, అమెరికా మధ్య వాణిజ్య ఉద్రిక్తత రాబోయే రోజుల్లో మరింత పెరుగుతుందా లేదా చర్చల ద్వారా పరిష్కారం దొరుకుతుందా అనే దానిపై ఉంది. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత దిగుమతులపై 25% సుంకం విధించే అవకాశం ఉందని ప్రకటించిన తర్వాత పెట్టుబడిదారుల భయాలు మొదలయ్యాయి. ఇది ఇతర వాణిజ్య భాగస్వాముల కంటే భారత ఎగుమతిదారులను తీవ్రంగా దెబ్బతీస్తుందని, అమెరికా-భారత్ సంబంధాలను దెబ్బతీస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. భారతదేశ ఎగుమతులకు ప్రధాన దోహదపడే వస్త్రాలు, ఫార్మా, ఆటో భాగాలు వంటి రంగాలు సుంకాలు అమలు చేస్తే అతిపెద్ద నష్టాన్ని చవిచూడవచ్చు. బ్రిక్స్ గ్రూపుతో భారతదేశం పెరుగుతున్న సంబంధాలు, విస్తృతమవుతున్న వాణిజ్య అసమతుల్యతను ఉటంకిస్తూ ట్రంప్ మరిన్ని జరిమానాల గురించి కూడా సూచనప్రాయంగా చెప్పారు.

## భార్యభర్తల కోసం బెస్ట్ పోస్టాఫీస్ స్కీమ్..!




పోస్టాఫీసు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ పథకం తక్కువ రిస్క్‌తో ఎక్కువ రాబడిని అందిస్తుంది. ప్రభుత్వ హామీతో కూడిన ఈ పథకంలో 5 సంవత్సరాల మెచ్యూరిటీ పీరియడ్ ఉంటుంది. కనీసం రూ.1000 పెట్టుబడితో ప్రారంభించవచ్చు. 80జి కింద పన్ను మినహాయింపు కూడా లభిస్తుంది.మీరు ఎటువంటి రిస్క్ లేకుండా మీ డబ్బును పెంచుకోవాలనుకుంటే పోస్టాఫీసు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ పథకం బెస్ట్ ఆప్షన్. ఇది ప్రభుత్వ హామీ ఉన్న పథకం, ఇది 5 సంవత్సరాలలో మెచ్యూరిటీ పూర్తి అవుతుంది. మీకు పదవీ విరమణ డబ్బు, భూమి అమ్మకం ద్వారా వచ్చిన నిధులు లేదా పెద్ద మొత్తంలో డబ్బు ఉంటే దానిని చీూజిలో పెట్టుబడి పెట్టడం ద్వారా మంచి వడ్డీని పొందవచ్చు. దీనిలో రాబడి స్థిరంగా ఉంటుంది, మీ డబ్బు పూర్తిగా సురక్షితం. మీరు సమీపంలోని పోస్టాఫీసుకు వెళ్లి ఫ్జి, అవసరమైన పత్రాలను సమర్పించి ఈ ఖాతాను తెరవవచ్చు. ఈ పథకంలో ఎవరైనా పెట్టుబడి పెట్టవచ్చు. మీరు ఒంటరిగా ఖాతా తెరవవచ్చు లేదా మీకు కావాలంటే, మీరు ఉమ్మడి ఖాతాను కూడా తెరవవచ్చు. దీనిలో గరిష్టంగా ముగ్గురు పెద్దలు చేరవచ్చు. 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు కూడా వారి స్వంత ఖాతాను తెరవవచ్చు. పిల్లవాడు చిన్నవాడైతే లేదా మానసిక అనారోగ్యంతో ఉంటే, అతని సంరక్షకుడు అతని పేరు మీద ఖాతాను తెరవవచ్చు. మీరు కుటుంబంలోని ఏ సభ్యుడిని అయినా నామినీగా చేయవచ్చు. ఈ పథకంలో మీకు కావలసినన్ని ఖాతాలను తెరవవచ్చు. కనీస పెట్టుబడి కేవలం రూ.1,000, గరిష్ట మొత్తానికి పరిమితి లేదు. మీకు కావలసినంత పెట్టుబడి పెట్టండి. దీనిలో చేసిన పెట్టుబడి ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80జి కింద పన్ను మినహాయింపు పరిధిలోకి వస్తుంది. మీరు ఒక సంవత్సరంలో రూ.1.5 లక్షల వరకు పన్ను లేకుండా పెట్టుబడి పెట్టవచ్చు. ప్రస్తుతం ఈ పథకం సంవత్సరానికి 7.7 శాతం వడ్డీని ఇస్తుంది, ఇది కాంపౌండింగ్‌తో పెరుగుతూనే ఉంటుంది. వడ్డీ మొత్తం 5 సంవత్సరాలు పూర్తయిన తర్వాత మాత్రమే అందుతుంది. మొదటి 4 సంవత్సరాల వడ్డీని తిరిగి పెట్టుబడి పెడతారు, దానిపై పన్ను మినహాయింపు లభిస్తుంది, కానీ 5వ సంవత్సరం వడ్డీపై పన్ను విధించబడుతుంది. అలాగే మీకు ఎప్పుడైనా డబ్బు అవసరమైతే మీరు మీ చీూజి ని బ్యాంకు లేదా చీదీఖీజి లో తాకట్టు పెట్టి రుణం తీసుకోవచ్చు. ఈ విధంగా మీరు మీ పొదుపును కోల్పోవాల్సిన అవసరం ఉండదు. అయితే పెట్టుబడిదారుడి మరణం లేదా కోర్టు ఉత్తర్వు వంటి కొన్ని పరిస్థితులలో తప్ప ఖాతాను 5 సంవత్సరాల ముందు మూసివేయలేరు. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగస్తులైతే ఉమ్మడి ఖాతా తెరవడం ద్వారా మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. ఇద్దరూ కలిసి రూ.9 లక్షలు పెట్టుబడి పెడితే, 5 సంవత్సరాల తర్వాత మీకు దాదాపు రూ.13,04,130 లభిస్తుంది.

వార్తాతరంగాలు
శుక్రవారం 01 ఆగస్టు 2025

## మిషన్ భగీరథ నీళ్ల పైపుల లీకేజీని కూడ బాగుచేసే తీరిక లేదా...

**సిపిఐ, నాయకులు ఆగ్రహం**



**దేవరకద్ర అమరచింత జూలై 31 (స్కైన్యూస్):** కొంకనీవాని పల్లి గ్రామంలో మిషన్ భగీరథ తాగునీటి పైపులైను లీకేజీని కూడ బాగు చేయలేని దీనస్థితిలో అధికార యంత్రాంగం ఉన్నదా అని సిపిఐ గ్రామ నాయకులు అంజి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం అమరచింత మండల పరిధిలోని కొంకనవానిపల్లి గ్రామంలో రోజుల తరబడి మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ ప్రదేశాన్ని సిపిఐ ఏఐవైఎఫ్ నాయకులు సందర్శించి,నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అంజి, కుతుబ్ మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సరఫరాకు సంబంధించిన పైప్ లైన్లు చీటికిమాటికి లీకేజీ అవుతూ మంచినీరు కలుషితం అవుతున్న అధికారులకు మాత్రం పట్టడం లేదని మండిపడ్డారు. ముఖ్యంగా ప్రధాన రహదారి కాలనీలోకి నీరు చేరి బురదమయంగా మారడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిపిఐ,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పలుమార్లు గ్రామపంచాయతీ అధికారికి, సంబంధిత ఎంపీడీవో కు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. దుర్గంధంగా మారిన పరిస్థితి పై గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీజనల్ వ్యాధులు వ్యాపించి గ్రామ ప్రజలకు ఇబ్బందిగా మారకముందే సంబంధిత అధికారులు తాగునీటి పైపులైను మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో అమరచింత ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐవైఎఫ్ నాయకులు వెంకటేష్ రెడ్డి, శ్రీను,కురుమూర్తి, అంజి తదితరులు పాల్గొన్నారు.

## బాపనమ్మ దేవస్థానం ధర్మకర్తగా బీజేపీ నాయకురాలు కారు లక్ష్మి ప్రమాణ స్వీకారం...



**రాజమండ్రి జులై 31(స్కైన్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం, సీతపల్లి గ్రామంలో గిరిజన గ్రామ దేవత శ్రీ గడి బాపనమ్మ అమ్మవారి దేవస్థానం, ధర్మకర్తగా, రంపచోడవరం మండలం బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు కారు లక్ష్మి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్డీఏ భాగస్వామ్యంలో భాగంగా బిజెపి కి కేటాయించిన దేవాలయ ధర్మ కర్త సభ్యురాలుగా ప్రమాణ స్వీకారం చేసిన కారు లక్ష్మిని ఒక ప్రకటనలో అభినందించిన ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సొళ్ల బొజ్జి రెడ్డి, బిజెపి నాయకులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు), బిజెపి సీనియర్ నాయకులు ఈక బుల్లి కొండల దొర,ఈ సందర్భంగా కారు లక్ష్మి మాట్లాడుతూ బిజెపి పార్టీ నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దేవస్థానం అభివృద్ధికి పాటుపడతారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వప్న కుమారి, జిల్లా కార్యదర్శులు కుండ్ల కృష్ణారెడ్డి, గురు ప్రసాద్, లోత భారతి, సొళ్ల రాణి, కుంజం ముత్యాల రావు దొర, సొళ్ల తేజ, సవిర్ల అబ్బాయి రెడ్డి,సారపు వీర ప్రతాప్ దొర, మడకం ప్రసాద్, కుండ్ల సాయిరాం రెడ్డి,కురసం రాజబాబు, సీనియర్ నాయకులు నక్క పైడయ్య, గుడ్ల అంక శ్రీనివాస్ రెడ్డి, నల్లమిల్లి వెంకట రామిరెడ్డి, ధర్మ ప్రచారక్ గుప్తా తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల దినకర్ నియామకం పట్ల హర్షం



**నాగర్ కర్నూల్ జులై 31 (స్కైన్యూస్)** తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సలహాదారుల కమిటీ సభ్యులుగా సీనియర్ పాత్రికేయులు ముచ్చర్ల దినకర్రావు నియామకం కావడం పట్ల జిల్లాలోని సీనియర్ జర్నలిస్టులతో పాటు పలు రాజకీయ పార్టీల నేతలు హర్షం వ్యక్తం చేశారు. 1997 నుండి జర్నలిజంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నిర్భయంగా నిజాలను వెలికి తీసిన ముచ్చర్ల దినకర్ రావు కు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. వెన్నెల కుంజీర సాహిత్య అకాడమీ అధ్యక్షులుగా నంది అవార్డును సొంతం చేసుకున్న ఆయన కు భాషా సాంస్కృతిక శాఖ సలహాదారు కమిటీలో అవకాశం కల్పించడం వల్ల సామాజిక దురాచారాలు చెడు అంశాలపై చర్చించేందుకు మరింత అవకాశం మెరుగైందని కొనియాడారు రాష్ట్ర ప్రభుత్వం 20 మంది పండితులు ప్రముఖ కళాకారులు మరియు సాహిత్య ప్రముఖులతో సలహా కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు దినకర్ రావు పలు పత్రికలలో పనిచేస్తూ సంస్కృతి సాంప్రదాయాలను స్థానిక చరిత్రను వర్తమాన సమాజానికి అందించే ప్రయత్నంలో ప్రముఖ కవిత కళానిధి కపిలవాయి లింగమూర్తి జీవన చిత్రం రూపొందించి అందరి దృష్టిని ఆకర్షించాలని తెలిపారు 2011లో డాక్యుమెంటరీకి ఉత్తమ ద్వితీయ నంది అవార్డు దక్కడం జరిగిందని తెలిపారు ఉమ్మడి పాలమూరు జిల్లాలో వల్లపు రెడ్డి బుచ్చారెడ్డి వారి మీద సాహిత్యాన్ని తెలియజేసేందుకు డాక్యుమెంటరీ రూపొందించారని 100 సంవత్సరాల చరిత్రను భవిష్యత్ తరాలకు తెలిపేందుకు ఉమ్మడి పాలమూరు జిల్లాలో వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి పాలమూరు దర్శనం పేరుతో వీడియో డాక్యుమెంటరీ రూపొందించారని ఇలాంటి ముచ్చర్ల రాబోయే రోజుల్లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన అభిమానులు కోరుతున్నారు

## బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: మాజీ ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్ రెడ్డి



**దేవరకద్ర మూసాపేట జులై 31 (స్కై న్యూస్):** దేవరకద్ర నియోజకవర్గం మూసపేట మండలం నిజాంపూర్ లో 108 అంబులెన్స్ లో ఆక్సిజన్ అందక మరణించిన బొజ్జయ్య భౌతిక కాయానికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి అని బుజ్జయ్య కుటుంబం రోడ్డున పడిందని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోరారు. మాజీ ఎమ్మెల్యే తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ ను తక్షణమే విడుదల చేయాలి

**జోగులాంబ గద్వాల ,జూలై 31 (స్కై న్యూస్):** గద్వాల జిల్లా కేంద్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్వి జిల్లా విభాగం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం పూర్తి అవుతున్నా కానీ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను మాత్రం విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేద వర్గాల విద్యార్థుల విద్యా అభివృద్ధికి ఉపకరించే స్కాలర్షిప్ బకాయిలను,ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ , ప్రైవేట్ విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్లాలంటే ముందస్తు ఫీజులు చెల్లించాల్సిన దుస్థితి ప్రజా పాలనలో నెలకొనడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోవైపు కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దేశ విద్యారంగం కార్పోరేట్ మయం అవుతుందని ధ్వజమెత్తారు. వచ్చిన వంద రోజుల్లోనే రెండు లక్షల ఉద్యోగాలు వేస్తామని నిరుద్యోగులను మోసం చేశారు. ఇవాళ విద్యారంగానికి 15% బడ్జెట్ కేటాయిస్తామని మోసం చేశారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 10 పాస్ అయితే 10000 ఇంటర్ పాస్ అయితే పదిహేను వేలు డిగ్రీ పాస్ అయితే 25000 వేలు పిజి పాస్ అయితే లక్ష, పిహెచ్డి పూర్తిచేసే ఐదు లక్షలు ఇస్తామని మోసం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థులంతా సంఘటితంగా పోరాడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి సరిపడా నిధులు




కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయని, ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యార్థుల స్కాలర్షిష్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయక పోవడం దురదృష్టకరం. స్కాలర్షిప్ల ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడం వల్ల యజమాన్యాలు కాలేజీలకు తాళాలు వేసి రోల పైన ధర్నా చేసే పరిస్థితికి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి సీఎం పదవికి తక్షణమే రాజీనామా చేయాలి. విద్యార్థులు అనేక ఆర్థిక పరమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చే శారు. ఇంటర్,డిగ్రీలు పూర్తిచేసిన విద్యార్థులు వివిధ రకాల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించినప్పటికీ,ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో డబ్బులు కట్టి టీ.సి ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోలేక ఉన్నత చదువులను మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పేద మధ్య తరగతి విద్యార్థులు హాస్టల్స్,రెసిడెన్షియాలో పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్,కాస్మోటిక్ చార్జీలు, స్కాల ర్షిప్ల పెంచకపోవడం పాలకులకు విద్యారంగం పట్ల ఎలాంటి చిత్తశుద్ధి ఉందో స్పష్టంగా అర్ధమవుతుందని అన్నారు. హాస్టల్స్ లలో ఉండి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుకూ లంగా మెస్,కాస్మోట్ చార్జీలు పెంచకపోవడంతో పౌష్టికాహార లోపంతో కూడిన ఆహారం తినలేక అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్స్, రెసిడెన్షియల్స్ కు సొంత భవనాలు లేక ఇరుకు గదులలో చెప్పుకోలేని అవస్థలు పడుతున్నారన్నారు. రాష్ట్రంలోని గ్రూప్-1 ఉద్యోగాలకు ప్రధాన అడ్డంకిగా మారిన జీవో నెంబర్ 29ని తక్షణమే రద్దు చేసి,జీవో నెంబర్ 55 ప్రకారం నియామకాలు చేపట్టాలని,లేకపోతే అన్ని విద్యార్థి,నిరుద్యోగ యువతను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తక్షణమే రాష్ట్రంలోని మధ్యతరగతి విద్యార్థులు చదివే 1023 గురుకులల పై వివక్ష విడనాడి, మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన భోజనంతో పాటు నానమైన విద్యాను అందించాలని డిమాండ్ చేశారు. మొన్న ఉయ్యాలవాడ గురుకుల లో విద్యార్థులు ఆసుపత్రి పాలైనారు నిన్న అలంపూర్ నియోజకవర్గంలోని చౌరస్తా లోని మహాత్మ జ్యోతిరావు పూలే విద్యార్థులు రోడ్డు బాట పట్టారు అన్నంలో పురుగులు వస్తున్నాయని నీళ్లు లేవని బాత్రూమ్స్ లేవని,కేవలం కేసీఆర్ తీసుకొచ్చారనే అక్కసుతో ఇవాళ రాష్ట్రంలోని గురుకులాల పైన వివక్ష చూపుతూ మౌలిక సదుపాయాలు కల్పించకుండా బడుగు బలహీన వర్గాలు చదువుతున్నటువంటి విద్యార్థుల పైన కక్ష సాధింపు సాధిస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుంటే పెద్ద ఎత్తున సచివాలయంను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి గద్వాల నియోజకవర్గం బాద్యులు మాజ్, మాధవ్, చిన్న, జహంగీర్, ఆఫ్రిద్ పెద్ద ఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని ఆహ్లాదకరంగా ప్రణాళిక బద్ధంగా గడపాలి...

**పదవీ విరమణ సభలో అభినందనల వెల్లువ.**

**ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న.**

**నాగర్ కర్నూల్ జులై 31 (స్కైన్యూస్)** ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న కండక్టర్ సాయిబాబాకు తనకు గ్రామస్థాయి నుండే మిత్రుత్వం ఉందని చిన్ననాటి నుండే కష్టపడే మనస్తత్వం కలిగిన పాలాది సాయిబాబా విధి నిర్వహణలో ఎందరినో ఆప్తులను సంపాదించుకోవడం ఎంతో హర్షనీయమని ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న అన్నారు. మా ఇద్దరిదీ తెలకపల్లి మండలం గౌరారం గ్రామమని గ్రామంలో అన్ని వర్గాలను కలుపుకొని పోయి ప్రతి పండగలను ఉత్సాహపూరితంగా జరుపుకునే వారమని అన్నారు . ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరైన ఆయన ఇరువురి మధ్య ఉన్న సాన్నిహిత్యాన్ని తన గొంతుక ద్వారా వినిపించారు కార్యక్రమానికి హాజరయ్యేందుకు విచ్చేసిన ఆయనకు ఆర్టీసీ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా 35 సంవత్సరాల కు పైగా ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ అటు సంస్థ అభివృద్ధికి ఇటు ప్రయాణికులకు కండక్టర్ గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న పాలాది సాయిబాబా శేష జీవితంలో విధి నిర్వహణలో మధురస్మృతులను సేవా కార్యక్రమాలను కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా ఉండే విధంగా



ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు సాగాలని టీజీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ యాదయ్య కోరారు గురువారం జిల్లా కేంద్రంలోని డిపో ఆవరణలో కండక్టర్ పాలాది కళ్యాణి సాయిబాబా ఉద్యోగ విరమణ సభలో ఆర్టీసీ సిబ్బంది వివిధ సంఘాలు ఉద్యోగ విరమణ చేస్తున్న సాయిబాబా దంపతులను శాలువాలతో పుష్పగుచ్ఛాలతో సన్మానించారు ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఎక్కడ డ్యూటీ వేసిన నిబద్ధతతో పని చేస్తూ విధించిన టార్గెట్ ను పూర్తిచేసుకుని అనేక ఉత్తమ అవార్డులు అందుకున్న కండక్టర్ సాయిబాబా రాబోయే రోజులలో కూడా



విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో ఉంటూనే వాసవి క్లబ్ అధ్యక్షులుగా పనిచేసిన సాయిబాబా పలు గ్రామాల చౌరస్తాలలో ప్రయాణికుల ప్రాంగణాలను దాతల సహకారంతో నిర్మించడం ఇప్పటికి కనిపిస్తున్నాయని అన్నారు. శాశ్వత నిర్మాణాలు చిరస్మరణీయంగా నిలుస్తాయని రాబోయే రోజులలో కూడా బత్తిడి జయిస్తూ కుటుంబ సభ్యుల సహకారంతో మరిన్ని సలహాలు సూచనలు ఇస్తూ ముందుకు సాగాలని కోరారు కార్యక్రమంలో బంధుమిత్రులు వాసవి క్లబ్ సభ్యులు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి





**పోలీసు, రెవిన్యూ అధికారులు**

**నారాయణపేట జూలై 31 (స్కైన్యూస్)** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతుంది అని నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల చివర పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని అన్ని కులాలకు చెందిన వారిని గ్రామాలలో సమావేశం నిర్వహించి చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు. కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్య%శీ%గా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంతాల్లో బిఎస్ఎన్ఎల్ అధికారులు

**బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ పనితీరు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**



**ఇల్లందు జూలై 31 (స్కై న్యూస్):** భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో 26 జూలై లో జరిగినటువంటి దిశ మీటింగ్ లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు బిఎస్ఎన్ఎల్ అధికారులు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఇట్టి సందర్భంలో ఇల్లందు నియోజకవర్గంలో ఉన్నటువంటి రోల్లపాడు, పూ బెల్లి, రోళ్ల గడ్డ, బద్దు తండా పరిసర ప్రాంతాలకు బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ పనితీరు గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. పూబెల్లి గ్రామాన్ని అధికారులతో కలిసి సందర్శించి సిగ్నల్ యొక్క సాంకేతిక సమస్యలు తెలుసుకొని తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియపరిచినారు .ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజీఎం సుభాష్ ఎస్ డి ఈ సక్రు ,జే టి ఓ సైదులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శివరాంజి పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ప్రజల ప్రాథమిక హక్కు

**ప్రజలకు ప్రభుత్వానికి జవాబుదారీ తనంగా అధికారులు ఉండాలి.**

**సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి.**








**కొత్తగూడెం జూలై 31( స్కై న్యూస్):**సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని, ప్రజల హక్కును కాపాడటానికి అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి జవాబు దారితనంగా వారధిలా నిలువాలని సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం ఆర్టిఐ అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి, సహ కమిషనర్లు దేశాల భూపాల్ పి.వి. శ్రీనివాస్ రావు గురువారం జిల్లాకు విచ్చేశారు. జిల్లాకు విచ్చేసిన కమిషనర్లకు ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ పూల మొక్కలు ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం ప్రధాన కమిషనర్ బోరేటి అయోధ్య రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఐ డి ఓ సి కార్యాలయం ప్రాంగణంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కమిషనర్లు మొక్కలు నాటారు.జిల్లాలో సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటన నేపథ్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరం లో ఆర్.టి.ఐ యాక్ట్ అమలు చేయు విధివిధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్టనిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి ఇతర కమిషనర్లు పి.వి శ్రీనివాసరావు, దేశాల భూపాల్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అని అన్నారు. సమాచార హక్కు చట్టం 136 దేశాల్లో అమలు అవుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్టిఐ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, అవినీతి నిర్మూలన లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది అన్నారు. ఈ చట్టంలోని సెక్షన్లు, సబ్ సెక్షన్ లపై పౌర సమాచార అధికారులు చదివి సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న 29 ప్రభుత్వ శాఖల్లో 15 శాఖల్లో ఎటువంటి కేసులు లేకపోవడం హర్షించదగ్గ విషయంగా ఆయన పేర్కొన్నారు. 136 దేశాల్లో ఆర్టిఐ యాక్ట్ అమల్లో ఉందన్నారు. ప్రపంచంలోనే భారతదేశం 8వ స్థానంలో ఉందని, రాబోయే రోజుల్లో మొదటి స్థానానికి రావాలని అదేవిధంగా దేశంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిపే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబు గారితనం ఎంత అవసరమో పారదర్శకత కూడా అంతే అవసరమని ఆర్టిఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారీతనం మరియు పారదర్శకతకు సార్ధకత చేకూరుతుందన్నారు.గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషనర్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషనర్ దగ్గర పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఆగస్టు నెలలో పెండింగ్లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తుల ద్వారా ముందుకు వెళ్ళబోతున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రెండు నెలల్లో 30 శాఖల కేసులు పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.ప్రజలు సమాచారం కోసం సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందజేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద సిటిజన్ షార్ట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సరైన కారణాలు చూపించకుండా ఆర్టిఐ యాక్ట్ ద్వారా చేసుకున్న దరఖాస్తులను తిరస్కరించకూడదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంది కాబట్టి అధికారులందరూ బాధ్యతగా తీసుకొని త్వరితగతిన తగిన సమాచారం ప్రజలకు అందించాలన్నారు. సమాచార హక్కు చట్టం పై పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించే విధంగా రాష్ట్రంలో 11 జిల్లాలు ఎంపిక చేసుకుని చట్టంలోని సెక్షన్ల పై పూర్తి అవగాహన కల్పిస్తున్నామన్నారు. దీని ద్వారా ఆర్టిఐ కేసులను త్వరితగతిన పరిష్కరించవచ్చు అన్నారు. అధికారులందరూ ప్రజలకి తగిన సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో 17 శాఖల్లో వచ్చే మార్చి లోపు అన్ని కేసులు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు ఖచ్చితమైన సమాచారం అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించే విధంగా సమావేశాలు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి పరిస్థితుల్లో నైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు.ఈ అవగాహన సదస్సులో భాగంగా పౌర సమాచార అధికారులకు సమాచార హక్కు చట్టంపై ఉన్న సందేహాలను కమిషనర్లు నివృత్తి చేశారు.జిల్లాకు మొదటి సారిగా విచ్చేసిన సమాచార హక్కు కమిషనర్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శాలువా మెమొంటోతో సత్కరించారు.ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవోలు మధు, దామోదర్, అన్ని శాఖల పౌర సమాచార అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆందోళనపై కలెక్టర్ స్పందన

**సమస్యల పరిష్కారానికి అధికారులకు కఠిన ఆదేశాలు**



**జోగులాంబ గద్వాల,జులై31(స్కై న్యూస్):**విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాలపై కఠిన చర్యలు తీసుకున్నామని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉండవల్లి మండలం అలంపూర్ చౌరస్తాలోని మహాత్మా జ్యోతిబా పూలే బి.సి. బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల కొరతపై రోడ్డెక్కి ఆందోళనకు దిగిన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ పాఠశాలను స్వయంగా సందర్శించి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను విని, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేందుకు అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఏదైనా సమస్యను చట్టబద్ధంగా సంబంధిత అధికారులకు తెలియజేయాలని, మీ భద్రత మాకు అత్యంత ప్రాధాన్యమైనదిగా భావిస్తున్నామని, రోడ్డెక్కే ప్రయత్నాలు ప్రమాదాలకు దారితీయే అవకాశముండటంతో అలాంటి పరిస్థితి మళ్లీ ఎట్టి పరిస్థితుల్లోనూ తలెత్తకూడదని అన్నారు. పాఠశాలలో విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ వార్డెన్ రజిత, సూపర్వైజర్ నవీన్‌లను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్, వార్డెన్, హౌస్‌మాస్టర్‌లపై మెమో జారీ చేసినట్లు తెలిపారు.విద్యార్థులపై బెదిరింపులకు పెడుతున్న పాఠశాల భవనాన యజమానిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న నాలుగు మరుగుదొడ్లను ఉపయోగించుకొనాలని, నెల రోజులలో అందరికీ సరిపడేలా కొత్త మరుగుదొడ్లు, బాత్రూంలను నిర్మించి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం న్యాయమైన పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలన్నారు. నాణ్యతలేని బియ్యాన్ని వెంటనే తిరిగి పంపి మంచి బియ్యాన్ని తెప్పించుకోవాలని, దీనిలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పాఠశాలలో ఆర్.ఓ. ప్లాంట్ పనిచేయడం లేనందున తాగడానికి వెంటనే మినరల్ వాటర్ అందించాలని ఆదేశించారు. విద్యార్థుల పట్ల నిత్యం బాధ్యతతో ఉండాల్సిన ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, విద్యార్థుల ఆరోగ్యం, విద్య, భద్రత విషయంలో పూర్తి నిఘా పెట్టాలని తేల్చి చెప్పారు. అనంతరం ఉండవల్లి మండలం కలుగొట్ల గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయము ఆకస్మిక తనిఖీ చేశారు ఇటీవల ఒక విద్యార్థినికి పాము కాటుతో అనుమానంతో ఆసుపత్రికి తరలించిన ఘటనపై ఆమెతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యత గల అంశం కావడంతో, పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచి, పాములు మరియు హానికర కీటకాలు దూరంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.పాఠశాల పరిసరాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలని స్పష్టంగా పేర్కొన్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం ప్రతిరోజూ అందించాలని ఆదేశించారు.పాఠశాల రిజిస్టర్లను తనిఖీ చేసి,ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం పూర్తిగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ అనీల, ప్రధానోపాధ్యాయులు రామ కృష్ణ, కేజీవీవీ ప్రిన్సిపాల్ పరిమళ,సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్, వార్డెన్ రేణుక, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఎక్స్ లెంట్ ఆధ్వర్యంలో నవోదయ శిక్షణ...

**నవోదయ శిక్షణ ఇంచార్జ్ అశోక్ కుమార్**



**జూలూరుపాడుజూలై 31( స్కై న్యూస్):**మండల కేంద్రంలో ఉన్న సాయి ఎక్సలెంట్ స్కూల్ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నవోదయ ఎంట్రెన్స్ పరీక్షకు శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్కూలు నవోదయ శిక్షణ ఇంచార్జ్ ఎస్. అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-2026 విద్య సంవత్సరంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయి ఎక్సలెంట్ స్కూల్లో శిక్షణ ఇచ్చేందుకు మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. గతంలో సాయి ఎక్స్ లెంట్ స్కూల్ శిక్షణ ద్వారా 2024-2025 విద్యా సంవత్సరంలో ఆరుగురు విద్యార్థులు నవోదయ సీటు సాధించడం జరిగిందని, ఇంకా సీట్లు సాధించేందుకు అదే స్ఫూర్తితో శిక్షణ ఇస్తున్నట్లు ఆయన వివరించారు.విద్యార్థులను నవోదయ పాఠశాలలకు పంపి ఎన్నో విజయాలు సాధించామని అన్నారు. నవోదయలో ఆరవ తరగతి పరీక్షల ప్రవేశానికై పరీక్షలో పాల్గొనే విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఆన్లైన్ దరఖాస్తు ఆఖరి తేదీ 2025 ఆగస్టు 13 అని 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. నవోదయ ఎంట్రన్స్ పరీక్ష తేదీ 2025 డిసెంబర్ 13 న ఉంటుందని తెలిపారు. 2025వ తేదీ ఆగస్ట్ 02 నుంచి విద్యార్థులకు సాయి ఎక్స్ లెంట్ స్కూల్లో నవోదయ శిక్షణ క్లాసులు ప్రారంభమవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రవేశ పరీక్షల్లో సీట్లు సాధించిన వారికి కార్పొరేట్ స్థాయిలో విద్య ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం సాయి ఎక్సలెంట్ స్కూల్ 9441700094, 9440296832 కు కాల్ చేసి మరిన్ని వివరాలను తెలుసుకోవచ్చు అన్నారు.

## సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమరోహ్ ఆకాంక్ష మేల

**ముఖ్య అతిథిగా హాజరైన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**





**చుంచుపల్లి జూలై 31 (స్కై న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ప్రశాంతి నగర్ రైతు వేదిక నందు సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమరోహ్ ఆకాంక్ష మేల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు విచ్చేశారు వారు మాట్లాడుతూ రైతులందరూ మునగా, ఆయిల్ పామ్, పత్తిలో అంతర పంటగా మునగ ,ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులందరూ వ్యవసాయాన్ని చేసి లాభాలను పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ మండే హనుమంతరావు మాట్లాడుతూ రైతులందరూ నేరుగా వెదజల్లే వరి విధానాన్ని అవలంబించాలని, నానో యూరియా రైతులందరూ వాడాలని కోరారు, అదేవిధంగా జిల్లా వ్యవసాయ అధికారి వి బాబు రావు మాట్లాడుతూ, రైతులందరూ , బయోచార్ ద్వారా భూమి యొక్క ఆరోగ్యాన్ని కాపాడవచ్చనే భూమి సారాన్ని పెంపొందించవచ్చని, అదేవిధంగా అజోళ్ళ ద్వారా భూమిలో నత్రజని శాతాన్ని పెంపొందించవచ్చని కావున రైతులందరూ ఈ పద్ధతులను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డిపిడి బి సరిత మాట్లాడుతూ రైతులందరూ పిఎస్బి సుడోమోనాస్, ట్రైకోడెర్మా విరిడి లాంటి జీవన ఎరువులు నర్సరీలో వాడుకొని ముందస్తు రాబోయే చీడపీడలను నివారించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ భరత్ మాట్లాడుతూ , రైతులు అధికంగా రసాయనిక ఎరువులు వాడి నష్టపోవద్దని పత్తి మిర్చి వరి వంటి పంటల్లో వచ్చే చీడపీడల నివారణ పంటల యొక్క పోషక యాజమాన్యాన్ని రైతులకి వివరించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యు నరసింహారావు మాట్లాడుతూ రైతులకు అవగాహన కల్పించేందుకు బయోచార్, నానో యూరియా యూరియా, బయో ఫెర్టిలైజర్స్, ఆయిల్ పామ్ పంటలో మునగ అంతర్ పంటగా , డ్రోన్ యొక్క ఉపయోగం, ప్రకృతి వ్యవసాయ ఘనజీవామృతం, ద్రవజీవామృతం, నీమాస్త్ర తయారీ విధాలను తెలియజేస్తూ వచ్చిన రైతులకు, ప్రజా ప్రతినిధులకు స్టాల్స్ ని ఏర్పాటు చేసి చూపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్వంచ జూలూరుపాడు సుజాతనగర్ లక్ష్మీదేవి పల్లి కొత్తగూడెం మండలాల రైతులు మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు

## ఏఐసిసి సెక్రటరీ సంపత్ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన... గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**జోగులాంబ గద్వాల, జులై 31 (స్కైన్యూస్):**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఏఐసిసి సెక్రటరీ, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గారిని ఆయన క్యాంప్ కార్యాలయంలో గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది...

## జూరెల ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్సీ కవిత



**అమరచింత జులై 31 (స్కై న్యూస్):** నారాయణపేట నుంచి గద్వాల పర్యటనకు వెళుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జూరాల ప్రాజెక్టు ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె కృష్ణా నదిలో నాణేలు వేసి గంగా తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రాజెక్టు వద్ద నీటి వృద్ధుని పరిశీలించారు.

## జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా రత్నకుమార్

**జర్నలిస్టుల ఐక్యతే ప్రెస్ క్లబ్ లక్ష్యం**

**జిల్లాలో స్టాప్ రిపోర్టర్ల సమావేశంలో ఎన్నిక**

**జిల్లా నలుమూలల నుండి పాల్గొన్న జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు**



**కొత్తగూడెం జూలై 30 (స్కై న్యూస్ ):**చుంచుపల్లి మండలం సిపిఐ కార్యాలయంలో బుధవారం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా అక్కారపు రత్న కుమార్ ను జిల్లా ప్రెస్ క్లబ్ సెక్రటరీగా ముత్యాల రాజేషను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఏర్పాటు చేయబడిన కొత్తగూడెం ప్రెస్ క్లబ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ పత్రికలో పనిచేస్తున్న జిల్లా స్టాపర్లు పాల్గొనడం జరిగింది.పత్రికేయ రంగం అనేది ఈ సమాజంలో నాలుగవ స్తంభంగా ఉందని సమాజంలో జరిగే అన్యాయాలు పై అనునిత్యం కలం గలమై తన గొంతు ఎత్తుతుందని ఎంతటి అన్యాయల పైన పోరాడే హక్కు నైతిక విలువలు గౌరవం ప్రాధాన్యత పాత్రికేయాయులకే ఉందని ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన రత్నకుమార్ అన్నారు బుధవారం రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం సిపిఐ పార్టీ ఆఫీస్ లో జరిగిన జిల్లాస్థాయి స్టాప్ రిపోర్టుల సమావేశంలో పాత్రికేయ మిత్రులు పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిపారు ఈ సమావేశంలో నూతనంగా ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేయాలని పాత్రికేయులు ఎదురవుతున్న ఇబ్బందులపై ఎలా స్పందించాలో నైతిక విలువలు కూడిన ఈ సమాజంలో పాత్రికేయుల విలువలు ప్రాధాన్యతలపై చర్చించి పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా అక్కరపు రత్న కుమార్ ని జిల్లా ప్రెస్ క్లబ్ సెక్రటరీగా ముత్యాల రాజేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ పత్రికలలో జిల్లా స్థాయి రిపోర్టర్లు కత్తి బాలకృష్ణ జక్కుల పాల్గొన సతీష్ వాసు శ్రీమన్నారాయణ ప్రవీణ్ పోలయ్య నవీన్ కనకరావు శ్రీనివాస్ కౌశిక్ సందీప్ సత్యనారాయణ తదితర జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు పాల్గొన్నారు..

# భూ నిర్వాసిత రైతులకు ఎకరాకు 40 లక్షలు ఇవ్వాలి

## -భూమి నష్టపోయిన రైతు ఇంట ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి : ఎమ్మెల్సీ కవిత

**నారాయణపేట జూలై 31 (స్కై న్యూస్):**నారాయణపేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులలో కాంట్రాక్టు లాంటి పెద్దవాళ్లపైన ఉన్న ప్రేమ పేద వాళ్ళ పైన సీఎం రేవంత్ రెడ్డి చూపించడం లేదని తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత అన్నారు. నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు కింద భూమి నష్టపోతున్న రైతులు బాపనపల్లి మాజీ సర్పంచ్ గవిలలో శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ నారాయణ పేట్ - కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లో భాగంగా అక్రమ భూసేకరణ చేస్తున్నందుకు రైతులకు తమ పూర్తి మద్దతిస్తున్నట్లు ఆమె తెలిపారు. కానుకుర్తీ గ్రామంలో దాదాపు 800 ఎకరాలు భూములు పోతున్నాయని, మొత్తం ప్రాజెక్ట్ లో 1957 ఎకరాలు భూములు కోల్పోతున్న రైతులు ఉన్నారని వీరికి సీఎం రేవంత్ రెడ్డి కంట కన్నీరు పెట్టిస్తున్నారని రైతు కంట కన్నీరు పెట్టిన రాజ్యం ఎక్కడ కూడా రాజ్యం ఏలిన దాఖలాలు లేవన్నారు. భూమి నష్టపోతున్న రైతులకు ఎకరానికి 40 లక్షల రూపాయలు ఇచ్చి ప్రతి రైతు కుటుంబానికి ఓ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి



పథకాన్ని సైతం వారికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో కాంట్రాక్టర్ల జేబులు నిండుతున్నాయి తప్ప రైతులు ఏమాత్రం అభివృద్ధి చెందడం లేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా కేసీఆర్ 95 శాతం పనులు పూర్తి చేశారని మిగిలిన ఐదు శాతం పనులు పూర్తి చేయడానికి ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి వెనకడుగు వేస్తున్నారని ఆమె అన్నారు. తన సొంత జిల్లా అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి రైతులకు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయలేకపోతున్నారని తెలిపారు.



## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా ఏక్ పేడ్ మా కే నామ్



**కరీంనగర్:**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు, సీబీఎస్ఈ పాఠశాలల్లో ఏక్ పేడ్ మా కే నామ్ అనే కార్యక్రమం ప్రారంభించబడింది .ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక కరీంనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో విద్యార్థులు తమ తల్లుల పేరు మీద మొక్కలు నాటి ప్రకృతి పట్ల తమకున్న ప్రేమను చాటుకున్నారు. పచ్చదనాన్ని పెంపొందించే ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఉపాధ్యాయులు కూడా పాల్గొని మొక్కలు నాటి వారి అభిమానాన్ని చాటారు. ఈ కార్యక్రమం పిల్లలలో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడంతో పాటు, తల్లి పట్ల గౌరవాన్ని, ప్రేమను పెంచడానికి దోహదపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాఎఎ ఇ. ప్రసాద రావు మొక్కలు నాటిన విద్యార్థులను అభినందిస్తూ వారు నాటిన ప్రతి మొక్క కూడా ఒక సజీవ జ్ఞాపకంగా నిలిచి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినింపాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్స్ ప్రసూన,అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు,రమణ, వి.యు.యం. ప్రసాద్, హన్మంత రావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కంటి చూపుతోనే సంపూర్ణ ఆరోగ్యం...





**నాగర్ కర్నూల్ జులై 31 (స్కైన్యూస్)** సమాజంలోని ప్రతి ఒక్కరూ కంటి చూపు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని లయన్స్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి కార్యదర్శి మల్లిపెద్ది సురేష్ కుమార్ పి ఆర్ సి తేప్ప శ్రీను అన్నారు గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం లో ఆప్తాలమిక్ ఆఫీసర్ కోట్ర బాలాజీ కంటి 68 మందికి పరీక్షలు నిర్వహించి వారిలో 28 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించడంతో వారిని పెనుగొండ రాంరెడ్డి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై దృష్టి సారించడం ఎందుకు గాని దినసరి చర్యలు వ్యాయామం యోగాకు సమయం కేటాయించుకోవాలని కోరారు. శరీరంలోని ప్రతి అవయవం చురుకుగా పని చేయాలంటే కంటిచూపు ఎంతో మెరుగ్గా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో పూర్వపు అధ్యక్షులు వెంకటరాజా లక్ష్మీ నరసింహ గౌడ్ ప్రేమ్ కుమార్ రెడ్డి రెడ్ క్రాస్ కార్యదర్శి రమేష్ రెడ్డి కుమార్ శంకర్ వైద్య సిబ్బంది కళ్యాణ్ తోపాటు పలువురు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకులు ఎస్. వినోద్ కుమార్‌కి తప్పిన ఘోర రోడ్ ప్రమాదం...



**మహబూబ్‌నగర్ జులై 31(స్కైన్యూస్)** కాంగ్రెస్ నాయకులు ఎస్. వినోద్ కుమార్ కి ఘోర రోడ్ ప్రమాదం తప్పింది. ఎలాంటి ప్రాణాపాయం లేకుండా క్షేమంగా బయటపడ్డారు బుధవారం నాడు గద్వాల జిల్లా కోర్టుకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ పై బి.ఆర్.ఎస్. పార్టీ పెట్టిన అక్రమ కేసుపై వాదించుటకు గద్వాల జిల్లా కోర్టుకు వెళ్లి అనంతరం గద్వాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజిపేట లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తిగా ఉన్నారని తెలియగానే, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ తో పాటు గంజిపేట లక్ష్మణ్ ఇంటికి వెళ్లి మాట్లాడి పార్టీని వదిలి వెళ్లొద్దని ఒప్పించి, సాయంత్రం తిరుగుప్రాయణంలో మహబూబ్ నగర్ వస్తుండగా కనిమెట్ట గ్రామం దగ్గర ఒక పెద్ద కంట్కెనర్ లారీ వచ్చి వినోద్ కుమార్ ఇన్నోవా క్రిస్ట కారును ఢీకొట్టడం జరిగింది. ఈ యొక్క ఘోర రోడ్డు ప్రమాదంలో మన ప్రియతమా నాయకులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు సీనియర్ న్యాయవాది ఎస్.వినోద్ కుమార్ భగవంతుని దయవల్ల ఎలాంటి ప్రాణాపాయం లేకుండా క్షేమంగా బయటపడ్డారు.

## కాలువలో పడిన వ్యక్తిని కాపాడిన కార్పొరేటర్

**సికింద్రాబాద్:**అర్ధరాత్రి కాలువలో పడిన గుర్తు తెలియని వ్యక్తిని కార్పొరేటర్ కాపాడిన ఘటన సికింద్రాబాద్ లో చోటు చేసుకుంది. నిన్న అర్ధరాత్రి మెట్టుగూడ ఆర్ యూ బీ కామన్ వద్ద నాలాలో గుర్తు తెలియని వ్యక్తి పడి పోయిన విషయాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే కార్పొరేటర్ రాసూరి సునీతకు సమాచారమిచ్చారు. వెంటనే స్పందించిన ఆమె పోలీసులకు, హైడ్రా సిబ్బందికి సమాచారమిచ్చి హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. పోలీసులు, జీహెచ్ఎంసీ సిబ్బందిని సమన్వయం చేసి రెస్క్యూ చేసి ఆ వ్యక్తిని బయటకు తీశారు. అంబులెన్స్ లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆ వ్యక్తి గాంధీ నగర్ వాసిగా గుర్తించినట్లు సునీత తెలిపారు. వెంటనె స్పందించి వ్యక్తిని కాపాడిన కార్పొరేటర్ ను స్థానికులు అభినందించారు.

# యువతలో గుండెపోటులు ఎందుకు..

**హైదరాబాద్, జూలై 31:**ఇటీవల ఉప్పల్‌లో ఓ యువకుడు బ్యాడ్మింటన్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీనికి కారణం అతడికి సడన్ కార్డియాక్ అరెస్ట్ కావడమే. సికింద్రాబాద్‌కు చెందిన 24ఏళ్ల యువకుడు జిమ్‌లో కసరత్తులు చేస్తూ ఇటీవల గుండెపోటుతో అక్కడికక్కడే చనిపోయాడు. ఇక్కడా గుండెపోటే కారణం. ఇలా ఇటీవల చాలామంది యువకులు ముఖ్యంగా 30 ఏళ్లలోపే గుండెపోటుకు గురవుతున్నారు. వీటన్నిటికీ కారణాలేంటి? ఈ యువత గుండెకు ఏమైంది. అంత వీక్‌గా మనోళ్లు ఉన్నారా? అన్న అంశాలు ఇప్పుడు చర్చనీయాంశం కానున్నాయి.తమ దగ్గరికి వచ్చే గుండె జబ్బు బాధితుల్లో యువకులే ఎక్కువగా ఉంటున్నారని హృద్రోగ నిపుణులు కూడా చెబుతున్నారు. ఒకప్పుడు 50, 60 ఏళ్ల వయసు దాటిన వారిలోనే కనిపించే గుండె జబ్బులు.. ఇప్పుడు 20-30 ఏళ్ల వయసు వారిలోనూ చోటు చేసుకుంటున్నాయని హెచ్చరిస్తున్నారు. రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడడం, కండరాల వాపు వంటి వాటితో పాటు అంతకుముందు కుటుంబంలో ఎవరికో ఒకరికి ఈ జబ్బులు ఉంటేఈ పరిస్థితి ఏర్పడుతుందంటున్నారు. చిన్నప్పటి నుంచే జంక్ ఫుడ్‌ను అధిక మొత్తంలో తీసుకుంటుండటం వల్ల కొవ్వు శాతం పెరిగి గుండె స్పందనల్లో తేడాలొస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. కొందరికి పుట్టుకతోనే గుండె జబ్బులు వస్తాయంటున్నారు. ఇక మాదక ద్రవ్యాలు, ధూమపానం, మద్యపానం చేసే వారిలోనూ గుండె సమస్యలొచ్చే ముప్పు అధికమని అంటున్నారు. అందుకే 25 ఏళ్లు దాటినప్పటి



నుంచే గుండె ఆరోగ్యాన్ని తెలిపే పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.చిన్న వయసులోనే క్రీడాకారులు ఇలాంటి ఆకస్మిక మరణానికి గురైతే హెచ్‌సీఎం- హైపర్‌ట్రోఫిక్ కార్డియోమయోపతి కారణం అయి ఉంటుందన్నారు. ఈ వ్యాధి ఉన్న వారిలో గుండె కండరాలు లావుగా ఉంటాయి. ఇది వంశపారంపర్యంగా వచ్చి ఉంటుంది. వ్యాయామం చేసే సమయంలో గుండె నిమిషానికి 210 సార్లకంటే ఎక్కువగా కొట్టుకోవడం ద్వారా దాని చలనం ఆగిపోయి.. రక్తప్రసరణ జరగకుండా చనిపోతారు. యువకుల్లోనే ఇలాంటివి కనిపిస్తాయి. అథ్లెట్లు, క్రీడాకారులు కొన్ని రకాల స్టెరాయిడ్లు వినియోగించినా కండరాలు అధికంగా సంకోచ వ్యాకోచాలకు గురై ఒక దశలో ఆగిపోయి చనిపోతారు. వ్యాయామానికి ముందు యువకులు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలి. తల్లిదండ్రులకు ఇతర రక్తసంబంధీకులకు గుండెజబ్బులు ఉంటే వారు జాగ్రత్తలు తీసుకోవాలి.అలాగే మధుమేహం, అధిక రక్తపోటు రక్తనాళాలను దెబ్బతీసి, కొవ్వు పేరుకుపోయి గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. షుగర్ ఉంటే 2 నుంచి 3 రెట్లు ఎక్కువ ముప్పు ఉంటుంది. కొవిడ్ వైరస్ గుండె కండరాలకు వాపు కలిగించవచ్చు. ఇది కూడా గుండె పోటు ప్రమాదాన్ని పెంచవచ్చు. యువతలో గుండెపోటు నివారించడానికి పండ్లు, కూరగాయలు, చేపలు, చికెన్, తృణధాన్యాల వంటి ఆహారాన్ని తీసుకోవాలంటున్నారు డాక్టర్లు. రోజూ ఎక్సర్‌సైజులు చేయాలని సూచిస్తున్నారు. 40 సంవత్సరాలు పైబడిన వారు నడుస్తూనో.. వ్యాయామం చేస్తూనో.. గుండెనొప్పితో కుప్పకూలిపోతున్నారు. కార్డియాక్ అరెస్టు కావడమే ఇలాంటి ఘటనలకు కారణం.రక్తనాళాల్లో బ్లాక్‌లు ఉన్నా.. ముందే గుర్తించకపోవడం వల్ల ఇలా జరుగుతుంది. ఆహారం ఊపిరితిత్తులకు చేరడం వల్ల రక్తనాళాల్లో అడ్డుపడి మృత్యువాత పడతారు. స్టెరాయిడ్లు వాడకూడదు. చిన్న వ్యాయామాలకైనా.. పరిగెత్తినా అలసటగా ఉంటే వెంటనే గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. సడన్ స్ట్రోక్ వచ్చే వారిలో సగం మంది ఆస్పత్రికి చేరకుండానే మరణిస్తున్నారు. గుండెపోటు వచ్చిన తొలి గంటను గోల్డెన్ అవర్ అంటారు.. అప్పుడు తక్షణ చికిత్స అందిస్తే బాధితుడి కాపాడుకోవచ్చు. సీపీఆర్ చేయడం ప్రతీ ఒక్కరు నేర్చుకోవాలంటున్నారు వైద్యులు.

# ఫ్యూచర్ సిటీకి గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు

**హైదరాబాద్, జూలై 31:**తెలంగాణలో 'ఫ్యూచర్‌సిటీ'కి అనుసంధానంగా గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణం ప్రారంభం కానుంది. ఓఆర్ఆర్ నుండి ఆర్ఆర్ఆర్ వరకు 41.5 కిలోమీటర్ల ఈ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డును రెండు దశల్లో నిర్మిస్తారు. మొత్తం రూ.4,621 కోట్లతో నిర్మించే ఈ రోడ్డు వల్ల మహేశ్వరం, ఇబ్రహీంపట్నం వంటి ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. 100 మీటర్ల వెడల్పు, మెట్రో కోసం రిజర్వ్ చేసిన స్థలం దీని ప్రత్యేకతలు. ఈ ప్రాజెక్టుతో ఆయా ప్రాంతాల్లో భూముల ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ సౌత్ పార్ట్‌లో దాదాపు 30 వేల ఎకరాల్లో ప్రతిష్టాత్మకంగా ఈ నగరాన్ని నిర్మిస్తున్నారు. అందులో భాగంగా ఔటర్ రింగు రోడ్డు.. రీజినల్ రింగు రోడ్డును కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మించాలని ప్లాన్ చేస్తున్నారు. ఆ రహదారికి తాజాగా మార్గం సుగమమైంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) సమీపంలోని రావిర్యాల నుంచి రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగంలోని ఆమనగల్లు వరకు నిర్మించనున్న ఈ రహదారి నిర్మాణ పనులకు సంబంధించి తాజాగా టెండర్లు ఖరారయ్యాయి. దీనికి 'రతన్ టాటా రోడ్డు' అని నామకరణం చేయడం విశేషంఈ మొత్తం 41.5 కిలోమీటర్ల రహదారిని



రెండు దశల్లో నిర్మించనున్నారు. మొదటి దశలో రావిర్యాలలోని టాటా ఇంటర్‌ఛేంజ్ నుంచి మీర్‌ఖాన్‌పేట వరకు 19.20 కిలోమీటర్లు నిర్మిస్తారు. రెండో దశలో మీర్‌ఖాన్‌పేట నుంచి ఆమనగల్లు వరకు 22.30 కిలోమీటర్ల మేర నిర్మిస్తారు. హెచ్ఎండీఏ టెండర్లను ఖరారు చేయడంతో త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించతలపెట్టిన 'ఫ్యూచర్‌సిటీ' ప్రాజెక్టుకు ఈ రహదారి కీలక అనుసంధానం కానుంది. ఈ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్‌లో మరో అత్యాధునిక వ్యాపార, వాణిజ్య కేంద్రం ఏర్పాటు కానుంది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూరు, యాచారం, కడ్తాల్, ఆమనగల్లు మండలాల్లోని ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకోనున్నాయి. స్కిల్స్ యూనివర్సిటీకి కూడా ఈ రోడ్డు అనుసంధానం కావడం అదనపు ప్రయోజనంనిర్మాణ వ్యయం మొత్తం రూ. 4,030 కోట్లు కాగా.. 1,003 ఎకరాల భూసేకరణ కోసం రూ. 591 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డులో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పలు ప్రత్యేకతలు చేర్చారు. రహదారిని మొత్తం 100 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం 3о3 వరుసల రహదారిగా నిర్మాణం చేపడుతున్నారు. భవిష్యత్తులో అవసరమైతే దీన్ని 4о4 వరుసలకు విస్తరించవచ్చు. రహదారి మధ్యలో 20 మీటర్ల స్థలాన్ని మెట్రో లేదా రైల్వే ప్రాజెక్టుల కోసం రిజర్వ్ చేశారు. మూడు లైన్ల సర్వీస్ రోడ్డుతో పాటు 2 మీటర్ల గ్రీన్‌బెల్ట్, 3 మీటర్ల సైకిల్ ట్రాక్, 2 మీటర్ల ఫుట్‌పాత్, 2 మీటర్ల యుటిలిటీ కారిడార్‌ను కూడా నిర్మిస్తున్నారు.ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య మొత్తం 11 గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లను నిర్మించాలని ప్రభుత్వం గతంలో ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా రావిర్యాల-ఆమనగల్లు రహదారి నిర్మాణానికి అడుగులు పడటం మొదటి విజయం. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో భూముల ధరలు, లక్షలు, కోట్లలో ఉండగా.. రేడియల్ రోడ్డు అందుబాటులోకి వస్తే ధరలు మరింత పెరగనున్నాయి.

## పదవి విరమణ పొందిన పోలీస్ అధికారుల సన్మాన మహోత్సవం

**కరీంనగర్:**గౌస్ బాబా మహమ్మద్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, రీజనల్ ఇంటలిజెన్స్ అధికారి కాసర్ల మునీందర్ రెడ్డి ఇంటలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ పదవి విరమణ సన్మాన మహోత్సవం నిన్న సాయంత్రం ఒక ప్రైవేట్‌ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సన్మాన మహోత్సవానికి హాజరైన టీఎన్జీవో టీ జి ఓ నాయకులు ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టి ఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 35 సంవత్సరాలు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి వృత్తినే దైవంగా భావించి పని చేసినారని ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని జీవితంలో ఏదీ శాశ్వతం కాదని పేరు మాత్రమే శాశ్వతంగా ఉంటుందని ఉద్యోగులు గా వీరు చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని కొనియాడారు ఈరోజు ప్రజలు క్షేమంగా సంతోషంగా జీవిస్తున్నారంటే పోలీస్ అధికారులు ప్రజా సంక్షేమం కోసం రాత్రనకా పగలనకా ఎండనకా వాననక రాత్రింబవళ్లు కంటిమీద కులుకు లేకుండా ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ బంధ బస్తులు పికెటింగులు చేస్తూ అసాంఘిక శక్తులను నుంచి అల్లరి మూకల నుంచి కాపాడుతూ ప్రతి విషయాన్ని ఇంటెలిజెన్స్ నివేదికలు ప్రభుత్వానికి అందజేస్తూ ప్రభుత్వం ప్రజలకు సానుకూల నిర్ణయాలు తీసుకునే విధంగా కృషి చేస్తున్నారన్నారు వీరి విశేష జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలన్నారుఈ కార్యక్రమంలో ఏసీపీ హుస్నాబాద్ సదానందం ,ఎస్ బి ఎ సి పి శ్రీనివాస్, రిటైర్డ్ ఏసీబీ డిఎస్పి రమణమూర్తి దారం శ్రీనివాసరెడ్డి తోపాటు టి జీవోల ల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి ఒంటెల రవీందర్ రెడ్డి గూడ ప్రభాకర్ రెడ్డి గంగారపు రమేష్ మామిడి రమేష్ రాజేశ్వరరావు బల్వీర్ సింగ్ ఇంటెలిజెన్స్ అధికారులు పోలీసు అధికారులు ఉద్యోగులు వారి బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నా

# కాల్పుల విరమణకు పాక్ అడుక్కుంది

కాల్పుల విరమణలో ఏ దేశం మధ్యవర్తిత్వం వహించలేదని భారత విదేశాంగ మంత్రి జై శంకర్ పార్లమెంట్ వేదికగా మరోసారి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో భాగంగా బుధవారం రాజ్యసభలో ఆయన ప్రసంగించారు. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని.. అందుకే పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేశామని వ్యాఖ్యానించారాయన. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రపంచానికి తెలియజేశాం. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం 'సిందూర్' పేరిట చేపట్టిన ఆపరేషన్‌తో ధ్వంసం చేసింది. కాల్పుల విరమణకు పాకిస్థాన్ అడుక్కుంది. అంతేగానీ కాల్పుల విరమణలో ఏ దేశం మధ్యవర్తిత్వం వహించలేదు అని అన్నారాయన. ఆపరేషన్ సిందూర్ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఎలాంటి సంభాషణలు జరగలేదని జై శంకర్ వివరించారు. ఆ



సమయంలో చాలా దేశాలు దౌత్యానికి ముందుకొచ్చాయి. కానీ, జోక్యం సరికాదని ఆయా దేశాలకు చెప్పాం అని జైశంకర్ అన్నారు. "వాళ్లకు(ప్రతిపక్షాలకు) ఒక్కటే చెప్పదల్చుకున్నా.. ఏప్రిల్ 22 నుంచి జూన్ 16 మధ్య ఆ ఇద్దరు నేతలకు ఒక్క ఫోన్ కాల్ సంభాషణ జరగలేదు" అని స్పష్టం చేశారాయన. మే 9వ తేదీన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రధాని మోదీకి ఫోన్ చేశారు. పాక్ నుంచి దాడులు జరగవచ్చని హెచ్చరించారాయన. అయితే అలాంటి పరిస్థితి వస్తే భారత్ నుంచి ప్రతిఘటన తీవ్రంగా ఉంటుందని మోదీ వాన్స్‌తో చెప్పారు. ఆర్టికల్ 370, సింధూ జలాల ఒప్పందం.. నెహ్రూ పాలనలో జరిగిన ఈ తప్పిదాలను మోదీ సర్కార్ ఇప్పుడు సరిదిద్దుతోంది. ఉగ్రవాదాన్ని గ్లోబల్ ఎజెండాలో చేర్చడం ప్రధాని మోదీ వల్లే సాధ్యమైంది అని జైశంకర్ అన్నారు. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని.. అందుకే పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేశామని, పాక్ ఉగ్రవాదాన్ని విడిచిపెట్టేదాకా ఈ పరిస్థితి ఇలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారారయన.

# జీఎస్ఎల్‌వీ ఎఫ్16 ప్రయోగం సక్సెస్

**నెల్లూరు:** ఇస్రో, నాసాల ఉమ్మడి ఉపగ్రహమైన నిసార్ శాటిలైట్ జీఎస్ఎల్‌వీ ఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది. దీంతో ఈ ప్రయోగం విజయవంతమైంది. నింగిలోకి వెళ్లిన నిస్సార్ ఉపగ్రహం భూమిని స్కాన్ చేయడం ప్రారంభించింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) తొలిసారిగా సంయుక్తంగా రూపొందించిన నాసా-ఇస్రో సింథటిక్ ఆపార్చర్ రాడార్ (నిసార్) అనే ఉపగ్రహం నిసార్ శాటిలైట్ జీఎస్ఎల్‌వీ ఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది. బుధవారం సాయంత్రం 5.40 గంటలకు ఈ ప్రయోగం ప్రారంభమైంది జియో సింక్రనస్ లాంచింగ్ వెహికల్ (జీఎస్ఎల్‌వీ ఎఫ్16) రాకెట్ ద్వారా 2,392 కేజీల బరువు కలిగిన నిసార్ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు ఇస్రో సైంటిస్టులు . 98.40 డిగ్రీల వంపుతో భూమికి 743 కిలోమీటర్ల ఎత్తులోని సూర్య-సమకాలిక కక్ష్యలోకి నిసార్‌ను ప్రవేశపెట్టారు. భూగోళాన్ని పరిశోధించేందుకు ఎంతో దోహదపడే ఈ ఉపగ్రహం సుమారు 10 ఏళ్లు పాటు సేవలు అందిస్తుంది. భూ కదలికలను నిశితంగా పరిశీలించేందుకు... దాదాపు 11 వేల 200 కోట్ల రూపాయలతో వ్యయంతో నాసా, ఇస్రో సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి.

**భవిష్యత్తులో ఇస్రో-నాసా కలిసి మరిన్ని ప్రయోగాలు..**

ఈప్రయోగం సందర్భంగా ఇస్రో, నాసా బంధం బలపడి




రాబోయే కాలంలో మరో మూడు ప్రయోగాలను సంయుక్తంగా నిర్వహించేందుకు ఒప్పందం చేసుకున్నామని ఇస్రో చైర్మన్ డాక్టర్ కె.నారాయణన్ పేర్కొన్నారు. అలాగే, చంద్రయాన్-4 ప్రయోగ పనులకు శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. ఈ ఏడాది ఆఖరు నాటికి గగన్‌యాన్-1 పేరుతో ప్రయోగం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పీఎస్ఎల్‌వీ సిరీస్‌లో కూడా మరో నాలుగు ప్రయోగాలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

### కోర్టు గది సరిపోదు.. క్రికెట్ స్టేడియం కావాలేమో..!

# సెంథిల్ బాలాజీ కేసులో సుప్రీం వ్యాఖ్యలు!

తమిళనాడు ప్రభుత్వం తీరుపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. మాజీ మంత్రి వీ సెంథిల్ బాలాజీ ప్రమేయం ఉన్న ఉద్యోగ కుంభకోణంపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి మాజీ మంత్రి డబ్బులు తీసుకున్నట్లుగా అభియోగాలు నమోదైన విషయం తెలిసిందే. జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చి ధర్మాసనం తమిళనాడు సర్కారుపై మండిపడింది. ప్రభుత్వం కావాలనే విచారణను ఆలస్యం చేస్తున్నట్లుగా కనిపిస్తోందని మండిపడింది. ప్రభుత్వం కేసును మూసివేసేందుకు ప్రయత్నిస్తే.. న్యాయశాఖ అడ్డుకుందంటూ మందలించింది. ఈ కేసులో 2000 మంది నిందితులు, 500 మంది సాక్షులుగా ఉన్నారన్న ధర్మాసనం.. భారత్‌లో అత్యధిక మంది విచారణలో పాల్గొన్న కేసు ఇదే అవుతుందేమోనని వ్యాఖ్యానించింది. నిందితులందరికీ కోర్టు గది సరిపోదని.. ఓ క్రికెట్ స్టేడియం కావాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. నిందితుడు, సాక్షుల పూర్తి వివరాలు సమర్పించాలని సర్వోన్నత న్యాయస్థానం తమిళనాడు సర్కారును ఆదేశించింది. బాలాజీ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర్ నారాయణన్ విచారణకు హాజరయ్యారు. అన్నాడీఎంకే హయాంలో సెంథిల్ బాలాజీ రవాణాశాఖ మంత్రిగా పని చేశారు. ఆ సమయంలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి లంచం తీసుకున్నట్లుగా ఆరోపణలున్నాయి. ఈ మేరకు ఆయనపై కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత ఆయన స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే పార్టీలో చేరి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రవాణాశాఖ కేసులో ఆయనను ఈడీ 2023లో అరెస్టు చేసింది. దాదాపు ఏడాదికిపైగా ఆయన జైలులో



ఉన్నారు. బెయిల్‌పై వచ్చాక ఆయనకు స్టాలిన్ ప్రభుత్వం ఆయనను మంత్రిగా బాధ్యతలు అప్పగించింది. తాజాగా ఈ కేసు సుప్రీంకోర్టు వరకు చేరడంతో ఆయన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇంతకు ముందు ఈ కేసులో మంగళవారం సైతం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కుంభకోణంలో 2వేలమందికి పైగా నిందితులుగా పేర్కొంటూ.. బాలాజీకి సంబంధించిన కేసుల విచారణను ఆలస్యం చేయడానికి తమిళనాడు ప్రభుత్వం చేసిన ప్రయత్నంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. మనీలాండరింగ్ కేసులో బెయిల్ మంజూరైన కొద్దిరోజులకే తిరిగి మంత్రిగా నియమించడంపై కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. గత ఏడాది సెప్టెంబర్ 26న బెయిల్ రాగా.. 29న ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. స్టాలిన్ కేబినెట్‌లో గతంలో నిర్వహించిన శాఖలనే మళ్లీ కేటాయించారు.

# అప్పటిలోగా పాక్ లింకులేంటో చెప్పాలి

## గౌరవ్ గొగోయ్‌కు హిమంత హెచ్చరిక

**ఇంటర్నెట్‌డెస్క్:** పాకిస్థాన్‌తో లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగోయ్ సతీమణికి ఉన్న సన్నిహిత సంబంధాలేమిటని అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ ప్రశ్నించారు. సెప్టెంబర్ 10వ తేదీలోగా ఆ వివరాలను బహిర్గతం చేయకపోతే.. ఆమెపై రాష్ట్రం ప్రస్తుతం జరుపుతున్న దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థకు బదిలీ చేస్తానని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంలో లోతైన విచారణ అవసరమని భావించి.. తమ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిందన్నారు. దీనిని ఈ ఏడాది ద్వితీయార్థంలో ఎన్‌ఐఏకు బదిలీ చేయాలని సూచిస్తానని చెప్పారు. గొగోయ్ సతీమణి ఎలిజిబెత్ కోల్‌బర్న్ పాకిస్థాన్‌ను పలు మార్లు సందర్శించారని భాజపా ఆరోపించింది. అంతేకాదు.. ఆ దేశ జీతం పై



పనిచేస్తున్నారంటూ విమర్శించింది. పార్లమెంట్‌లో కూడా ఈ అంశం చర్చకు వచ్చింది. దీనిపై గౌరవ్ కూడా సమాధానం చెబుతూ "ప్రధాని మోదీ పాక్‌కు వెళ్లకముందే ముందే అక్కడికి వెళ్లాను. ఆ విషయాన్ని ఆయన (అమిత్‌షా) ఎందుకు ప్రస్తావిస్తున్నారో తెలియడంలేదు" అని పేర్కొన్నారు. ప్రభుత్వం వైఫల్యాలను దాచిపెడుతోందని పేర్కొన్నారు. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్‌పై మాట్లాడుతూ మన దేశంపై పాక్ కుట్రలను సాగనివ్వకూడదని గౌరవ్ గొగొయ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై సోమవారం సభలో జరిగిన ప్రత్యేక చర్చలో ఆయన మాట్లాడారు. పహల్గాంకు ఉగ్రవాదులు ఎలా రాగలిగారో ప్రభుత్వం చెప్పలేదన్నారు. ఆపరేషన్లో మనం ఎన్ని విమానాలు కోల్పోయాం? సైనిక చర్య నిలిపివేతకు ఎవరి ముందు మోదీ లొంగిపోయారు? పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను స్వాధీనం చేసుకునేది ఎప్పుడు?.. అనేవి వివరించాలని డిమాండ్ చేశారు.

## భారత్‌పై 25% సుంకాలు విధించిన ట్రంప్

**ఇంటర్నెట్ డెస్క్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై చర్యలకు ఉపక్రమించారు. మన దేశ వస్తువులపై 25శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి ఇవి అమల్లోకి రానున్నట్లు చెప్పారు. అమెరికా వస్తువులపై



భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందన్నారు. "భారత్ మిత్రదేశమే అయినా.. సుంకాలు ఎక్కువగా ఉన్నందున వారితో పరిమిత స్థాయిలో వ్యాపారాలు చేస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. ఏ దేశంలో లేని విధంగా వాణిజ్యపరంగా అక్కడ అడ్డంకులున్నాయి. రష్యా నుంచి భారీ స్థాయిలో సైనిక ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేస్తోంది. ఉక్రెయిన్‌పై దాడులను ప్రపంచమంతా ఖండిస్తోంది. భారత్, చైనాలు మాత్రం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నాయి. అందుకే భారత్‌పై 25శాతం సుంకాలు అదనంగా పెనాల్టీ కూడా విధిస్తున్నాం. ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయి" అని 'ట్రూత్ సోషల్' వేదికగా ప్రకటించారు. ఇటీవల భారత్ సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలు ప్రకటించిన ట్రంప్.. ఆగస్టు 1ని డెడ్‌లైన్‌గా విధించిన విషయం తెలిసిందే. వీటికి సంబంధించి ఏప్రిల్‌లోనే ప్రకటన చేసినప్పటికీ.. చర్చల కోసం వీటి అమలుకు గడువు ఇచ్చారు. ఇక భారత్‌పై సుంకాల విషయంలో ఇటీవల స్కాట్లాండ్ పర్యటన సందర్భంగా మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్ సుంకాలు విధిస్తోందని, అలా చేయడం తగదన్నారు.

## 'నో హెల్మెట్.. నో పెట్రోల్'




**ఇంటర్నెట్ డెస్క్:** ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల్ని నియంత్రించేందుకు మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్ జిల్లా యంత్రాంగం కీలక చర్యలకు సిద్ధమైంది. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ లేకుండా పెట్రోల్ పంపుల వద్దకు వస్తే.. వారికి ఇంధనం నింపేందుకు అనుమతి నిరాకరించనుంది. ఈ నిర్ణయం ఆగస్టు 1 నుంచే అమలులోకి వస్తుందని అధికారులు బుధవారం వెల్లడించారు. మంగళవారం జరిగిన సమావేశంలో రోడ్డు భద్రతా కమిటీ ఛైర్మన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే ఆదేశాల మేరకు ఈ ఉత్తర్వులను బుధవారం జారీ చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించేలా, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్టులు పెట్టుకొనేలా ఇందౌర్‌లో ఓ క్యాంపెయిన్ చేపట్టాలని సప్రే ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు ఆగస్టు 1 నుంచి ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌లేకుండా వస్తే పెట్రోల్ బంకుల్లో ఇంధనం నిరాకరించనున్నట్లు ఇందౌర్ జిల్లా మెజిస్ట్రేట్ ఆశిష్ సింగ్ తెలిపారు. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే.. సంబంధిత పెట్రోల్ బంకులపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఏడాది జైలు శిక్ష లేదా రూ.5వేల జరిమానా లేదా రెండూ ఉండే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఇందౌర్ రోడ్లపై ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ఇటీవల మధ్యప్రదేశ్ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఉల్లంఘనులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేసిన నేపథ్యంలో ఇందౌర్ జిల్లా యంత్రాంగం కఠినచర్యలకు ఉపక్రమించింది.

## సింధూ నదిలో పడిపోయిన ఐటీబీపీ బస్సు..


**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. ఐటీబీపీ(ఇండో-టిబెటియన్ బోర్డర్ పోలీసులు) ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురైంది. వర్షాల కారణంగా అదుపు తప్పి సింధూ నదిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో పోలీసు సిబ్బందికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వివరాల ప్రకారం.. జమ్ముకశ్మీర్‌లోని గండేర్‌బల్ జిల్లాలో ఐటీబీపీ సిబ్బంది ప్రయాణిస్తున్న బస్సు అదుపు తప్పి సింధూ నదిలో పడిపోయింది. ఈ ప్రమాదం నుంచి సిబ్బంది, బస్సు డ్రైవర్ తప్పించుకు



న్నారు. అతి కష్టం మీద వారంతా బయటకు వచ్చారు. గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం కారణంగా సింధూ నది నీటిలో బస్సు మునిగిపోయింది. అయితే, భారీ వర్షాల కారణంగా వాహనం అదుపుతప్పినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో సిబ్బందికి సంబంధించిన గన్స్, వస్తువులు నీటిలో కొట్టుకుపోయాయి. ఇప్పటి వరకు మూడు గన్స్‌ను వెతికిపట్టుకున్నట్టు సమాచారం. ఇక, ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

## కాంగ్రెస్ రెండుగా చీలిపోయింది

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజేయంద్ర



కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో అంతర్గత కలహాలు రోజురోజుకు పెరుగుతున్నట్లుగా ఊహాగానాలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర చేసిన వ్యాఖ్యలతో ఆ రాష్ట్ర రాజకీయాలు వేడేక్కాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్గత కలహాలను ఎదుర్కొంటోందని, పార్టీ రెండు వర్గాలుగా విడిపోయిందన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇప్పుడు ఎమ్మెల్యేల విశ్వాసాన్ని కోల్పోయారని, పార్టీలో భారీ గొడవ జరుగుతోందన్నారు. ఈ దీపావళికి కాంగ్రెస్‌లో పెద్ద ఊహించని ఘటన జరుగుతుందని ఆయన జోష్యం చెప్పారు. మేము ముందు నుంచీ చెబుతున్నామని విజయేంద్ర అన్నారు. మనకు వస్తున్న వార్తలు కాంగ్రెస్ పార్టీలో అంతా బాగాలేదని స్పష్టంగా చెబుతున్నాయన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆగిపోవచ్చు.. కానీ కాంగ్రెస్ అంతర్గత యుద్ధం ఇప్పుడే మొదలవుతుందన్నారు. అభివృద్ధి పనుల విషయంలో చాలా మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎంపై ఆగ్రహంగా ఉన్నారన్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు డీకే శివకుమార్‌ను సీఎంగా చేయాలని కోరుకుంటున్నారని.. మరికొందరు ఏసీసీఐ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కోరుకుంటున్నారన్నారు. కొందరు ఎమ్మెల్యేలు సిద్ధరామయ్యనే కొనసాగాలని అంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నిట్టనిలువునా చీలిపోయిందని.. ఎమ్మెల్యేలను ఒప్పించేందుకు సీఎం తమ ప్రాంతాల్లో రూ.50కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రకటించారని.. అయితే, ఇప్పటి వరకు ఆ నిధులు విడుదల కాలేదన్నారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137